RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

News from the Unreached AMS NEWS

www.ashishmediaservices.blogspot.com

Contant No. :9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్


సెల్: 9247698676

సంపుటి : 28 | సంచిక :60 | హైదరాబాద్ | ఆదివారం, మార్చి 16, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12

## మా ముఖ్యమంత్రి స్పీచ్ అద్భుతం

- ముఖ్యమంత్రి స్పీచ్లో అప్పులు, వడ్డీలు లెక్కలు స్పష్టంగా అర్థమయ్యేలా చెప్పారు
- 'ఈ 15 నెలల్లో మేము చేసిన అప్పు 4500కోట్లే
- రేపట్నుంచి సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తే కార్యకర్తలే చేసుకుంటారు
- సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు రాస్తే చర్యలకు గ్రీన్ సిగ్నల్ లభించింది.
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

హైదరాబాద్



తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శనివారం నాటి తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం అద్భుతంగా ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశంసించారు. ముఖ్యమంత్రి స్పీచ్లో అప్పులు, వడ్డీలు లెక్కలు స్పష్టంగా అర్థమయ్యేలా చెప్పారన్నారు కోమటిరెడ్డి. అసెంబ్లీ లాబీలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియాతో ముచ్చటించారు. 'ఈ 15 నెలల్లో మేము చేసిన అప్పు 4500కోట్లే. రేపట్నుంచి సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తే కార్యకర్తలే చేసుకుంటారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు రాస్తే చర్యలకు గ్రీన్ సిగ్నల్ లభించింది. సోషల్ మీడియా .



## భారత్‌కు ఆ రెండు టెస్లా కార్లు!

- సర్టిఫికేషన్ కోసం దరఖాస్తు
- కార్ల విక్రయాలను ప్రారంభించడానికి సన్నాహాలు
- హెూమోలోగేషన్ అనేది.. ఒక వాహనం రహదారికి యోగ్యమైనది
- అమెరికన్ కంపెనీ టెస్లా అడుగుపెట్టడానికి ప్రయత్నిస్తూనే ఉంది.

## దమ్ముంటే .. అసెంబ్లీకి రా!

- మీరు వచ్చినప్పుడే చర్చ.. కేసీఆర్‌కు రేవంత్ సవాల్
- ఎంపీగా గెలిపించిన పాలమూరు ప్రజలను మోసం చేశారు
- కృష్ణా నీటి విషయంలో రాష్ట్రానికి మరణశాసనం రాశారు
- కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచారు
- కమీషన్ల కోసమే జూరాల నుంచి తీసుకోవాల్సిన నీళ్లను శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా తీసుకుంటామన్నది నిజం కాదా
- 2022 బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగం లేకుండానే ప్రారంభించారు
- గత ప్రభుత్వానికి ప్రజాస్వామ్య విలువలు పాటించలేదు



హైదరాబాద్

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినప్పుడే కృష్ణా జలాలపై చర్చ పెడదామని అన్నారు. తాము తప్పు మాట్లాడినట్లు తేలితే క్షమాపణలు చెప్పేందుకు కూడా సిద్ధమని స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా కేసీఆర్‌కు రూ.54.84 లక్షల జీతం ఇచ్చారని.. కానీ ఇప్పటి వరకు కేసీఆర్ రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని తెలిపారు. రోజా ఇంట్లో కేసీఆర్ రొయ్యల పులుసు తిని.. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారని గుర్తుచేశారు. ఒక్కసారి రొయ్యల పులుసు పెడితేనే రాయల సీమను రతనాల సీమ చేస్తా అని అన్నారని.. కానీ గుండెల్లో పెట్టుకుని మహబూబ్‌నగర్ ప్రజలు రాజకీయ భిక్షపెడితే గుండెల మీద తంతారా అని, ఎంపీగా గెలిపించిన




## నన్ను కూడా కొట్టారు.. ఏడు రోజులు జైలు తిండి తిన్నా

- అసోంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తనను కొట్టడం, జైలులో పెట్టడం జరిగింది
- అప్పుడు ముఖ్యమంత్రిగా హితేశ్వర్ సైకియా ఉన్నారు
- మేము ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా "అస్సాం కీ గాలియాన్ సునీ హై, ఇందిరా గాంధీ ఖూనీ హై" అనే నినాదులు ఇచ్చేవాళ్లం
- నేను కూడా అసోంలో జైలు తిండి తిన్నాను
- అసోంని కాపాడేందుకు యావద్దేశం నుంచి ప్రజలు వచ్చారు.



## 'రాహుల్‌కు వియాత్నాంపై అంత ఇంట్రెస్ట్ ఏమిటో?'

- రాహుల్ వియాత్నాం పర్యటనను ప్రధానంగా టార్గెట్ చేశారు
- వియాత్నాం పర్యటనలు పదే పదే చేయడంపై రాహుల్ గాంధీనే క్లారిటీ ఇవ్వాలంటూ ఎద్దేవా
- రాహుల్ పర్యటనపై బీజేపీ మరోసారి విమర్శల వర్షం

## ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్?



- కేంద్రాన్ని బదనాం చేయడమంటే సూర్యుడిపై ఉమ్మేయడమే
- డీలిమిటేషన్ పై నిర్ణయమే జరగలేదు...
- కేసీఆర్ ఇట్లనే చేస్తే ప్రజలు గద్దె దింపేసిన సంగతి గుర్తుంచుకోండి
- 6 గ్యారంటీలపైన, ప్రజా సమస్యలపై చర్చించే దమ్ముందా?
- 10 లక్షల ఎకరాల పంట ఎండిపోతున్నా పట్టింపులేదా?
- హైదరాబాద్ డ్రగ్స్ కు అడ్డాగా మారినా చర్యలేవి?
- కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటై డ్రామాలాడుతున్నయ్
- జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలో భాగమే
- బీఆర్ఎస్ ను పెంచి బీజేపీని దెబ్బతీసేందుకు కుట్ర
- ఆ రెండు పార్టీలే రహస్య భేటీలు జరుపుతున్నాయి
- కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్

తెలంగాణకు నిధులివ్వడం లేదని కేంద్రాన్ని బదనాం చేయడమంటే సూర్యుడిపై ఉమ్మేసినట్లేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. డీలిమిటేషన్ పై కేంద్రం గైడ్ లైన్స్ రూపొందించలేదని, ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని చెప్పారు. నిర్ణయమే తీసుకోనప్పుడు దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించడం హాస్యాస్పదమన్నారు. తమిళనాడులో డీఎంకే, కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాల పరిస్థితి దారుణంగా ఉందని, ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అందుకే లేని సమస్యలను సృష్టించి కేంద్రాన్ని బదనాం చేయాలని చూస్తున్నాయని మండిపడ్డారు. అసెంబ్లీ లో మాజీమంత్రి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ నిర్ణయం కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలో భాగమేనన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో ఆ రెండు పార్టీలకు దిక్కుతోచడం లేదన్నారు. అందుకే అసెంబ్లీలో సస్పెన్షన్ పేరుతో బీఆర్ఎస్ కు మరో ఆయుధాన్ని కాంగ్రెస్ అందించిందన్నారు. బీఆర్ఎస్ పార్టీని జాకీ పెట్టినా లేపినా ప్రజలు నమ్మడం



## మంత్రి ఉత్తమ్‌వి పచ్చి అబద్ధాలు

- కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ
- 299 టీఎంసీల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవు
- పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ చావును సీఎం రేవంత్ రెడ్డి కోరుకున్నారు.
- అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీష్‌రావు చిట్‌చాట్

హైదరాబాద్

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు ధ్వజమెత్తారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల 299 టీఎంసీల



## పాకిస్థాన్‌లో ఆర్మీ కాన్వాయ్‌పై మరో దాడి

- చైనా-పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ మార్గంలో ఆర్మీ కాన్వాయ్ లక్ష్యంగా దాడి
- పెద్ద సంఖ్యలో మరణాలు సంభవించినట్లు సమాచారం
- గత 24 గంటల్లో ఇది రెండో దాడి

# సంపాదకీయం

## ఉక్రెయిన్ శాంతి చర్చల పూర్వాపరాలు...

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను ఫిబ్రవరి 28న కలిసి వాగ్వాదానికి దిగి, వైట్‌హౌస్ నుంచి అర్ధంతరంగా వెళ్లిపోయిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ, సరిగా పది రోజుల తర్వాత ట్రంప్ ఉన్నతాధికారులతో సౌదీ అరేబియాలో సమావేశమై రష్యాతో కాల్పుల విరమణకు అంగీకరించారు. ఆయనకు అంతకన్న గత్యంతరం లేకపోయింది కూడా. ఆ పరిస్థితి ముందే తెలిసిన ట్రంప్‌తో పాటు, జెలెన్స్కీకి గట్టి మద్దతుదారులైన యూరోపియన్ దేశాలు, ఇతరత్రా మొత్తం ప్రపంచం కూడా అదే అభిప్రాయంతో ఉంటూ వచ్చింది. చివరకు సౌదీలోని జెడ్డా నగరంలో 11వ తేదీన చర్చలు జరగగా, అమెరికా, ఉక్రెయిన్ కలిసి అదే రోజున సంయుక్త ప్రకటన విడుదల చేసాయి. అందులో ఉన్నదేమిటి, దాని అర్థం ఏమిటి, ఆ ప్రకారం ముందుకుపోగల అవకాశాలేమిటన్నది ముందుగా చూసి, తక్కిన చర్చ తర్వాత చేయవచ్చు. ప్రకటన పాఠాన్ని పూర్తిగా గమనించినపుడు, అందులో ఈ ముఖ్యాంశాలు కనిపిస్తాయి. ఒకటి, శాశ్వత శాంతి దిశగా సాగే ప్రక్రియను ప్రారంభించేందుకు ఇది తగిన సమయం. రెండు, మధ్యంతరంగా 30 రోజుల పాటు కాల్పుల విరమణ వెంటనే జరగాలన్న అమెరికా ప్రతిపాదనను ఆమోదించేందుకు ఉక్రెయిన్ సంసిద్ధతను వ్యక్తపరచింది. విరమణను అన్ని పక్షాల అంగీకరంతో పొడిగించ వచ్చు. అయితే ఇదంతా రష్యా ఆమోదం, ఉక్రెయిన్‌తో పాటుగా ఏకకాలంలో ఆచరణపై ఆధారపడి ఉంటుంది. మూడు, శాంతి సాధనకు రష్యా కూడా ఇందుకు అనుగుణంగా స్పందించటమన్నది కీలకం అనే మాటను రష్యా దృష్టికి అమెరికా తీసుకువెళుతుంది. నాలుగు, ఉక్రెయిన్‌కు నిలిపివేసిన రక్షణ సహాయాన్ని, ఇంటెలిజెన్స్ సమాచారాన్ని అమెరికా వెంటనే పునరుద్ధరిస్తుంది. అయిదు, ఉక్రెయిన్ దీర్ఘకాలిక భద్రత కోసం శాశ్వత శాంతి సాధనకు అమెరికా, ఉక్రెయిన్‌లు చర్చలు ఆరంభిస్తాయి. శాంతి సాధన ప్రక్రియలో యూరోపియన్ దేశాలకు భాగస్వామ్యం ఉంటుంది. ఆరు, ఉక్రెయిన్‌లోని కీలకమైన ఖనిజాల వెలికితీత, వినియోగంపై సమగ్రమైన ఒప్పందం వీలైనంత త్వరలో జరగాలని ఇరుదేశాలు అంగీకరించాయి. ఆ క్రమంలో ఉక్రెయిన్ ఆర్థికాభివృద్ధి జరగటమేగాక, దీర్ఘకాలిక భద్రతకు హామీ ఏర్పడుతుంది. జాగ్రత్తగా పరిశీలించినపుడు దీనంతటిలో కొత్త ఏమీ కన్పించదు. సారాంశం మొత్తం ట్రంప్ గతంలో ప్రతి పాదించిందే. ఏ ఒప్పందమైనా, దాని అమలు అయినా రష్యా అధ్యక్షుడు పుతిన్ అంగీకారంపైనే ఆధారపడి ఉంటుంది. రష్యా ఆక్రమణలో గల తమ భూభాగాలను తిరిగి ఇప్పించే హామీని ట్రంప్ లోగడ ఇవ్వలేదు, ఇప్పటికీ ఇవ్వటం లేదు. పైగా, వాటిని రష్యాకు వదలుకోక తప్పదన్న సూచన జెలెన్స్కీకి మొదటి నుంచి చేస్తున్నారు. వదలుకునేందుకు సిద్ధమన్నది జెలెన్స్కీ వైఖరి కూడా. తన యూరోపియన్ మద్దతుదారుల మాటా అదే. కనుక అందుకు అమెరికా, రష్యా, ఉక్రెయిన్ చర్చలతో ఆమోద ముద్ర పడుతుందనుకోవాలి. అయితే, ఏ భూభాగాలు అన్న ప్రశ్న సమస్యాత్మకం కావచ్చు. రష్యా ఆక్రమించిన క్రిమియాతో పాటు, తూర్పున రష్యన్ జాతీయులు మెజారిటీలో గల దోన్‌బాస్ ప్రాంతంలో అధిక భాగం వారికి స్వాధీనం అయినందున వాటిపై బేరసారాల ప్రసక్తి ఉండదు. కాని, మొత్తం దోన్‌బాస్‌ను తమకివ్వవలసిందేనని అక్కడి రష్యన్ జాతీయులపై తీవ్రమైన అణచివేతలు జరుగుతున్నాయన్నది రష్యా పట్టుదల. ఈ ప్రశ్నపై రాజీ సాధ్యమా? అయితే, ఏవిధంగా? లేక అందుకోసం రష్యా తన యుద్ధాన్ని కొనసాగిస్తుందా? అన్నవి ప్రశ్నలు. మరొక భౌగోళికమైన ప్రశ్న, ఉత్తర సరిహద్దులోని రష్యా ప్రాంతమైన కుర్స్క్‌లో కొంత మేర ఉక్రెయిన్ ఆక్రమించుకోవటం. రష్యాతో చర్చలలో దానిని బేరసారాలకు ఉపయోగించటం ఉక్రెయిన్ పథకం. కాని అందుకు ససేమిరా అన్న రష్యా, అందులో సుమారు 70 శాతాన్ని ఇప్పటికే తిరిగి వశపరుచుకున్నది. అక్కడ ఇంకా మిగిలిన ఉక్రెయిన్ సేనలు రోజు రోజుకు బలహీనపడి ఉపసంహరించుకుంటున్నాయి. ఆ పరిస్థితిలో కుర్స్క్ విషయం అసలు చర్చలలోకి వచ్చేందుకైనా రష్యా అంగీకరించదు. అక్కడ రష్యా దాడులు గత పది రోజులలో ఉధృతం కాగా, ఏ దేశమైనా అట్లాగే చేస్తుందన్నది ట్రంప్ చేసిన వ్యాఖ్య. దానిని బట్టి జెలెన్స్కీకి కుర్స్క్ ఒక తరుపు ముక్క కాగలదేమో ఎవరైనా ఊహించవచ్చు. యుద్ధంలో తాము స్పష్టంగా, ఇక తిరుగులేకుండా ఓడిపోతున్నట్లు కొన్ని మాసాల క్రితమే అర్థమైన జెలెన్స్కీ, ఉక్రెయిన్‌కు భవిష్యత్తు రక్షణలపైనే దృష్టిపెట్టి మాట్లాడటం మొదలుపెట్టారు. బైడెన్ అధ్యక్షునిగా ఉన్నంత కాలం అమెరికాతోపాటు యూరప్ ఎన్నెన్ని ఆయుధాలు, నిధులు అందజేసి రష్యా పై ఎన్ని ఆంక్షలు విధించినా ఉపయోగం లేకపోవటం ఇందుకు కారణం. ట్రంప్ రాకతో ఇక అన్ని ఆశలు ఆవిరయ్యాయి. తానింకా గెలవకముందు నుంచే యుద్ధానికి, జెలెన్స్కీకి వ్యతిరేకంగా మాట్లాడటం మొదలు పెట్టిన ట్రంప్, ఎన్నికైన తర్వాత మరింత తీవ్రంగా మాట్లాడారు. జెలెన్స్కీయే గాక, స్వయంగా తమ నాయకత్వాన గల నాటో దేశాల రాయబారులనూ తిరస్కరించారు. అదంతా ఫిబ్రవరి 28న జెలెన్స్కీతో ముఖాముఖి సమావేశంలో ప్రతిఫలించింది. ట్రంప్ తీరు పట్ల ఆయన, యూరోపియన్ నాయకుల నిరసనలైతే చాలానే వెలిబుచ్చారు గాని, చేయగలిగింది శూన్యమని ఉక్రెయిన్ అధ్యక్షునికి ఒక రోజైనా తిరగక ముందే బోధపడింది. నిజానికి ఆనాటి వాగ్వాద సమయంలో స్వయంగా ట్రంప్ "బేరసారాలు ఆడేందుకు మీ వద్ద ఏశక్తీ లేదు" (యూ డోంట్ హ్యావ్ ఎనీ కార్డ్) అని మీడియా సాక్షిగా హెచ్చరించారు. తను ఆ మాట అంతకు ముందు కూడా అన్నదే. పైగా, పుండు మీద కారం చల్లినట్లు, అటువంటి కార్డ్ పుతిన్‌కు ఉన్నాయన్నారు. భూభాగాలు వదలుకోవాలనటానికి అదొక కారణం. తన వైపునుంచి ఇంతకాలం ఏమీ చేయలేకపోయిన యూరప్, ఇపుడు సైతం నిస్సహాయంగా మాటలు జోరు చూపటం తప్ప ఏమీ చేయలేదన్నది అందరికీ తెలుసు. ఈ పరిస్థితులన్నింటి మధ్య జెలెన్స్కీ, తమ భవిష్యత్తు రక్షణమే హామీలిస్తే చాలుననటం మొదలుపెట్టారు. అటువంటివేమీ ఇవ్వలేమని ట్రంప్ స్పష్టం చేసిన ఫిబ్రవరి 28న ఆయనతో వాదనకు దిగి భంగపడ్డారు. చివరకు ఇపుడు జెడ్డాలో, అటువంటి హామీలు లేకుండానే శాంతి చర్చలకు సిద్ధపడి, కాల్పుల విరమణకు అంగీకరించారు. ఇందుకు సంబంధించి గమనించవలసినవి రెండున్నాయి. రక్షణ కోసం ప్రత్యక్ష హామీలు ఇచ్చేందుకు నిరాకరించిన ట్రంప్, ఉక్రెయిన్ తూర్పులోని ఖనిజ నిక్షేపాలను తమకు అప్పగించినట్లయితే వాటి తవ్వకం పనికోసం తామక్కడ ఉంటాం గనుక రష్యా దాడి చేయజాలదని, ఆ పనులు దీర్ఘకాలం పాటు సాగుతాయన్నపుడు అదే ఉక్రెయిన్‌కు రక్షణ కాగలదని ప్రతిపాదించారు. అనగా అటువంటి ఏర్పాటు పరోక్ష రక్షణ అవుతుందన్న మాట. ఈ నర్మగర్భ దౌత్యనీతిని గ్రహించని జెలెన్స్కీకి వైట్‌హౌస్ భంగపాటు తర్వాత అది అర్థమైనట్లున్నది. అందుకే అమెరికాతో ఖనిజ ఒప్పందానికి సిద్ధమని ఆ వెనుక ప్రకటించి ఇపుడు జెడ్డాలో సంసిద్ధత వ్యక్తపరచారు. ఆ విధంగా ట్రంప్ వ్యూహం సఫల మైంది. అదే విధంగా దీనంతటిలో ఉక్రెయిన్ నాటో సభ్యత్వ ప్రస్తావన లేకపోకపోవటం విశేషం. జెడ్డా ప్రకటనపై పుతిన్ స్వయంగా ఇంతవరకు స్పందించలేదు. అధ్యక్షుని స్థాయిలో అది జరగదు కూడా. జెలెన్స్కీ అంగీకరించినందున ఇక స్వయంగా తాను పుతిన్‌తో మాట్లాడగలనని ట్రంప్ చెప్పినందున, పుతిన్ అందుకోసం ఎదురు చూస్తుండవచ్చు. ఈ అంశాలపై ఇతరత్రా వారి మధ్య అవగాహన ఉండటం వేరే విషయం. అదట్లుంచి, సీనియర్ రష్యన్ అధికారులు గమనార్హమైన వ్యాఖ్యలు కొన్ని చేసారు. ట్రంప్ చర్యలు ఆశాజనకంగా ఉన్నా పూర్తి ఆశలు పెట్టుకోనక్కరలేదని, అంతా బెడిసిపోయినా అందుకు సిద్ధంగా ఉండాలన్నది ఒకటి. చర్చల అజెండాలు వాషింగ్టన్‌లో గాక యుద్ధభూమిలో సిద్ధమవుతున్నాయని, చివరకు ఏదైనా రష్యాకు ఆమోదయోగ్యం కావాలి తప్ప అమెరికాకు కాదన్నది మరొకటి. సమస్య పరిష్కారానికి తాము మొదటి నుంచి పేర్కొంటున్న షరతులలో ఎటువంటి మార్పు ఉండబోదనేది ఇంకొకటి. అదే సమయంలో రాజీలంటేనే కొంత ఇచ్చిపుచ్చుకోవలసి ఉంటుందని తమకు తెలుసునని కూడా వారంటుండటం విశేషం. ఆ ప్రకారం ఏమి జరగవచ్చు? పుతిన్‌తో ట్రంప్ సంభాషణ ఫలితంగా 30 రోజుల కాల్పుల విరమణ అమలుకు వచ్చిన పక్షంలో, ఆ కాలంలో ఏమి జరగవచ్చునన్నది ఆసక్తిగా వేచిచూడవలసిని విషయం.

# అజారామరాలు...ఉషశ్రీ పురాణ వ్యాఖ్యానాలు

తెలుగు వారికి పరిచయం అక్కర్లేని పేరు ఉషశ్రీ. తెలుగునాట ప్రఖ్యాతి గాంచిన రేడియో వ్యాఖ్యాతగా, సాహిత్య రచయితగా, తమ రామాయణ భారత ప్రవచనాల ద్వారా తెలుగుసీమలో ఉషశ్రీ అందరికీ సుపరిచితులు. ఆప్పట్లో ఆయన గొంతుని, మాట సరళిని గుర్తు పట్టలేని తెలుగు శ్రోతలు లేరంటే అది అతిశయోక్తి కానేకాదు. ధర్మ సందేహాలు అనే పదబంధం వినబడితే ఉషశ్రీ గుర్తుకు రాక మానరు. ఆకాశవాణి ద్వారా ఆ కార్యక్రమాన్ని అంతగా ప్రాచుర్యం గావించారు ఉషశ్రీ. పురాణ ప్రవచనంలోనే కాక ప్రత్యక్ష వ్యాఖ్యానాల లోనూ తెలుగు శ్రోతలపై చెరగని ముద్ర వేసిన 'గళగంధర్వుడు' ఉషశ్రీ. తెలుగు దేశంలో రేడియో స్వర్ణయుగ వైభవాన్ని శిఖరస్థాయికి చేర్చిన దిగ్దంతులలో అగ్ర తాంబూలం ఆయనదే అనడం అతిశయోక్తికాదు. ఉషశ్రీ (మార్చి 16, 1928 – సెప్టెంబరు 7, 1990) అసలు పేరు పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు. ఈయన పశ్చిమ గోదావరి జిల్లా కాకరపర్రు అగ్రహారంలో 1928 (ప్రభవ తెలుగు సంవత్సరం) సంవత్సరం మార్చి 16 (ఫాల్గుణ బహుళ త్రయోదశి) న జన్మించారు. తండ్రి ఆయుర్వేద వైద్యులు పురాణపండ రామూర్తి, తల్లి కాశీ అన్నపూర్ణ. వారికి నలుగురు సంతానం. డాక్టర్ గాయత్రి, పద్మావతి, వైజయంతి, కళ్యాణి. జాతీయోద్యమ సమయంలో కాకినాడలో కాంగ్రెస్ పార్టీకి ప్రతినిధిగా పని చేశారు. ఉభయ గోదావరి జిల్లాల్లో అనేక వేదికల ద్వారా రామాయణం, మహాభారతం మహాభాగవతం ప్రవచనం చేశారు. ఆకాశవాణిలో పని చేస్తున్నప్పుడు భారత, రామాయణ, భాగవతాలను ప్రతి వారం సీరియల్‌గా చెపుతూ, అశేష తెలుగు శ్రోతలను ఉర్రూత లూగించారు. పురాణాలను పుక్కిట పట్టిన సాహితీ ద్రష్ట. రామాయణ భారతాలు పనికిమాలిన గ్రంథాలు అని నిరసించే హేతు వాదులనూ, అవి పరమ పవిత్రమయిన మత గ్రంథాలు అని గుడ్డిగా ఆరాధించే ఛాందసులను ఇద్దరినీ సమానంగా నిందించి, ఈ రామాయణ భారతాలు మానవజాతి సర్వకాలాల లోనూ సుఖశాంతులతో మనుగడ సాధించడానికి అవసరమయిన విశేషాలను అందించే గ్రంథాలు మాత్రమే అనీ, అందుచేతనే ఇవి ఇన్నివేల సంవత్సరాలు జీవించ గలిగాయనీ ఉషశ్రీ స్పష్టం చేశారు. రేడియోలో ఉషశ్రీగా పేరొందక ముందు కవిత్వం, గేయాలు, యక్షగానాలు, ఎన్నో కథలు, నవలికలు రాసారు. ఎమెస్కో వారు కూడా ఎన్నో ప్రచురించారు. రేడియోలో వార్తలు కూడా చెప్పేవారు. రేడియో నాటకాలు రాసేవారు. రేడియో నాటకాల్లో పాల్గొనేవారు. 1973 లో రేడియోలో భారత ప్రవచనం ప్రారంభించాడు. ఉషశ్రీ పురాణ ప్రవచనాలు వారానికి ఒకసారి ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు వచ్చేది. అప్పట్లో, దూరదర్శన్ లేదు. ఉషశ్రీ పురాణ ప్రవచనాలు వారానికి ఒకసారి ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు వచ్చేది. ఆయన ఉచ్చారణ ఎంత గంభీరమో, రచనా శైలి కూడా అంతటి నారికేళపాకంగా ఉండేది. శ్రోతలు రేడియోల ముందు నుండి కదలక ఉండేవారు. భగవద్గీతను, సుందరాకాండను పండిత పామరులను అలరించేలా, అందరికీ అర్థమయ్యేలా చేశారాయన. ధర్మసందేహాల కార్యక్రమం రేడియోలో వస్తూంటే పండిత పామరులనే బేధాల్లేకుండా రేడియోకి అతుక్కుని పోయేవారు. అయన కార్యక్రమం ప్రారంభం అయినంటే, రిక్షా కార్మికులు మొదలుకొని, రోడ్లపై నడిపేవారు కూడా ఆగి, రేడియో ఉన్న షాపు వద్ద విని వెళ్ళేవారు. రోడ్లపై జనసంచారం ఉండేది కాదు. నేటి క్రికెట్ మాచ్ కి మించిన ప్రజాదరణ పొందిన కార్యక్రమం అది. మొదట శనివారం నాడు పది నిమిషాల కార్యక్రమంగా మొదలై తరువాత శ్రోతల కోరికపై అరగంట, ఆ తర్వాత ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మార్చక తప్పలేదు. ఉషశ్రీ వాణి, ప్రత్యేకమైన బాణీ శ్రోతల్ని యెంతగా ఉర్రూత లూగించేవంటే వ్యాసపీఠం ప్రసారాల్ని నిలిపి వేసినప్పుడు రెడియో స్టషన్ యెదుట ధర్నాలు కూడా జరిగేవి. ఉషశ్రీ స్వరానికి వున్న పాపులారిటీకి అది మచ్చు తునక. దీన్ని బట్టి ఆయన కార్యక్రమాలు శ్రోతలను ఎంతగా ప్రభావితం చేశాయో స్పష్టం అవుతున్నది. 1979 లో పి.వి.ఆర్.కె ప్రసాద్ తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా ఉన్నపుడు ఉషశ్రీ చేత భాగవతం రాయించి పాతికవేల ప్రతులు ముద్రింప జేసి అతి తక్కువ ధరలో భక్తులకు అందించారు. అయితే ఆయన రెండున్నర రూపాయలకు విక్రయించే చర్యలు గైకొనగా, తర్వాత వచ్చిన అధికారులు తొమ్మిది రూపాయలకు పెంచారు. భారతం, రామాయణాలు కూడా పదివేల ప్రతులు ముద్రించి కృష్ణా పుష్కరాల సమయంలో విడుదల చేశారు. దైవభక్తి, దేవుడిమీద అచంచల విశ్వాసం, జాలి, దయ, కరుణ, సున్నితత్వం, సేవా దృక్పథం, ఆపదలో ఉన్నవారికి సాయం చేయడం ఆయన స్వభావం. ఆయన తనకు మాత్రమే తెల్సి ఇంకెవ్వరికీ చెప్పకుండా చేసిన సాయాలు, దానాలెన్నో. మానవ విలువలు, సంబంధాలకు ఎంతో విలువ నిచ్చేవారు. 1986–90ల మధ్య ఆంధ్రజ్యోతి, స్వాతి వారపత్రికలలో ఉషశ్రీ పాఠకుల ధర్మసందేహాలకు సమాధానాలు కార్యక్రమం నిర్వహించారు. వీరకాకాని అంతిమ యాత్ర, భారత మాజీ రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రారంభించిన రాజమండ్రి – కొవ్వూరు మధ్య గోదావరి నదిపై నిర్మించిన రోడ్ – కమ్ రైలు వంతెన ప్రారంభోత్సవం, భద్రాద్రి రామయ్య కల్యాణం, కృష్ణా పుష్కరాల సందర్భంగా తొలి ప్రత్యక్ష వ్యాఖ్యానం లాల్ బహదూర్ శాస్త్రి హైదరాబాద్ పర్యటన సందర్భంగా చేసిన ప్రత్యక్ష వ్యాఖ్యానం,

తదితరాలు ఆయన వాగ్ధాటి, సమయస్ఫూర్తి, విషయ పరిజ్ఞానం, సమయోచిత సందర్భానుసార పద ప్రయోగ ప్రతిభకు నిదర్శనంగా నిలిచాయి. రాజాజీ ప్రసంగాలను అనువదించారు.

# చికిత్స కన్న నివారణే మిన్న - జీవితకాల టీకా ఔషధం



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

"చికిత్స కన్న నివారణే మిన్న" అనే నినాదం అనాదిగా వింటూనే ఉన్నాం. ప్రాణాంతక వ్యాధులను జీవితకాలం పాటు తరిమేయగల దివ్య రక్షణ కవచంగా టీకా ఔషధాలను ప్రయోగిద్దాం, అందరికీ టీకాలను వేయించే ప్రయత్నాలు చేయడం మన కనీస భాద్యత. టీకా ఔషధాలతో వ్యక్తులు, కుటుంబాలు, పౌర సమాజం, ప్రపంచ మానవాళి అనేక వ్యాధులను కట్టడి చేయడం నిరంతర ఉద్యమంగా కొనసాగుతున్న తరుణంలో టీకాల ప్రాధాన్యాన్ని సామాన్య జనులకు వివరించడానికి ప్రతి ఏట 16 మార్చిన "జాతీయ టీకా దినోత్సవం లేదా నేషనల్ వ్యాక్సినేషన్ డే" పాటించుట 1995 నుంచి కొనసాగుతున్నది. తీవ్ర ప్రభావాలను చూపే అనేక భయంకర అంటువ్యాధులను కట్టడి చేయడానికి వినియోగించే అత్యంత సమర్థవంతంగా పని చేయగల టీకా ఔషధాలు చవకగా లేదా ప్రభుత్వం చేత ఉచితంగా కూడా పంపిణీ చేయబడుతున్నాయి.

జాతీయ టీకా దినోత్సవ ఉద్దేశం :

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా, సవాలుగా తీసుకున్న కేంద్ర ప్రభుత్వం పోలియో నిర్మూలనకు దేశవ్యాప్తంగా "పల్స్ పోలియో ప్రోగ్రామ్" ఫలితంగా భారతాన్ని పోలియో రహిత దేశంగా కూడా ప్రపంచ ఆరోగ్య సంస్థ 2014లో ప్రకటించడంతో జరిగింది. ఇదే స్ఫూర్తితో దేశ సరిహద్దుల నుంచి హెపటైటిస్, టిబి, డిఫ్తీరియా, పెర్ట్యుసిస్, టెటనస్, పోలియోమైలిటిస్, రోటావైరస్య, జపనీస్ ఎన్సిఫలైటిస్, రుబెల్లా, న్యూమోకోకల్ వ్యాధి, మీసిల్స్ లాంటి వ్యాధులను తరిమేయడానికి భారత ప్రభుత్వం టీకాలను ఉచితంగా పిల్లలకు, గర్భిణి స్త్రీలకా అందుబాటులో ఉంచడం హర్షదాయకం. జాతీయ టీకా దినం వేదికగా టీకా ఔషధాల పట్ల అవగాహన, టీకాల పట్ల భయాలను లేదా అపార్థాలను తొలగించడం, టీకా ఉద్యమంలో భాగం కావడం, ప్రభుత్వ టీకా కార్యక్రమాలకు ప్రచారం నిర్వహించడం, టీకా ఉద్యమానికి తమ సేవలను అందిస్తున్న వైద్య ఆరోగ్య కార్యకర్తలను సన్మానించుకోవడం నిరంతరం కొనసాగాలి.

జాతీయ టీకా దినోత్సవం–2025 ఇతివృత్తం:

2025 జాతీయ టీకా దినోత్సవ ఇతివృత్తంగా అందరికీ టీకాలు : ఆరోగ్య భవితకు భరోసాలు" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతున్నది. మారుమూల ప్రాంతాలకు సహితం టీకా ఔషధాలు అందించడం, పౌర సమాజ చేతనం, అంతర్జాతీయ స్థాయి సహాయ సహకార సమన్వయాలు కలిపించడం నిత్యం కొనసాగాలి. "అందరికీ టీకాలు సుసాధ్యం" అనే నినాదాన్ని నిజం చేసి చూపడం జరగాలి. ప్రతి ఏట 2.67 కోట్ల శిశువులకు, 2.9 కోట్ల గర్భిణి స్త్రీలకు "యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్" మాధ్యమంగా అవసర టీకాలు అందించడం కొనసాగుతున్నది. 2014లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక "మిషన్ ఇంద్రధనుస్సు" కార్యక్రమంలో భాగంగా టీకాలు దేశవాసులందరి ముంగిట ప్రత్యక్షం అవుతున్నాయి.


ప్రమాదకర అంటురోగాల కట్టడి, శిశు మరణాలను తగ్గించడం, సామాజిక ఆరోగ్య భాగ్యాలను పెంచడం, చవకగా టీకాలను అందుబాటులో ఉంచడం, సమాజ రోగనిరోధకా శక్తిని పెంచడం లాంటి ప్రధాన లక్ష్యాలతో కొనసాగుతున్న టీకా ఉద్యమాలను ప్రోత్సహించడం, సమాజ చైతన్యానికి పూనుకోవడం లాంటి పలు కార్యక్రమాలను నిర్వహిద్దాం, టీకాస్త్రంతో ప్రాణాంతక వ్యాధులను తరిమేద్దాం.

# అలనాటి ఆకాశవాణి మేటి గాయకురాలు గోపాలరత్నం

శ్రీరంగం గోపాలరత్నం ఆకాశవాణి ద్వారా సమర్పిత భక్తిరంజని ద్వారా శ్రోతల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న అలనాటి మేటి సంగీతజ్ఞులు. కర్ణాటక శాస్త్రీయ సంగీత సభల ద్వారా, భక్తిరంజని ద్వారా, రేడియో నాటకాల ద్వారా తెలుగు ప్రేక్షకులకు, శ్రోతలకు చిర పరిచితులు, విజయవాడ కేంద్రంలో దాదాపు 20 సంవత్సరాలు స్టాఫ్ ఆర్టిస్టుగా పని చేశారు. ఆ తర్వాత పదవీ విరమణ చేసి సికిందరా బాదు సంగీత కళాశాల ప్రిన్సిపాల్గా పనిచేశారు. శ్రీరంగం గోపాలరత్నం (1939 – మార్చి 16, 1993) అలనాటి ఆకాశవాణిలో శాస్త్రీయ, లలిత సంగీత గాయకురాలు. కూచిపూడి, యక్షగాన, జావళి, యెంకి పాటలు పాడడంలో ఆమెది అందె వేసిన చేయి. అన్నమయ్య పదాలు, క్షేత్రయ్య పదాలు, మీరా భజన గీతాలు మొదలైనవి ఆమె ఆల పించిన పాటల్లో ప్రాచుర్యం పొందినవి. 1992 లో ఆమెకు భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ పురస్కారం లభించింది. ఆమె 1939 సంవత్సరంలో విజయ నగరం జిల్లా పుష్పగిరిలో వరదా చార్యులు, సుభద్రమ్మ దంపతు లకు జన్మించారు. ఆమె 1956లో సంగీతంలో డిప్లొమా తీసు కున్నారు . తల్లికి మేనమామ అయిన అప్ప కొండమాచార్యులు రాసిన రెండు హరికథలను పాలకొల్లు సభలో తొమ్మిదేళ్ళ వయసులో గానం చేయడం ద్వారా ప్రదర్శనలను ప్రారంభించారు. కవిరాయని జోగారావు ఆమెకు ప్రధాన సంగీత గురువు. ద్వారం వెంకటస్వామి నాయుడు, శ్రీపాద పినాకపాణి వద్ద కూడా సంగీతాన్ని అభ్యసించారు. తొలిసారిగా విజయవాడ ఆకాశ వాణిలో 1957 సంవత్సరం నిలయ విద్వాంసురాలిగా చేరారు. అప్పటి నుండి రెండు దశాబ్దాల పాటు శాస్త్రీయ, లలిత సంగీత బాణీలతో శ్రోతలకు విందు చేశారు. ఎందరో ప్రముఖ సంగీత సాహిత్య ప్రముఖు లతో కలిసి ఆమె ఎన్నో కార్యక్రమాలను సమర్పించారు. ఆమె కంఠం నుంచి అలవోకగా జాలువారిన అన్నమయ్య పదాలు, క్షేత్రయ్య పదాలు, మీరా భజన గీతాలు శ్రోతల హృదయాలలో చెరగని ముద్రలు వేశాయి. భామా కలాపం యక్షగానం, నౌకా చరితం ఆమె ప్రతిభకు నిదర్శనాలుగా నిలిచా యి. ఆమెకు అత్యంత కీర్తిని తెచ్చినది సంగీత ప్రధానమైన రేడియో నాటకం మీరాబాయి. ఆల్ ఇండియా రేడియోలో భక్తిరంజని కార్యక్రమాల్లో ఆమె భాగస్వామ్యం ఎన్నదగినది. అన్నమా చార్య కీర్తనలకు బాణీలు సమకూర్చారు. శ్రీ



వేంకటేశ్వర వైభవం చిత్రంలోని ఒక పిలుపులో పిలిచితే పలుకుతావటా పాట యావత్ ఆంధ్రదేశం వ్యాపించింది. ఈ గీతాన్ని రచించినది ఏడిద కామేశ్వర రావు. తిరుమల తిరుపతి దేవస్థానం 60లలో నిర్మించిన "శ్రీ వేంకటేశ్వర వైభవం" డాక్యుమెంటరీ చిత్రంలో ఈ పాటను ఉపయోగించారు. ఈ పాటను మోహన (హిందూస్తానీ: భూపాలీ) రాగం, తిశ్రగతి తాళంలో ప్రముఖ కర్ణాటక, లలిత సంగీత గాయని కుమారి శ్రీరంగం గోపాల రత్నం గానం చేయగా అనూహ్య ప్రజా దరణ పొందింది. బికారి రాముడు చిత్రంలో ఆమె పాడిన నిదురమ్మా నిదురమ్మా గీతం బహుళ పాచుర్యం పొందింది. సుబ్బశాస్త్రి' (1966) సినిమాలోని శ్రీరంగంలోని ప్రసిద్ధ కన్నడ సినిమా పాట కృష్ణాన కొలలిన కరే... అయిదు దశాబ్దాల తర్వాత కూడా కర్ణాటక అంతటా ప్రసిద్ధి చెందింది. మ్యూజిక్ ఎకాడమీ మదరాసులో 1960 దశకంలో పలు మార్లు పాడారు. శ్రీరంగం శాస్త్రీయ సంగీతం పాడినా, లలిత సంగీతం పాడినా, భక్తి గేయం పాడినా, నాటక, నాటికల్లో పద్యం చదివినా ఏ పాటైనా చివరకు మంగళ హారతి పాడినా పూర్తిగా అంకితమై, మమే కమై న్యాయం చేకూర్చే వారు. మైసూరు, బెంగుళూరు, కలకత్తా, నాగపూరు, సేతూర్ (కేరళ) తదితర పట్టణాలలో బహు కచేరీలు చేశారు. తిరువ య్యారులో త్యాగ రాజోత్సవ ములో ... శ్యామ శాస్త్రులవారి గృహంలో కూర్చొని పాడినపుడూ ఓ రానుభూతి పొందానని చెపుతుండే వారు. కచేరీ జరుగుతుండగా ఉత్సాహం పట్టలేక 94 సంవత్సరాల సేకూర్ జమీందారు కంజీరా తీసికొని వాక చేరికి వాయించిన సందర్భం అనందభరితురాల్ని చేసిందని పదేపదే గుర్తు చేసుకుంటుండే వారు. ఆమె ఆకాశవాణి కళాకారిణిగా, హైదరాబాద్‌లోని ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్‌గా, తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా, డీన్‌గా బాధ్యతలు నిర్వహించారు. 1969లో తిరుమల – తిరుపతి దేవస్థానం ఆస్థాన విద్వాంసు రాలిగా సేవలందించారు. 1977లో హైదరాబాదులోని తెలుగు విశ్వ విద్యాలయం ఆవిర్భావంతో లలిత కళా పీఠానికి ప్రత్యేక అధికారిణి గా నియమితులయ్యారు. ఆమె గాన కోకిలగా, సంగీత కళానిధిగా, సంగీత రత్నగా గుర్తింపు పొందారు. ఆమె 1979 మరియు 1980 మధ్య విజయ నగరం మహారాజా ప్రభుత్వ సంగీత మరియు నృత్య కళాశాల ప్రిన్సి పాల్‌గా పనిచేశారు. 1992లో భారత ప్రభుత్వం ఆమెను 'పద్మశ్రీ' గౌరవంతో సత్కరించింది. గానకళా తపస్విని గోపాల రత్నం 1993 మార్చి 16న పరమ పదించారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# తెలుగు తొలి నిఘంటువు కర్త మామిడి వెంకయ్య



ఆంధ్ర దీపిక పేరుతో మామిడి వెంకటార్యులు రాసిన నిఘంటువు తెలుగు భాషా చరిత్రలో ఒక నూతన ఒరవడికి నాంది పలికింది. 1806 మేలో పాశ్చాత్య పద్ధతిలో, ఆధునిక ప్రణాళికతో అకారాది క్రమంలో తొలి తెలుగు నిఘంటువును రాసిన ఘనత మామిడి వెంక య్యకే దక్కింది. ఆయన సంస్కృతంలో రచించిన శబ్దార్థ కల్ప తరువు మొదటగా అచ్చయిన సంస్కృత నిఘంటువు, ఆంధ్ర లక్షణం, పర్యాయ పదాల రత్న మాల, శకట రేఫ లక్షణం, విశేష శబ్ద చింతామణి తెలుగు వ్యాకరణ గ్రంథాలను రచించారు. తెలుగు వ్యాకరణంలో దంత్య తాలవ్యాలను వెంకటార్యులే ముందుగా ప్రవేశ పెట్టారు. వేదాలు, ఉపనిషత్తులను అధ్యయనం చేశారు. యాజ్ఞ వల్క్యుని పరాశర సంహితను తెలుగులోకి అనువదించారు. చిన్నయ సూరి, సి.పి. బ్రౌన్ నుంచి బహుజనపల్లి సీతారామాచార్యుల వరకూ, అందరికీ మార్గ దర్శనం కలిగించిన మొదటి అకారాది నిఘంటువు ఆంధ్ర దీపిక నిఘంటు కర్త పండితరాయ మామిడి వెంక య్య (1764 – 1834). రెండు వందల పదిహేనేళ్ల క్రితం 1806లో ఆంధ్ర దీపిక కూర్పు జరిగిందంటే సామాన్యమైన విషయం ఏమీ కాదు. పంతొమ్మిదో శతాబ్దానికి ముందు తెలుగు నిఘంటువులన్నీ ప్రాచీన సంస్కృత నిఘంటువులు లాగే పద్య రూపం లోనే ఉండేవి. అకారాది క్రమంలో సామాన్యులకు అందుబాటులో లేవు. అలాంటి సమయంలో, శబ్దార్థ కల్పతరువు పేరిట సంస్కృత పదాలకు సంస్కృ తంలో, తెలుగులో అర్థాలిచ్చిన నిఘంటువును వెంకయ్య సమకూర్చారు. భారతీయ భాషల్లో అకా రాది నిఘంటువుల్లో ఇదే మొదటిది. కావచ్చని కొందరు విశ్లేషకుల అభిప్రాయం. మామిడి వెంకటార్యులు 1764 మార్చి16న బందరు పరాసుపేట లోని విజయలక్ష్మి, వెంకన్నలకు జన్మించారు. బందరులో దుకాణ దారునిగా ఉన్న వెంకటార్యులు ఒక పండితునిగా, తెలుగుభాషా ఉద్ధార కునిగా ప్రశంసలందు కున్నారు. బ్రిటీషు ఈస్టిండియా కంపెనీ వారు తమ పాలనా సౌలభ్యానికి వెంకయ్య ఆంధ్రదీపిక నిఘంటువు ఉపకరిస్తుందని గుర్తించి, రాత ప్రతిని వేయి వరహాలకు కొనుక్కు న్నారు. చాలాకాలం రాత ప్రతి రూపం లోనే ఉండి పోయి, ముద్రణ1965లో మచిలీ పట్నం లోని శ్రీవాసవీ గ్రంథ ప్రచురణ సమితి వారు శ్రీ శుద్ధ చైతన్య స్వామి వారి పరిష్కరణతో ఆంధ్రదీపికను వెంకయ్య పేరుతో 38,000 పదాలతో తొలిసారిగా ప్రచురించారు. మామిడి పాండిత్యాన్ని చూసిన విక్టోరియా రాణి బందరు వచ్చిన పుడు ఆయనకు టౌన్ హాలులో "పండిత రాయలు" బిరుదునిచ్చి సత్కరించారు. ఆ టౌను హాలును ఇప్పటికీ విక్టోరియా రాణి హాలుగా పిలుస్తారు. తెలుగు భాషకు ఆయన చేసిన సేవకు సి.పి బ్రౌన్ మెచ్చి సువర్ణ కంకణం తొడిగారు. బందరు సాహితీ వేత్తలు ఆయనకు "బాల అమర్" అని బిరుదు నిచ్చారు. అమరుడు ఎలా మొదట సంస్కృత నిఘంటువు వ్రాసాడో అలానే ఆయన కూడా1965 లో కేంద్ర ప్రభుత్వం ఆయన రచనలను అచ్చు వేయడానికి నిధులు కేటా యించింది. ఆయన "ఆంధ్ర దీపిక" ను చూసిన అప్పటి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ దాని ప్రచురణకు నిధులు అందించారు. తెలుగు భాషకు మామిడి వెంకయ్య చేసిన సేవకు చేసిన సేవ మరువలేనిది.

# కాంగ్రెస్ పార్టీ నుండి "బిఆర్ఎస్" లోకి చేరికలు

## ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలం

## ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ ప్రభుత్వం



తుంగతుర్తి/ శాలిగౌరారం, మార్చి 15, (వుదయం ప్రతినిధి): ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. శనివారం రోజు శాలిగౌరారం మండల పరిధిలోని వల్లాల గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన జంగిలి మారయ్య, జోలం సత్తయ్యతో పాటు పలువురు నాయకులు గాదరి కిషోర్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కిషోర్ కుమార్ మాట్లాడుతూ... అబద్ధపు ఆరు గ్యారెంటీలలో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ రైతులను, ప్రజలను హరిగోశ పెడుతున్నదని, రేవంత్ సర్కార్ చేస్తున్న అరాచక పాలనను అంతం చేయాలని అన్నాడు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్న గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కట్ట వెంకట్ రెడ్డి, గుజిలాల్ శేఖర్ బాబు, భూపతి ఉపేందర్, రాగి దావీద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



అన్నపురెడ్డిపల్లి మార్చి 15 :(వుదయం ప్రతినిధి) అన్నపురెడ్డిపల్లి మండలంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవంలో అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు,పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు సికరించారు అలాగే అక్కడ ఉన్న భక్తులను ఎంతో ఆత్మీయంగా పలకరించారు.అనంతరం తొట్టిపంపు(గ్రామం)లో ఊకె నారాయణ – వెంకట రాఘవమ్మ, దంపతుల కుమారుడు కృష్ణ ప్రసాద్ వివాహ వేడుకలో మరియు వెంకటాపురం(గ్రామం)లో సున్నం వీరభద్రం – లావణ్య దంపతుల కుమార్తె నాగ జ్యోతి వివాహ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సున్నం లలిత, శ్రీను, సున్నం కృష్ణ,తదితరులు ఉన్నారు...

# 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





జయశంకర్ భూపాలపల్లి మార్చి 15(వుదయం ప్రతినిధి)10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.శనివారం భూపాలపల్లి మండలం, గుర్రంపేట జడ్పి హెచ్ ఎస్ పాఠశాలల్లో 10 వ తరగతి విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రేరణ కరపత్రాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి 10వ తరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సంతకం చేసిన ప్రేరణ కరపత్రాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరిక్షలంటే బయపడొద్దని, బాగా వ్రాయాలని మనో ధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా విద్యార్థులను సబ్జెక్టులపై ప్రశ్నలు వేసి వారి మేధోశక్తిని పరిశీలించారు. త్వరలో జరుగనున్న 10 వ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించి మన జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. సబ్జెక్టులల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు పరిక్షలంటే బయ పడొద్దని వత్తిడిని జయించాలని అపుడే విజయం వరిస్తుందని ఆయన పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఆరోగ్య పరిరక్షణ చాలా ముఖ్యమని తగు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. విద్య మాత్రమే మనిషిని ఉన్నతస్థాయికి చేర్చగలదని, అందరూ బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, ఎంఈఓ లక్ష్మణ్, తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఐదో రోజు కొనసాగుతున్న నిరసన దీక్షలు

కొత్తగూడెం, మార్చి15(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో గత ఐదు రోజులుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు జరుగుతున్న క్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నంద్రు రాంబాబు మాట్లాడుతూ ఏబిసిడి, వర్గీకరణ చట్టం చేసిన తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేయాలని, లేనియెడల మాదిగ మరియు ఉప కులాలకు అన్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ నాయకుడు నంద్రు రాంబాబు అన్నారు.

# ఐదవ రోజుకు చేరిన నిరసన దీక్ష.

-ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు అయ్యేంతవరకు ఉద్యోగ నియామకాలు ఆపాలి.
-మాట మీద నిలబడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి అనర్హులు.
-ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ.



వనపర్తి జిల్లా మార్చి15(వుదయం ప్రతినిధి): ఈరోజు దీక్షా శిబిరాన్ని సందర్శించిన భారత రాష్ట్ర సమితి బి ఆర్ ఎస్ వనపర్తి జిల్లా కమిటీ నుంచి జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పార్టీ అధ్యక్షులు మరియు పెబ్బేరు జడ్పిటిసి,పెద్దింటి వెంకటేష్ పద్మ పాల్గొని ప్రసంగించారు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు అట్టడుగు వర్గాల కోసం ప్రశ్నించే గొంతుకాగా ఆరోగ్యశ్రీ వృద్ధులు వితంతుల వికలాంగులు కోసం పోరాటం చేసి అండగా నిలిచారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం మాదిగల పాత్ర కీలకం కావున రాష్ట్రం ఏర్పడిన తర్వాత మాలలకు ఉద్యోగాలు మాదిగలకు నిరసనలు వెల్లువెత్తాయి,పోరాటాల ఫలితంగానే తెలంగాణ ఉద్యమం ఉధృతం చేశారు తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం అసెంబ్లీ సాక్షిగా మేము గతంలో ఎస్సీ వర్గీకరణ తీర్మానం చేస్తే కేంద్ర ప్రభుత్వానికి పంపినం ఇప్పుడు ప్రస్తుత విద్యా ఉద్యోగ అభివృద్ధి రంగాలలో ఎస్సీ వర్గీకరణ చట్టం చేసిన తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని తెలిపారు.వనపర్తి పట్టణ దళిత నేతలు ఎస్సీ వర్గీకరణ నిరసన దీక్షకు మద్దతు తెలిపారు.ఐదవ రోజుకు చేరిన నిరసన దీక్ష.ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చెయ్యకుండా ఉద్యోగ నియామకాలు చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం యొక్క తీరును నిరసిస్తూ జరుగుతున్న నిరసన దీక్షలు ఈ రోజు 5 వ రోజులుగా కొనసాగుతున్నాయి. ఈ దీక్షలో కొమ్ము చెన్నకేశవులు మాదిగ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి మాదిగలను మోసం చేస్తున్నాడని, దీనికి సాక్ష్యం నిండు అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు మీద నిలబడకపోవడమని తెలియచేయడం జరిగింది. ఆగస్టు 1 నాడు సుప్రీం కోర్టు వర్గీకరణ మీద ఇచ్చిన తీర్పును స్వాగతించి, గతంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు కూడా వర్గీకరణ అమలు చేసి వీలైతే ఆర్డినెన్స్ తీసుకొచ్చి మాదిగలకు న్యాయం చేస్తామని చెప్పింది వాస్తవం కదా అని ప్రశ్నిస్తున్నాం. ఒకవైపు మాదిగల మీద ప్రేమ ఉన్నది అంటూనే ఇంకో వైపు మాదిగలకు అన్యాయం చేస్తూ ఉద్యోగ నియామకాలు జరపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించడం జరిగింది. మాదిగలను, మాదిగ మాదిగ ఉపకులలను మోసం చేసిన రాజకీయ పార్టీలు చరిత్రలో నిలబడినట్లు లేదు అని తెలియజేస్తున్నాం. ఇగ రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో మాదిగలు తాడో పేడో తేల్చుకునే రోజు అతి దగ్గర్లో ఉందని హెచ్చరించడం జరుగుతుంది. ఇప్పుడు మా నిరసన దీక్షలు టెంట్ కిందనే ఉన్నవని, భవిష్యత్తులో మాదిగల నిరసన కార్యక్రమాలు రోడ్ల మీదకు వచ్చేలా రేవంత్ రెడ్డి చేస్తున్నారని తెలియచేయడం జరిగింది.మందకృష్ణ మాదిగ నాయకత్వంలో యుద్ధానికి సిద్ధం మాదిగ సమాజమంతా.

..ఈ కార్యక్రమంలో ద్యారపోగు రవి ప్రసాద్ దళిత అభివృద్ధి సంఘం అధ్యక్షులు %ఊ% జర్నలిస్ట్ బంకల ఆంజనేయులు మహారాజ్ దళిత అభివృద్ధి సంఘం జిల్లా అధ్యక్షులు పరంజ్యోతి బి ఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్ బి ఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిబంకల సుబ్రహ్మణ్యం గోల్డ్ బాబురావు బొల్లి ఎర్ర నాగులు బాలస్వామి వెల్టూరు పట్నం సత్యాన్న మాదిగ మంద పరశురాములు మాదిగకొమ్ము రాములు మాదిగవడ్డేమాన్ రవిబిఆర్ఎస్ గోపాల్పేట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు డి నాగరాజు మాదిగ జిల్లా నాయకులు యాది మాదిగఅడ్డాకుల అమృతరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి మండల ప్రధాన కార్యదర్శి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి కుటుంబాలకు పోలీసుల అండ..... వారి సంక్షేమ పోలీసుల ధ్యేయం..

## మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్



బెల్లంపల్లి, మా ర్చి15 (వుదయం ప్రతినిధి) ఆదివాసి కుటుంబాల సంక్షేమమే పోలీస్ ధ్యేయంగా వారికి అండగా ఉంటామని మంచిర్యాల డిసిపి భాస్కర్ అన్నారు.రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు తాండూరు మండలంలోని నర్సాపూర్ (బెజ్జల ) గ్రామంలో తాండూర్ సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో రాబిన్ హుడ్ ఆర్మీ హైదరాబాద్, స్లోమ్యాన్ వారి సహకారంతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం లో భాగంగా "పోలీస్ మీకోసం" కార్యక్రమంలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రీ ఇంక్లైన్, ఫైవ్ ఇంక్లైన్, నర్సాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గూడెం లకు చెందిన 365 కుటుంబాలకి, ఒక్కొక్క కుటుంబం కి 5కిలోల బియ్యం, 5కిలోల గోధుమ పిండి, 2 కిలోల పప్పు ను అందచేశారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ... పోలీసులు ప్రజల కోసమే పనిచేస్తున్నారన్నారు. ముఖ్యంగా గిరిజన వెనుకబడిన ప్రాంతాల ప్రజలతో పోలీసు అనుసందంగా ఉ ండడం వారిని విద్య వైద్య సదుపాయాలు అందే విధంగా చేస్తూ వారు ముందుకు వెళ్లే లాగా అండగా ఉండేలా ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఎన్నో సౌకర్యాలు మెరుగుపడ్డాయని తెలిపారు. గిరిజనుల శ్రేయస్సుకు పోలీసులు ఎప్పుడు కృషి చేస్తారన్నారు. గిరిజనుల అమాయకత్వాన్ని ఆశ్రయ చేసుకుని కొన్ని సంఘవిద్రవశక్తులు ప్రలోభాలకు గురిచేసి చెడు మార్గాల వైపు ప్రోత్సహించేలా చేస్తారని ప్రలోభాలకు లోను కాకుండా మంచిని ఎంచుకొని సమాజ శ్రేయస్సు కృషి చేయాలన్నారు. అనంతరం ఆదివాసి గిరిజనులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.గత సంవత్సరంలోను ఈ ప్రాంతం వారికీ రాబిన్ ఫుడ్ ఆర్మీ హైదరాబాద్ వారి సహకారంతో 69 కుటుంబాలకి నిత్యవసర వస్తువులను అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, ఎస్సైలు సౌజన్య, కిరణ్ కుమార్, గంగారం, విజయ్ కుమార్, రాబిన్ వుడ్ ఆర్మీ హైదరాబాద్ సంబంధించిన సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గ అమ్మవారి 22వ వార్షికోత్సవ ఉత్సవాలు

## పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం తదితరులు





చిట్యాల మార్చి 15(వుదయం ప్రతినిధి)బీ చిట్యాల పట్టణంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి 22వ వార్షిక మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ అర్చకత్వంలో దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం తెల్లవారుజామున సుప్రభాతము పంచామృతాలతో క్షీరాభిషేకం, గణపతి పూజ,స్వస్తి వాచనము మంటపారాధన నిర్వహించారు.అనంతరం దుర్గా హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ వార్షిక మహోత్సవంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి సహకారం అందిస్తాననీ ప్రజలందరూ దైవచింతన కలిగి ఉండాలన్నారు.అంతకుముందు ఎమ్మెల్యేకు ఆలయ చైర్మన్, ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,నాయకులు పోకల దేవదాసు,జడల చిన్న మల్లయ్య,వనమా వెంకటేశ్వర్లు, ఎద్దులపూరి కృష్ణ,పాటి మాధవరెడ్డి, బొబ్బలి రాంరెడ్డి, కుక్కల మోహన్,పొన్నం లక్ష్మయ్య,మారగోని రమేష్ గౌడ్,మిర్యాల గణేష్, జిట్ట బిక్షం,దాసరి వెంకటేశం, సహార్చకులు గోవింద మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి: రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



మధిర మార్చి 15 (వుదయం ప్రతినిధి) మొక్కజొన్న పంటల సీజన్ మొదలైంది. ప్రభుత్వం వెంటనే మొక్కజొన్నలకు కేంద్రాలను ప్రారంభించాలని దళారుల భారీ నుండి రైతాంగాన్ని కాపాడాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ వేసవిలో సాగులో ఉన్న మొక్కజొన్న పంటకు చివరి తడులకు నీళ్లు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని చివరి భూముల వరకు సాగరనీరు అందించే కృషి ప్రభుత్వ నుండి జరగటం లేదని అన్నారు. మొక్కజొన్న పండించే రైతులకు అధిక మొత్తంలో పెట్టుబడి పెరిగిందని పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. రైతు సం.ఘం నాయకులు మందా సైదులు పాపినేని రామ నరసయ్య తేలప్రోలు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రతీ గ్రామంనుండి వాలంటీర్లు ముందుకు రావాలి



జయశంకర్ భూపాలపల్లి మార్చి 15(వుదయం ప్రతినిధి)జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రతీ గ్రామంనుండి డిగ్రీ చదువుకొని ఉచితంగా సేవచేయాలనే గుణం కలిగిన యువత కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లుగా పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి . నారాయణ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేసులను గ్రామస్థాయిలోనే పరిష్కరించాలనే బృహత్తర కార్యక్రమానికి జిల్లా న్యాయసేవాధికార సంస్థ శ్రీకారం చుట్టిందని అన్నారు. కోర్టులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగి విలువైన డబ్బులతోపాటు సమయాన్ని కోల్పోతున్నారని, వివాదలు లేని సమాజ నిర్మాణం కోసం రాజి మార్గంలో కేసులను పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి గ్రామం లోని ప్రతి కమ్యూనిటీ నుంచి డిగ్రీ చదువుకున్నటువంటి యువత (ముగ్గురు యువకులు, ఒక యువతి) డబ్బులు ఆశించకుండా, స్వచ్ఛందంగా సేవచేయాలనే గుణం కలిగిన వారు జిల్లా న్యాయసేవాధికార సంస్థలో సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## మధిరలో ఘనంగా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం



మధిర,మార్చి15(వుదయం ప్రతినిధి) ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంను శనివారం మధిర హనుమాన్ కాలనీలో ఘనంగా నిర్వహించారు.అనంతరం సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్క వినియోగదారుడు కొన్ని హక్కులు కలిగి ఉన్నాడు.ఆ హక్కుల్ని వినియోగించుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా వినియోగించుకోవాలని, మోసపోయేవాడు ఉన్నంతకాలం మోసం చేసే వాళ్ళు పెరుగుతున్నారని అన్నారు. ఎమ్మార్పీ రేటు కంటే అధిక ధరలకు విక్రయించినా, ఎక్స్పైరీ డేట్ అయిపోయిన, నాణ్యత లేక పోయినా, కూల్ డ్రింక్స్ మొదలుకొని ఏ వస్తువు అయిన, కల్తీ ఆహార పదార్థాలు, వినియోగపు వస్తువులైనా, వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేయొచ్చున్నారు. వినియోగదారుల హక్కులు తెలుసుకొని ప్రతి ఒక్కరు ప్రశ్నించాలన్నారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సభ్యులు కోట వెంకట్, కన్నెపోగు వెంకటేశ్వర్లు (కె.వి.ఆర్), ఆదూరి ఆనందం, కోట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలు చేపట్టిన మహిళ పోలీసులు

నిర్మల్, మార్చి15(వుదయం ప్రతినిధి): నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల వారంలో ఒక రోజు మహిళా పోలీసులు కూడా మగవారితో సమానంగా పెట్రోకార్, బ్లూకోట్ విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా బాసరలో మహిళా పోలీసులు శనివారం వాహనాల తనిఖీలు చేపట్టారు. వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహనదారులకు

# అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్..

-టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ
-హనుమకొండలో రెండు జిల్లాల కార్యవర్గ సమావేశం..



హనుమకొండ, మార్చి 15(వుదయం జిల్లా ప్రతినిధి) : రాష్ట్రంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కోసం పోరాడుతామని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఉద్ఘాటించారు. శనివారం హనుమకొండ బాల సముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో హనుమకొండ, వరంగల్ జిల్లాల టీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. హనుమకొండ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విరాహత్ అలీ మాట్లాడుతూ.. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ ల విషయములో కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. డెస్క్ జర్నలిస్టులతో సహా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ అందే విదంగా టీయూడబ్ల్యూజే కృషి చేస్తుందని అన్నారు. నేడు అక్రిడిటేషన్ లు అంగట్లో సరుకుగా మారాయని, గత ప్రభుత్వ హయాంలో ఇష్టానుసారముగా అక్రిడిటేషన్ నిబంధనలు పెట్టి చిన్న పత్రికలను ఏబీసీడీలుగా వర్గీకరించారని, బాషా ప్రాతిపదిక నిబంధనతో ఉర్దూ పత్రికలకు అన్యాయం చేస్తే కోర్టుకు వెళ్లి ఆ నిబంధనలను తొలగించామని అన్నారు. అలాగే జర్నలిస్టులకు ఆరోగ్య పథకం కావాలని, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని టీయూడబ్ల్యూజే పోరాడుతున్న దని, ఇటీవలే ఆర్థిక శాఖ, ఆరోగ్య శాఖ మంత్రులను కలిసి విన్నవించడం జరిగిందని, ప్రభుత్వ ఉద్యోగులతో సంబంధం లేకుండా ప్రత్యేకంగా జేహెచ్ఎస్ ప్రారంభించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించారని అన్నారు. ఇప్పటికే ప్రెస్ అకాడమీ ద్వారా మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు లక్ష రూపాయలతో పాటు జర్నలిస్టు భార్యకు ఐదేళ్ల పాటు నెలకు రూ. 3వేల పెన్షన్ అందించడం జరుగుతున్నదని, జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణ కోసం టీయూడబ్ల్యూజే కృషి చేస్తూనే వాటి కుటుంబాలను ఆదుకునేందుకు టీయూడబ్ల్యూజే కృషి చేస్తున్నదన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా జర్నలిస్టుల సంక్షేమం కోసం పోరాడే సంఘం టీయూడబ్ల్యూజే మాత్రమే నని, ఏ ప్రభుత్వానికి భజన చేయలేదు కనుకనే డెబ్బై ఏండ్లు గా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్రంలో మొనగాడు సంఘంగా జర్నలిస్టుల గుండెల్లో నిలిందని అన్నారు. డెస్క్ జర్నలిస్టులతో సహా జర్నలిస్టుల అక్రిడిటేషన్ లపై ఇతరులు చేస్తున్న గ్లోబెల్ ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంనారాయణ మాట్లాడుతూ జిల్లాల్లో నిర్మాణ పరంగా టీయూడబ్ల్యూజే ను పటిష్ఠం చేయాలని సూచించారు. హైదరాబాద్ తరువాత వరంగల్, హనుమకొండ జిల్లా కేంద్రాలు కీలకమైనవి అని, నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతూ సంఘం ప్రతిష్టను పెంచాలని సూచించారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏదైనా జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ లు అర్హులైన వారందరికీ అందేలా పోరాడాలన్నారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపల్లి మధు,సీనియర్ నాయకులు దాసరి క్రిష్ణా రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎం. రాంచందర్, హనుమకొండ, వరంగల్ జిల్లా కార్యదర్శులు తోట సుధాకర్, మట్టా దుర్గా ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, పి. వేణు మాధవ్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం. రజనీకాంత్,గుంటి విద్యాసాగర్, రెండు జిల్లాల ఆఫీసు బేరర్లు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పరిశ్రమల వ్యర్థలు, కాలుష్యంపై పిసిబి లో పిర్యాదు...



కుత్బుల్లాపూర్, మార్చి 15,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిసర ప్రాంత వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఎన్ఎంసి 1వ డివిజన్ మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో సనత్ నగర్ లో వున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సీఈఈ ని కలిసి ఈ మధ్య కాలంలో పరిశ్రమలు విచ్చలవిడిగా విడుదల చేస్తున్న విష వాయువులు, రసాయనిక వ్యర్థల విషయంలో ఫ్యాక్టరీలపై ఫిర్యాదు చేసారు. అందుకు సీఈఈ రఘు సానుకూలంగా స్పందిస్తూ బాచుపల్లి లో నిర్వహించిన ధర్నా, రాస్తారోకో తరువాత పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో జరిగిన పరిణామాలను వారు వివరిస్తూ ప్రతిరోజు వివిధ ఫ్యాక్టరీలను తనిఖీ చేస్తున్నామని, ట్రీట్మెంట్ ఎక్విప్మెంట్ కొన్ని మెయింటినెన్స్ లోపాలు గుర్తించామని వాటిని ఆధునికరణ చేయటానికి నోటీసులు జారీ చేశామని, అలాగే విజిలెన్స్ టీం ను సాయంత్రం నాలుగు గంటల నుంచే రౌండ్స్ వేయుటకు ఆదేశించడం జరిగిందని ప్రతిరోజు విజిలెన్స్ టీం కాలనీ రెసిడెన్స్ ని కలిసి కంప్లైంట్స్ తీసుకోవటం జరుగుతుందని వారు తెలిపారు. ఫిర్యాదు వలన "ఎయిర్ క్వాలిటీ మెసెర్మెంట్ సిస్టమ్" రెండు మెషిన్లను బాచుపల్లి లో ఏర్పాటు చేస్తామని ఒకటి హిల్ కౌంటీ లో రెండవది ప్రణీత్ లీఫ్ లో ఏర్పాటు చేస్తామని పి సి బి అధికారులు తెలుపగా అందుకు అంగీకరించామని విజయలక్ష్మి సుబ్బారావు తెలిపారు.

# సీఎం రేవంత్రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్......



చంద్రుగొండ, మార్చి15( వుదయం ప్రతినిధి ): శాసనసభ నుండి బిఆర్ఎస్ శాసనసభ్యుడు జగదీశ్వరరెడ్డిని సస్పెన్సన్ చేయడాన్ని నిరశిస్తూ బిఆర్ఎస్ మండల కమిటి ఆద్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను శనివారం జాతీయ రహదారిపై దహనం చేశారు.రాష్ట్ర శాసనసభలో ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని తీరును బిఆర్ఎస్ నాయకులు ముక్త కంఠంతో ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలను ప్రశ్నించటం ప్రతిపక్షాల హక్కుని అటువంటి హక్కులను సస్పెన్ తో కాలరాయాలని చూడటం సరికాదన్నారు. స్పీకర్ని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయటం సరికాదన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కర్రుకాల్చి వాతపెడతారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొణకండ్ల వెంకటరెడ్డి, దారా బాబు, సంగొండి రాఘవులు, నరుకుళ్ల సత్యనారాయణ, సూర వెంకటేశ్వరరావు, భూపతి రమేష్, మేడా మోహన్రావు, సత్తి నాగేశ్వరరావు,తలారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎంపీ నామా జన్మదిన వేడుకలు,......



చంద్రుగొండ, మార్చి15 ( వుదయం ప్రతినిధి) ఖమ్మం పార్లమెంటు మాజీ సభ్యులు నామా నాగేశ్వరరావు జన్మదిన వేడకలను మండల వ్యాప్తంగా ఘనంగా బిఆర్ఎస్ శ్రేణులు, నాయకులు జరుపుకున్నారు. శనివారం చంద్రుగొండలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో చంద్రుగొండ బిఆర్ఎస్ టౌన్ పార్టీ ప్రెసిడెంట్ సూర వెంకేటశ్వరరావు ఇంటి వద్ద నామా జన్మదిన వేడకలు నిర్వహించారు. కేక్ను కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిదులు కొణకండ్ల వెంకటరెడ్డి, దారా బాబు, సంగొండి రాఘవులు, సూర వెంకటేశ్వరరావు, నరకుళ్ల సత్యనారాయణ, మేడా మోహన్రావు,భూపతి రమేష్, సత్తి నాగేశ్వరావు, పాండ్ల అంజన్రావు, అనుమోలు హనుమంతరావు, కళ్లెం వెంకటేశ్వర్లు, సయ్యద్ గఫార్మియా, సయ్యద్ బాద్, చాపలమడుగు రామరాజు, భూపతి శ్రీనివాసరావు, గుగులోత్ శివ, శ్రావణ్, పత్తిపాక వెంకటేశ్వర్లు, ఆకుల లక్ష్మీనారాయణ, పసుపులేటి క్రాంతికుమార్, అంచ శ్రీను, తలారి నాగరాజు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు...

# ఊర్కొండపేట గ్రామంలో నర్సరీను సందర్శించి డి ఆర్ డి ఓ జిల్లా అధికారి



ఊర్కొండ మార్చి15(వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామం లో ఈరోజు శ్రీ చిన్న ఓబులేసు, డి ఆర్ డి ఓ, నాగర్కర్నూల్ గారు ఊర్కొండ మండలంలోని ఊర్కొండ, ఊర్కొండపేట గ్రామాల్లోని నర్సరీలను సందర్శించి నర్సరీల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. విత్తనాలు నాటినా మొలకత్తని బ్యాగుల్లో నాణ్యమైన క్రొత్త విత్తనాలు గానీ, నారు గానీ నాటి ఈ వర్షాకాలంలో నాటుటకు మొక్కలు సిద్ధంగా ఉంచాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్ లకు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భనలో DRDO గారితో పాటు శ్రీ ఈ. కృష్ణయ్య, ఎంపీడీఓ, శ్రీ నర్సింహా, ఏపీఓ, శ్రీ జగన్ లాల్, ఈసి, రామస్వామి, ఇబ్రహీం పంచాయతీ కార్యదర్శులు, ప్రమోద్, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు. ఎంపీడీఓ ఊర్కొండ

# వివాహ వేడుకకు హాజరైన తుమ్మల యుగంధర్



మార్చి 14 దమ్మపేట, (వుదయం ప్రతినిధి) :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం అంకంపాలెం గ్రామంలో కాంగ్రెస్ యువజన నాయకుడు కాక రమేష్ వివాహ వేడుకలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో తుమ్మల యుగంధర్ తో పలువురు సెల్ఫీలు దిగి సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొయ్యల అచ్యుతరావు, కె వి, సత్యనారాయణ, ఎర్ర వసంతం, మాజీ జెడ్పిటిసి పైడ్ వెంకటేశ్వరరావు, యువ నాయకులు గోపి శాస్త్రి, చిన్న శెట్టి యుగంధర్, పైడి సాయి, బెల్లంకొండ ప్రభాకర్, రాయల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# యువత, మహిళలు స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలను వినియోగించుకోవాలి!



హనుమకొండ, మార్చి 15(వుదయం జిల్లా ప్రతినిధి) : పరకాల నియోజకవర్గ యువత, మహిళలు స్వయం ఉపాధి, ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా అధికారులు తోడ్పడాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం రోజున హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పరకాల నియోజకవర్గం పరిధిలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, ట్రైనింగ్ సెంటర్, పాల డెయిరీల ఏర్పాటు, పరకాల నియోజకవర్గ నిరుద్యోగ యువతీయువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే జాబ్ మేళా నిర్వహణ పై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మహిళలకు ఇస్తున్న కుట్టు శిక్షణ కార్యక్రమం, ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన అంశాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను ఎమ్మెల్యేకు వివరించారు. టెక్స్టైల్ పార్క్, పాల డెయిరీ కి సంబంధించిన వివరాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్య దేవి ఎమ్మెల్యేకు తెలియజేశారు. టెక్స్టైల్ పార్క్, పాల డెయిరీల ఏర్పాటు, జాబ్ మేళా తదితర అంశాలపై కలెక్టర్లు, అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు, యువత సంక్షేమం కోసం చేపడుతున్న వివిధ కార్యక్రమాలలో ఎన్నారైల భాగస్వామ్యమయ్యేలా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. మహిళలు, యువత ఉపాధి సాధించేలా అధికారులు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సబ్సిడీ పథకాలు అందేలా సమన్వయంతో చర్యలు చెపడదామన్నారు. రైతులతో ఏర్పాటు చేసిన సొసైటీ లు పాడి రంగంలో రాణించే విధంగా పాల డెయిరీల ఏర్పాటు చేయడానికి ముందస్తుగా స్ఫూర్తిగా నిలుస్తున్న ముల్కనూర్ సొసైటీ లో శిక్షణ కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమాల రూపకల్పనకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఒక్కో బ్యాచ్ కు రెండు రోజుల పాటు ఇచ్చే శిక్షణలో సొసైటీ నిర్వహణ కు సంబంధించిన వివిధ అంశాల పై రైతు సొసైటీ సభ్యులకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. డెయిరీల ఏర్పాటు కు అనువైన స్థలాలను వెంటనే గుర్తించాలని, అందుకు సంబంధించిన ప్రక్రియ ను పూర్తి చేయాలన్నారు. పాడీలో కొత్త రైతులను ప్రోత్సహించేవిధంగా గుర్తించాలన్నారు. ఆ బాధ్యత ను ఏపీఎంలకు అప్పగించాలన్నారు. రైతులకు వివిధ రకాల ప్రోత్సాహకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నాయని, వాటిని రైతులకు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. వచ్చే నెల నాలుగవ తేదీన దామెర మండలానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరవుతున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో చిన్న తరహా పరిశ్రమల స్థాపన ఉన్న అవకాశాలను అధికారులు పరిశీలించాలని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు లభించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకూ దాదాపుగా 3వేల 500మంది ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం నమోదై ఉన్నారని, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఏప్రిల్ 4వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, ఇందుకు 50 వరకు వివిధ సంస్థలు, కంపెనీలు వస్తున్నాయన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకునేలా అధికారులు తోడ్పాటు అందించాలన్నారు.

ఈ సమావేశంలో హనుమకొండ, వరంగల్ జిల్లాలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# వరి ధాన్యానికి బోనస్ వెంటనే చెల్లించాలి.

## -ఏఐకేఎంఎస్ నేత నందగిరి వెంకటేశ్వర్లు.




బయ్యారం(వుదయం ప్రతినిధి)మార్చ్ 15.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బయ్యారం మండల తహసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి రైతాంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని వినతి పత్రం ఇచ్చారు. అఖిల భారత రైతు కూలీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి తోకల వెంకన్న అధ్యక్షతన జరిగిన ధర్నానుద్దేశించి అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతాంగ సమస్యల పట్ల రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేనస్తూ కాలం వెలబుచ్చుతున్నాయని విమర్శించారు. రైతాంగం అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే పంటలకు గిట్టుబాటు ధర లేక అప్పుల ఊబిలో కూరుకుపోతూ ఆత్మహత్యలపాలవుతున్నా ప్రభుత్వాలు మాత్రం చోద్యం చూస్తున్నాయని విమర్శించారు.ఎన్నికల ముందు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చేసిన వాగ్దానాలు అందని ద్రాక్ష పండు చందంగానే ఉన్నాయని అన్నారు. ప్రతి సంవత్సరం అతివృష్టి అనావృష్టి చీడపీడనల వలన రైతాంగం పంటలు నష్టపోతూనే ఉన్నారనీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంట బీమా పథకం ద్వారా పంటలు నష్టపోయిన రైతాంగానికి నష్ట పరిహారం చెల్లిస్తామని అనేక దఫాలు చెప్పినప్పటికీ ఏ యొక్క రైతుకు పరిహారం అందించలేదని విమర్శించారు.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి హామీలు ఇచ్చిన రైతాంగ సమస్యలు రైతులకు రెండు లక్షల రుణమాఫీ,రైతు భరోసా,ఎకరానికి రూ12వేలు ,వరి ధాన్యానికి కింటాకు రూ 500లు బోనస్, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు, నష్టపోయిన రైతుల పంటలకు నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలుచేస్తూ రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ గ్యారెంటీ చట్టాన్ని చేయాలని, రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు రామగిరి బిక్షం. రామచంద్రుల మురళి. రామకృష్ణ. వీరబోయిన ఐలయ్య. యుగంధర్. బుచ్చయ్య. కొత్త రామదాసు. వల్లాల బిక్షం. నందగిరి సత్యం, ఇస్లావత్ రాము, గుగులోతు రామారావు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో త్రాగునీటి సమస్య పరిష్కరిస్తాం

మక్తల్, మార్చి15(వుదయం ప్రతినిధి): తాగునీటికి ఇబ్బందులు వున్న గ్రామాల్లో సమస్యలను పరిష్కరిస్తామని ఎంపి డికే అరుణ అన్నారు. శనివారం నర్వ మండలం నాగిరెడ్డి పల్లి గ్రామంలో ఎంపి నిధుల నుండి ఏర్పాటు చేయనున్న ఆర్వో నీటి ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆర్వో ప్లాంట్ నిర్మాణం త్వరగా పూర్తి చేసి శుద్ధ త్రాగునీరు అందిస్తామని చెప్పారు. గ్రామంలో హై మాస్ట్ లైట్లు ఏర్పాటుకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# గృహిణి హెూమ్ ఫుడ్ ను ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్...



కుత్బుల్లాపూర్, మార్చి 15,(వుదయం ప్రతినిధి ), నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ హెచ్.పీ గ్యాస్ గోడౌన్ పక్కన రూప నాగవల్లి, రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "గృహిణి హెూమ్ ఫుడ్ "షాప్ ను నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని 14వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొబ్బా శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం షాప్ నిర్వాహకులు ముఖ్య అతిథులును ఘనంగా సన్మానించారు.

### సిపిఐ కౌన్సిల్ సభ్యుడు ప్రసాద్ కుమార్తె వేడుకలో పాల్గొన్న దమ్మపేట సిపిఐ మండల నాయకులు



మార్చి 14 దమ్మపేట, (వుదయం ప్రతినిధి):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం సుధాపల్లి గ్రామంలో సిపిఐ కౌన్సిల్ సభ్యుడు కూరం ప్రసాద్ కుమార్తె వివాహ వేడుకలో దమ్మపేట మండల సిపిఐ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం అన్నపురెడ్డిపల్లి మండల కార్యదర్శి ఊకే నారాయణ కుమారుడి వివాహ వేడుకకు వారి స్వగ్రామం తొట్టి పంపులో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన దమ్మపేట భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకులు యార్లగడ్డ మణికంఠ, బెజవాడ రాము, తదితరులు పాల్గొన్నారు

# టాక్స్ బకాయి ఉన్నవారికి నోటీసులు : స్పెషల్ ఆఫీసర్



%మెదక్, ( 2025 మార్చ్ 15 వుదయం ప్రతినిధి : రామాయంపేట మున్సిపాలిటీలో శనివారం స్పెషల్ ఆఫీసర్ శ్రీపాద రామేశ్వర రావు పర్యటించారు. ఈ సందర్భంగా రామాయంపేట పట్టణంలో టాక్స్ లకు సంబంధించి బకాయిలు ఉన్నవారికి నోటీసులు జారీ చేయాలని ఈ నెలాఖరి వరకు టాక్స్, నాన్ టాక్స్ 95 శాతం వసూలు చేయాలని ఆయన ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులపై మున్సిపల్ సిబ్బందితో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దేవేందర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలింపు... రెండు ట్రాక్టర్లు సీజ్



మెదక్, ( 2025 మార్చ్ 15 వుదయం ప్రతినిధి : రామాయంపేట ఫారెస్ట్ పరిధిలో 2 ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విద్యాసాగర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శుక్రవారం రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న 2 ట్రాక్టర్లను పట్టుకోవడం జరిగిందన్నారు. విచారణ అనంతరం కేసు నమోదు చేసి అటవీ శాఖ పరమైన చర్యలు చేపడతామన్నారు. ఎవరైనా అటవీ ప్రాంతం నుంచి కట్టే, ఇసుక రవాణా చేసే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

సంగారెడ్డి, మార్చి15(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పర్యటించారు. శనివారం పటాన్ చెరు మండలం ముత్తంగి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు రికార్డులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల దుర్గమ్మ సేవలో పాట్నా హైకోర్టు న్యాయమూర్తి



పాపన్నపేట మార్చి15(వుదయం ప్రతినిధి): పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల శ్రీ వనదుర్గా భవాని మాతను పాట్నా హైకోర్టు న్యాయమూర్తి దంపతులు అనుపమ చక్రవర్తి శనివారందర్శించుకున్నారు. ఈ సందర్భంగా మెదక్ అడిషనల్ కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీఓ రమాదేవి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఏడుపాయల్లో ఆలయ ఈఓచంద్రశేఖర్, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. వన దుర్గామాత దర్శనం చేసుకున్న న్యాయమూర్తి దంపతుల తరపున ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ కార్య నిర్వహణధికారి చంద్రశేఖర్ వారికి శాలువలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా జడ్జి లక్ష్మి శారద, పాపన్నపేట తహశీల్దారు సతీష్ కుమార్, ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాని రాజేందర్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు

హనుమకొండ, మార్చి 15(వుదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణాలో రాష్ట్రంలో, వరంగల్ జిల్లలో కాని మీరు చేసింది ఏమి లేదు ఉద్యమాలతో ప్రజలను మోసం చేసిన మీరు ఈరోజు నాయిని రాజేందర్ రెడ్డి ని కానీ కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే సహించేది లేదని జిల్లా మీడియా కమునికేషణ్ చైర్మన్ కేతిడి దీపక్ రెడ్డి అన్నారు. ఈ రోజు హన్మకొండ 59 వ డివిజన్ పార్టీ కార్యలమలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ..ఎం.ఎల్.ఏ నాయిని రాజేందర్ రెడ్డి పై మాజీ ఎం.ఎల్.ఏ. నన్నపు నేని నరేందర్ చేసిన తీవ్ర వ్యాఖ్యలను ఖండిస్తున్నాం.




వారు చేబుతునారు ఎం.ఎల్.ఏ. నాయిని గారికి ఎక్స్పీరియన్స్ లేదు అని మీరు మర్చి పోతున్నారు గత 35 సంవత్సరాల నుండి ప్రజాక్షేత్రంలో ఉన్నారు.మీ లెక్కన వివిధ స్కీం లో నియోజకవర్గ అభివృద్ధికికి కేటాయించిన నిధుల్లో ఎంత కమీషన్ నొక్కుదామా , కంట్రాక్టర్ కమీషన్ ఇవ్వకపోతే పనులు ఎట్లా ఆపాలో మా నాయిని అన్నకు ఎక్స్పీరియన్స్ లేదుమేరు చేసిది తప్పులు చెప్పేది గొప్పలు పోరాటాలు ఉద్యమాల్ పేరుతో పబ్బంగడపడం మీకు వన్నెతో పెట్టిన విద్యమేరు నీఖార్సులైన నాయకులైతే మాము నూర్ ఎయిర్ పోర్ట్ ఎందుకు తేలేదు ?కాళోజి కళాక్షేత్రం ఎందుకు పూర్తి కాలేదు ?వర్షాకాల సమయంలో వరదలతో హన్మకొండ నగరం మునిగిపోతే మేరు ఎందుకు ప్రత్యామ్నాయం చేయలేదు ఈ పది సంవత్సరాలల్లో ?

కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయని రాజేందర్ అన్న నాయకత్వంలో నయీం నగర్ బ్రిడ్జి కి నిధులు తీసుకు వరద ముంపుకు కాకుండా శాశ్వత పరిష్కారం చేసింది నాయిని అన్న.మీరు అభివృద్ధి చేసి ఉంటె ప్రజలు మిమ్ములను ఎందుకు ఓడించారో చెప్పాలి.30 ఏళ్ల సుధీర్గ రాజకీయ జీవితంలో నిత్యం ప్రజల పక్షాన నిలిచినా నాయకుడు నాయిని రాజేందర్ రెడ్డి పదేళ్ళ పాలనలో చిత్ర హింసలకు గురిచేసిన వ్యక్తీ ఎవరో అందరికి తెలుసుపదేండ్లు అధికారంలో ఉండిమం ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇవ్వలేని అసమర్దులు మీరు ఈరోజు ఎం.ఎల్.ఏ గురించి మాట్లడుతురా ?

పదేళ్ళలో చేయలేని అభివృద్ధిని 16 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది అది మింగుడు పడని బిఆర్ఎస్ నాయకులు నీతిమాలిన మాటలు మాట్లాడుతున్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్షుడు పురెల్ల రవి, తేళ్ళ సుగుణ, తేళ్ళ కిశోర్, అమిత్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడికి పరామర్శ



బెల్లంపల్లి, మార్చి 15 (వుదయం ప్రతినిధి) తాండూరు మండలం మాదారం త్రి గ్రామానికి చెందిన గీత కార్మికుడు బుర్ర శేఖర్ గౌడ్ కొన్ని నెలల క్రితం ఈత చెట్టు ఎక్కే క్రమంలో జారీ పైనుండి పడి కాలుకు గాయం అయి రియాక్షన్ కావడంతో కాలులో కొంత భాగాన్ని వైద్యులు తొలగించారు. ఈ విషయం తెలుసుకున్న గౌడ్ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి బుసారపు మొండి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుమాండ్ల భాస్కర్ గౌడ్,జిల్లా కార్యదర్శి గాజుల రమేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పున్నం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మినారాయణ గౌడ్ తదితరులు శనివారం బాధితుణ్ణి పరామర్శించారు.ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ఇప్పించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

# ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రెసిడెంట్ నియామకం



జయశంకర్ భూపాలపల్లి మార్చి 15(వుదయం ప్రతినిధి) ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రెసిడెంట్ ని నియమించినట్లు మహాదేవపూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపలి సురేష్ మాదిగ శనివారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలను ఏర్పాటు చేయడానికి మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మరియు జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి సూచన మేరకు చింతకుంట్ల సదానందం ను మహదేవపూర్ టౌన్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగిందని తెలిపారు వర్గీకరణ సాధనలో భాగంగా మండలంలో నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నటువంటి వారికి క్రియాశీలక బాధ్యతలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాదిగ యువసేన మండల అధ్యక్షుడు మంథని రవితేజ లింగాల సుశాంత్ పాల్గొన్నారు.

# చదువు సంస్కారాలు ఉజ్వల భవితకు సోపానాలు

## - లయన్ : కెప్టెన్: డా: బుర్ర మధుసూదన్ రెడ్డి



హైదరాబాద్,మార్చి15(వుదయం ప్రతినిధి): విద్యార్థి దశలో చదువుతో పాటు సంస్కారం, విద్యతో పాటు వినయం నేర్పడం ఉపాధ్యాయులతో పాటు తల్లితండ్రులకు కూడా ఎంతో బాధ్యత ఉంటుందని విశ్రాంత ప్రిన్సిపల్ డా: బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు అక్షయ పాఠశాల, ఆర్నకొండ-చొప్పదండి నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో యువత విద్యలో ముందంజలో ఉంటూనే వ్యక్తిత్వ వికాసం చేసుకోవాలని సూచించారు. చదువును పాఠశాల బోధిస్తే సంస్కారం నెర్పడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమీప కుటుంబసభ్యులకు కూడా ఎంతో బాధ్యత ఉందని తెలిపారు. తల్లిదండ్రుల జీవన విధానం పిల్లల ఎదుగుదలకు ఒక చక్కటి పాఠం కావాలని సూచించారు. తల్లిదండ్రుల సదలవాట్లు పిల్లలకు అలవడతాయని, సున్నితమైన పిల్లల పెంపకంతో కుటుంబ పెద్దల పాత్ర మరింత ఉంటుందని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంత పాఠశాలల్లో తేడా ఏమీ ఉండదని, క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని తెలిపారు. పట్టణ కార్పొరేట్ పాఠశాలలకు పరిమితమైన చక్కటి కార్యక్రమాలను ఆర్నకొండ గ్రామీణ పాఠశాలలో సహితం గ్రాడ్యుయేషన్ డే రూపంలో నిర్వహించడం హర్షదాయకమని, వీటి ద్వారా పిల్లల్లో చదువు పట్ల శ్రద్ధ పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామీణ పాఠశాలలో కూడా నాణ్యమైన విద్యను అందిస్తున్న నిర్వాహక దంపతులను మనస్ఫూర్తిగా అభినందించారు. విశిష్ట అతిథి ఎస్ శేఖర్ మాట్లాడుతూ తల్లిదండ్రులకు దిశ నిర్దేశనం చేశారు. చైర్మన్ కమ్మటి కనకరాజు , పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థుల ప్రతిభను వేదికపై ప్రదర్శించారు. ఈ సందర్భంగా తల్లితండ్రుల 60 మంది యుకెజీ విద్యార్థినీలుద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అతిథుల చేతుల మీదుగా అందజేశారు.

# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



లక్షెట్టిపేట, మార్చి 15 (వుదయం ప్రతినిధి): ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎం.జె.పి.టి.బి.సి.డబ్ల్యు, ఆర్.జె.సి. బాలుర కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి పరీక్షా తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో ఈ నెల 25వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కొరకు 23 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు సరిపడా ఫర్నిచర్, త్రాగునీరు, ఫ్యాన్లు, వెలుతురు ఉండేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రంలోనికి వెళ్ళే సమయంలో తనిఖీలు నిర్వహించాలని, పరీక్షా కేంద్రంలోనికి మొబైల్, ఇతర ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదని, తనిఖీ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో అత్యవసర వైద్య సేవలు నిమిత్తం వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.

పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచడం జరుగుతుందని, పరీక్ష సమయంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి బాలికలందరికీ సైకిళ్లు పంపిణీ చేస్తాం .

## ఆడపిల్లల కోసం కేంద్రం అనేక సంక్షేమ పథకాలు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్, మార్చి15(వుదయం ప్రతినిధి) : ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతూ సైకిల్ అవసరం ఉన్న బాలికలు అందరికీ సైకిళ్లను అందిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ద్వారా వందమంది ప్రభుత్వ పాఠశాల బాలికలకు సైకిళ్లను అందజేశారు.కరీంనగర్ లోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్లో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరయ్యారు. బాలికలకు సైకిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ప్రారంభించి 10 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో సైకిల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఆడపిల్లలు భారం కాదని కుటుంబానికి, సమాజానికి భరోసా అని అన్నారు. ఆడపిల్ల పుట్టినప్పటి నుండి వివాహం అయ్యే వరకు కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కిశోర శక్తి, భేటీ బచావో భేటీ పడావో, జన్మోత్సవ్, ముద్ర యోజన వంటి పథకాల ద్వారా ఆడపిల్లలకు అనేక సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం అందించిందని తెలిపారు. ఆడపిల్ల ఉన్న ఇల్లు పండగ



వాతావరణం లో ఉంటుందని అన్నారు.రాబోయే విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివే ఆడపిల్లలకు సైకిల్ అందిస్తామని తెలిపారు. బాలికల హాస్టల్ లో వాషింగ్ మిషన్ వంటి ఉపకరణాలు అందిస్తామన్నారు. భేటీ బచావో బేటి పడావో లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా అధికారులు ముందుకు వెళ్లాలని సూచించారు. అంతకుముందు ఇక్కడ పలు శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా పాఠశాలకు దూరంగా ఉండి సైకిల్ లేని వారిని గుర్తించి వంద మందికి సైకిల్ అందజేస్తున్నామని అన్నారు. ఇందులో 30 సైకిళ్లను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందజేసిందని అన్నారు. జిల్లాలో స్నేహిత కార్యక్రమం ద్వారా కెరియర్ గైడెన్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్, సంక్షేమ పథకాలపై బాలికలకు అవగాహన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.

అంధుల పాఠశాలలో వాషింగ్ మిషన్లు అందించామని తెలిపారు. జిల్లాలో పదో తరగతి మధ్యలో ఆపేసిన 110 మంది విద్యార్థులు గుర్తించి వారందరికీ పరీక్ష రాయించామని, 90 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. మహిళా సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం సభ నిర్వహిస్తున్నామని అన్నారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ఆడపిల్లల స్వీయ రక్షణకు పోలీస్ శాఖ తరపున అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఆడపిల్లలకు విద్య ఎంతో అవసరమని, చదువుతో బాలికలు తమ లక్ష్యాన్ని నెరవేర్చుకోవచ్చని సూచించారు. ఈ సందర్భంగా బాలికలు ప్రదర్శించిన నాటకాలు, నృత్యాలు ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ మెంబర్ శోభారాణి, జిల్లా సంక్షేమ అధికారి సబిత, ఎస్బిఐ ఏజిఎం ఎన్.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ.ఐ కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం



కరీంనగర్, మార్చి15(వుదయం ప్రతినిధి)పలు సబ్జెక్టుల్లో వెనుకబడిన 3,4,5 తరగతుల విద్యార్థుల కోసం పాఠశాల విద్యా శాఖ ప్రవేశ పెట్టిన ఏఐ కంప్యూటర్ ల్యాబ్ కొత్తపల్లి మండలం అసిఫ్ నగర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం ప్రారంభించారు.రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన పలు పాఠశాలల్లో ఈ ల్యాబ్ లు శనివారం ప్రారంభం కాగా కరీంనగర్ జిల్లాలో 18 పాఠశాలల్లో ఏఐ కంప్యూటర్ ల్యాబ్ లు ప్రారంభమయ్యాయి.ఆసిఫ్ నగర్ లో ల్యాబ్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు ఒకే చోట ఉన్న జిల్లాలోని 18 స్కూళ్లను కంప్యూటర్ ల్యాబ్ ల ప్రారంభానికి ఎంపిక చేశామని తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్, గణితంలో వెనుకబడిన విద్యార్థులకు ఈ టెక్నాలజీ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అందులో ఉన్న విషయపరిజ్ఞానం వల్ల విద్యార్థులకు చక్కటి అవగాహన వస్తుందనీ తెలిపారు. తక్కువ సమయంలో ప్రాక్టికల్ గా విద్యార్థులు విషయాన్ని నేర్చుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఏఐ టెక్నాలజీ ద్వారా విద్యార్థుల పరిజ్ఞానాన్ని అంచనా వేసి సాఫ్ట్ వేర్ బోధన అంశాలను నేర్పుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్, కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఎంఈఓ ఆనందం, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు పాల్గొన్నారు.

# వాణినికేతన్ పాఠశాల కరస్పాండెంట్ మృతి పట్ల టీడీపీ మండల ఇంచార్జి సంతాపం



బెల్లంపల్లి, మార్చి 15 (వుదయం ప్రతినిధి) తాండూర్ మండలంలోని వాణినికేతన్ పాఠశాల కరస్పాండెంట్ అచ్చలాపూర్ గ్రామానికి చెందిన పాత్రికేయుడు దుద్దిళ్ల రామ్మోహన్ రావు(49) మృతి పట్ల తాండూరు మండల తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి దాసరి శ్రీనివాస్ సంతాపం తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రామ్మోహన్ రావు ప్రెస్ క్లబ్ ఐబీ తాండూరుకు నేను అధ్యక్షులుగా ఉన్న సమయంలో గౌరవ అధ్యక్షులుగా రామ్మోహన్ పని చేశారని ఎంతో చురుగ్గా వివిధ కార్యక్రమాల్లో పాల్గొనే వారని అన్నారు.పిఆర్టియు ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు దుద్దిల్ల నారాయణరావు రెండవ కుమారుడురామ్మోహన్ రావు వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు.గత 20 సంవత్సరాలుగా వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించిన అయన , స్వంతగా ప్రైవేట్ పాఠశాల స్థాపించి అయన ఎంతో మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు ఎదిగేలా చేసిన సీనియర్ ఉపాధ్యాయులు గా మంచి పేరు సంపాదించారని రామ్మోహన్ రావు మృతి చెందడం ప్రజలందరిని కలచివేసిందన్నారు. గత కొంత కాలంగా క్యాన్సర్ తో బాధపడుతున్నా రామ్మోహన్ రావు మృతి పట్ల పలు పాఠశాల కరస్పాండెంట్లు, అధ్యాపక బృందం, విద్యార్థులు వారి యొక్కపవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూవారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతినిసంతాపాన్ని తెలియజేస్తున్నానని అన్నారు.


# మంచి ఫలితాలు సాధించాలి

## కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, మార్చి15(వుదయం ప్రతినిధి)విషయాన్ని అర్థం చేసుకొని అవగాహన పెంచుకొని మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థులకు సూచించారు.రాష్ట్రీయ బాల స్వాస్తియ కార్యక్రమం ద్వారా అలుగునూరులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రంలో చదువుతున్న విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. దృష్టిలోపం ఉన్న 72 మంది విద్యార్థులను గుర్తించి వారికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు.అలుగునూరులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రంలో శనివారం నిర్వహించిన ఈ కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. విద్యార్థులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతూ పట్టుదల, ఏకాగ్రతతో చదవాలని అన్నారు. విద్యతో అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవచ్చని సూచించారు. పాఠశాలలో అన్ని వసతులు, సౌకర్యాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. సబ్జెక్టు అర్థం కాకపోతే ఉపాధ్యాయులను మళ్లీ మళ్లీ అడగాలని, వారి సేవలు వినియోగించు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి షాజిత, డిప్యూటీ డిఎంహెచ్ఓ సుజాత, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ను సందర్శించి సీపీ



స్టేషన్ ఘనపూర్, మార్చి 15(వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శనివారం స్టేషన్ ఘన్పూర్ పోలీస్ స్టేషన్ ను తొలి సరిగా సందర్శించారు. ఈ రోజు మధ్యాహ్నం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలు, సిబ్బంది గృహ సముదాయాన్ని పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు శాంతి భద్రతలకు సంబంధించి అక్కడ ఎలాంటి ఫిర్యాదులు వస్తాయి. పోలీస్ స్టేషన్ పనిచేస్తున్న సిబ్బంది వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ వేణు ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రేపు సియం రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా శివుని పల్లె గ్రామ శివారు ప్రాంతంలో జిరిగే బహిరంగ సభకు ఏర్పాటు చేయాల్సిన బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో సమీక్షా చేశారు. ఈ సమీక్ష లో ప్రధానంగా, సభాస్థలి, హెలిపాడ్ ల వద్ద పోలీస్ బందోబస్త్, అలాగే వాహన పార్కింగ్, ట్రాఫిక్ క్రమబద్ధికరణతో సభ తరలి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై సీపీ సంబంధిత పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు.

# బి.ఎస్.పి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కాన్షిరాం91 జయంతి వేడుకలు.



భూపాలపల్లి మార్చి 15 (వుదయం ప్రతినిధి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో కాన్షిరాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహనీయులు కలలుగన్న రాజ్యం బి.ఎస్.పి పార్టీతోనే సాధ్యం అని పొన్నం భిక్షపతి గౌడ్ బహుజన సమాజ్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లాఅధ్యక్షులు అన్నారు. కాన్షిరాం జయంతి పురస్కరించుకొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ బహుజనుల రాజ్యాధికారకాంక్ష సాధకుడు పీడిత బలహీనవర్గాలకు భారతదేశాన్ని పాలించే శక్తులుగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు రాజకీయ జ్ఞానాన్ని నేర్పి భారతదేశంలో అణగారిన వర్గాలకు బహుజన్ సమాజ్ పార్టీని ఏర్పాటు చేసిన మాన్యవర్గా న్షీరామ్ 91వ జయంతిని పార్టీ ఆధ్వర్యంలో పురస్కరించుకొని మహనీయులు కలలుగన్న బహుజనుల రాజ్యాన్ని రాష్ట్రంలో తీసుకొస్తామని పార్టీ నిర్మాణాన్ని గడపగడపకు తీసుకెళ్లి బలోపేతం చేస్తామని రాబోయే స్థానిక సంస్థ గత ఎన్నికలలో జిల్లాలోని అన్ని స్థానాలకు పోటీ చేసి బహుజనుల బలాన్ని నిరూపిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి వేల్పుగొండ మహేందర్ భూపాలపల్లి మండల ఉపాధ్యక్షులు రేణికుంట్ల సునీల్ శాయంపేట మండల అధ్యక్షులు కోగిల సుధాకర్ బీఎస్పీ పార్టీ సీనియర్ నాయకులు గద్దం రాజేష్ బి రాజు తదితరులు పాల్గొన్నారు

# నిడ్జింత పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



నారాయణపేట టౌన్ మార్చ్ 15(వుదయం ప్రతినిధి): నారాయణ పేట జిల్లా కొత్తపల్లి మండలంలోని నిడ్జింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అల్పాహారం సరైన సమయానికి అందుతుందా? లేదా అని ఆరా తీశారు. అల్పాహారం నాణ్యతగా లేకపోతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం ఏర్పాటు చేయాలన్నారు. పదో తరగతి విద్యార్థుల గత సంవత్సరం ఫలితాలను ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం కూడా మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థుల తరగతి పరిశీలించి సబ్జెక్టు వారీగా పురోగతిని అడిగి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. వాటిని చెవిలో పెట్టుకుని విన్నారు. విద్యార్థులతో ముఖా ముఖి ప్రశ్నలను అడిగి వారి విషయ పరిజ్ఞానాన్ని పరిశీలించారు. అనంతరం ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పేరెంట్ టీచర్ మీటింగ్ లో తల్లిదండ్రుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బయో పార్క్ లో నాటిన మొక్కలను, వాటి పరిరక్షణ గురించి ఉపాధ్యాయులు విద్యార్థులతో మాట్లాడారు. పూర్తి స్థాయిలో పార్క్ ను సంసిద్ధం చేయాలన్నారు. అందుకు తగిన నీటి ఏర్పాటు చేసుకోవాలన్నారు. బోరు విషయమై ఉపాధ్యాయులు అడిగిన వెంటనే గ్రామ కార్యదర్శి,ఎంపీడీఓ ను దానికి సంబంధించి తగిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాలలో శనివారం విద్యార్థులు ధరించిన ప్రత్యేక స్పోర్ట్స్ డ్రెస్ విషయమై ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణారావు, గ్రామ కార్యదర్శి వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, లాజర్, విజయ్, సుజాత, దేవేంద్రప్ప, రంగ శ్రీనివాస్, కె శ్రీనివాస్, నగేష్, వెంకట్రాములు, ఆనందం, రామకృష్ణ, వరలక్ష్మి, హన్మంతు, షఫీ, పీడీ కతలప్ప విద్యార్థులు పాల్గొన్నారు.

# కందుకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా కళ్యాణ మహోత్సవాలు



సత్తుపల్లి /వేంసూరు మార్చ్ 15 (వుదయం ప్రతినిధి): ఖమ్మం జిల్లా, వేంసూర్ మండలం, కందుకూరు గ్రామంలో ప్రాచీనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణ మహోత్సవం కార్యనిర్వహణ అధికారి వి ఎల్ వి వెంకట్రావు ఆలయ చైర్మన్ ఒగ్గు సత్యనారాయణ రెడ్డి ఆలయ నిర్వహకుల కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ స్వామి వారి కల్యాణ మహోత్సవం సందర్భంగా కోలాట నృత్య ప్రదర్శన పోటీలు, ముగ్గుల పోటీలు మరియు వృసభ రాజముల బండలాగుడు పోటిలు ఏఎంసీ కమిటీ వైస్ చైర్మన్ గొర్ల వేంకటప్ప రెడ్డి కొప్పుల వెంకటేశ్వర రెడ్డి, ఆధ్వర్యంలో బుల్లి బాబు జ్ఞాపకార్ధం నిర్వహించి ప్రోత్సహక బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మధు కర్ణ వెంకన్న సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్ప రెడ్డి,వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సోమిరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి గడిపర్తి శ్రీనివాసరావు కొప్పుల వెంకటేశ్వర రెడ్డి చిల్లపల్లి రామకృష్ణ చంటి బండి లక్ష్మారెడ్డి కే రాము టీ చెన్నారావు ఎస్.కె మౌలాలి బి విజయకుమార్ కే భీమయ్య ఎస్ పుల్లయ్య కే లక్ష్మయ్య టి వెంకటేశ్వరరావు తదితరులు

# ఫాదర్ కొలంబో జన్మదిన వేడుకలు.



ధర్మసాగర్ మార్చి 15 (వుదయం ప్రతినిధి)ఈరోజు ఫాదర్ కొలంబో జన్మదినం సందర్భంగా ఫాతిమా నగర్ వికేఎస్, ఎఫ్ సి టి ఆఫీసులో కేక్ కట్ చేస్తున్న బైరపాక ప్రభాకర్. ప్రభాకర్ మాట్లాడుతూ, ఫాదర్ కొలంబో జన్మదినం మనందరం జరుపుకోవడం ఆనందదాయకము ఇటలీలో జన్మించి ఇండియాలోని వరంగల్ మేత్రాసనంలో తన సేవలను మనకు అందించడము నిజంగా దేవుడు పంపిన దూతగా అభివర్ణించవచ్చు. ఆయన చేసిన అనేక సంక్షేమ పథకాలు విద్య కోసము ఎల్కేజీ నుండి టెన్త్ క్లాస్ వరకు ఇంటర్, డిగ్రీ ,పీజీ, ఇంజనీరింగ్ ,మెడికల్ కాలేజీ ఐటిఐ ,విద్యాలయాలు స్థాపించారు. పేదలకు విద్యను అందుబాటులోకి తీసుకువచ్చారు. పేదలకు స్కాలర్షిప్స్ అందించారు. పేదలకు వైద్యం కోసం హాస్పిటల్స్ కట్టించారు. ఉచితంగా వైద్యాన్ని అందించారు .పేదల జీవితాన్ని బాగు చేయాలని కుట్టు అల్లికల ద్వారా ఎంబ్రాయిడరీ ద్వారా వారికి ఉపాధి కల్పించినారు. ఇలా అనేక పథకాలు స్థాపించిన ఆ మహనీయుని జన్మదినం మన అందరి ఇంట పండుగ దినముగా జరుపుకోవాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో టీ. జ్యోతి, వై. సుగుణ, పి. రాజేష్,పి యుగంధర్ ,బి. కనక స్వామి, జి. రమేష్,కె. శ్రీనివాస్,యం రాజు,కె. సురేష్,పి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన ఎంఈఓ



జన్నారం,మార్చ్ 15(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని మురిమడుగు ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ బోధనభ్యాస కంప్యూటర్ ల్యాబ్ ను స్థానిక ఎంఈఓ విజయ్ కుమార్ ప్రారంభించారు. వెనుకబడిన విద్యార్థుల మేలు కోసం పైలట్ ప్రాజెక్ట్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను శనివారం ఆయన ప్రారంభించారు.కంప్యూటర్ ల్యాబ్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టీ.అజయ్ కుమార్,ఏ.సుభాష్, ఉపాధ్యాయుడు అనుముల రాజన్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శక్తి పీఠం సురభి గోశాలలో నేడు పంచమ వార్షికోత్సవం



నారాయణపేట టౌన్ మార్చ్ 15(వుదయం ప్రతినిధి): నారాయణపేట శక్తిపీఠం గోశాల పంచమ వార్షికోత్సవ వేడుకలు ఈనెల 16 ఆదివారం నిర్వహించనున్నట్లు శక్తి పీఠం వ్యవస్థాపకులు పురోహిత్ శాంతానంద స్వామి తెలిపారు. నారాయణపేట చరిత్రలో మొదటిసారిగా ఏకకాలంలో గోమాత కల్యాణం, గోమాత శ్రీమంతం, గోవత్స డోలారోహణము, సురభి హెూమము, మహాలక్ష్మి హెూమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.కాగా ఈ కార్యక్రమాన్ని ఉదయం 10 గంటల నుండి 12 గంటల 30 నిమిషాల వరకు శక్తి పీఠం సురభి గోశాల మద్దిలేశ్వరి కాలనీలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి నారాయణపేట పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కుటుంబ సభ్యులతో హాజరై ఈ భవ్యమైన కార్యక్రమాన్ని తమ కనులారా వీక్షించి, సకల దేవతా నివాసిని అయిన గోమాత దివ్య అనుగ్రహానికి పాత్రులు కాగలరని ఆయన కోరారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న తాటి లి



అన్నపురెడ్డిపల్లి మార్చి 15:( వుదయం ప్రతినిధి): అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టిపంపు గ్రామంలో ఊకె నారాయణ, వెంకటరఘువమ్మా దంపతుల కుమారదు కృష్ణ ప్రసాద్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేసిన అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రైకర్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు, ఈ కార్యక్రమంలో సోయం వీరభద్రం , పెద్దారపు నాగరాజు,పాలగాని రాము , జంగిలి వెంకటరత్నం , తాటి వీరభద్రం , చల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు...

# తుంగతుర్తి నియోజకవర్గం ఫైల్

**నేడు తుంగతుర్తిలో జరిగే కృతజ్ఞత సభను జయప్రదం చేయాలి..."వేముల గోపీనాథ్"**



తుంగతుర్తి/ శాలిగౌరారం, మార్చి 15, (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, బీసీ కులాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనె సాధ్యం అవుతుందని తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి "వేముల గోపినాథ్" అన్నారు. శాలిగౌరారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...ఈ నెల16న(ఆదివారం) రోజు తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు నిర్వహించే కాంగ్రెస్ కృతజ్ఞత సభను విజయవంతం చేయాలన్నారు. దశాబ్ద కాలంగా ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ, బిసి కులగణలను చేయడంలో గత ప్రభుత్వాలు విఫలం అయ్యాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రెండింటిని విజయవంతంగా అమలు చేసినందుకుగాను కృతజ్ఞత పూర్వకంగా ఎమ్మెల్యే మందుల సామేలు అధ్యక్షతన నిర్వహించే సభను విజయవంతం చేయాలన్నారు. అసెంబ్లీలో స్పీకర్ పై అగ్రవర్ణ ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని పూర్తిగా ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# తుంగతుర్తి నియోజకవర్గం ఫైల్

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న స్నేహితునికి 23,000 ఆర్థిక సహాయం:



తుంగతుర్తి/ శాలిగౌరారం, మార్చి 15, (వుదయం ప్రతినిధి):ఇటీవల నకిరేకల్ - కడపర్తి జాతీయ రహదారి పైన జరిగిన యాక్సిడెంట్లు లో శాలిగౌరారం మండల పరిధిలోని అడ్లూర్ గ్రామానికి చెందిన రేవెల్లి రాంబాబు తల్లి లక్ష్మమ్మ మృతి చెందగ, అతని భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. ఆ విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడ్లూరు పాఠశాలలో విద్యనభ్యసించిన 2011-2012 విద్యా సంవత్సరానికి చెందిన తోటి స్నేహితులు 23000 రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం రోజు రాంబాబుకు అందజేశారు.ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తన తోటి స్నేహితునికి ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో వినయ్, నవీన్, అనిల్, శ్రీను, మహేష్, శ్రీకాంత్, సందీప్, రేణుక, ఉమారాణి, బి స్వప్న, కవిత,మనూష, నాగరాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




ప్రారంభించిన ఎమ్మెల్యే జారే

మార్చి 15 అశ్వరావుపేట, (వుదయం ప్రతినిధి ): అశ్వారావుపేట మండలకేంద్రంలో పోలీస్ స్టేషన్ వద్ద ఐక్యత ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయగా గౌ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా ప్రారంభించి ప్రెస్ క్లబ్ సభ్యులను అభినందించారు అనంతరం అశ్వారావుపేట గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ రేమల్ల కేధార్ నాధ్ తండ్రి రేమల్ల వెంకట్రావు అనారోగ్యంతో తుదిశ్వాస విడవగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, సీఐ, కరుణాకర్ పోలీస్ సిబ్బంది, ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# కాకర్లకు అయ్యప్ప భక్తులచే ఘన సన్మానం

**దైవభక్తిలో కాకర్ల అందిస్తున్న సేవలు అమోఘం**



నారాయణపేట టౌన్ మార్చ్ 15(వుదయం ప్రతినిధి): నారాయణ పేట్ జిల్లాలో గత 25 సంవత్సరాలుగా అయ్యప్ప భక్తిలో సాటిలేని వ్యక్తి గా సమాజానికి నిస్వార్థ సేవలు అందిస్తున్న చిన్న పెద్ద అనే బేధం లేకుండా అందరి ఆధార అభిమానం పొందుతూ తన సంపదలో కొంత డబ్బును అయ్యప్ప భక్తులతోపాటు సమాజ సేవకు అందించి పేదల ను ఆదుకోవడం కాకర్ల భీమయ్య సేవలు అభినందనీయమని అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జాతీయ అధ్యక్షులు రాజ్ దేశ్ పాండే అన్నారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా నాగనూర్ అయ్యప్ప దేవాలయం లో అయ్యప్ప భక్తులచే రాజ్ దేశ్ పాండే ఆధ్వర్యంలో నిర్వహించిన 48వ నీగానమె-నాప్రాణం మహా పడిపూజ 3గంటలపాటు శరణ ఘోషలతో భజన సంకిర్తనలతో అశేష భక్త జనసందోహం మధ్యన వైభవంగా నిర్వహించారు.నారాయణ పేట జిల్లాలో అయ్యప్ప మాల దారణ చేసి సమాజ సేవతో పాటు అయ్యప్ప భక్తులకు నిస్వార్థ సేవలను అభినందిస్తున్న కాకర్ల భీమయ్యను మక్తల్ అశోక్ గౌడ్ పూల మాల షాలువ జ్ఞాపిక తో ఘనంగా సత్కరించి వేదంపండితుల ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ స్వాములు నరేందర్ శర్మ, పుట్ట నరేందర్ రెడ్డి,వాసు, సీమ నరేందర్, చంద్ర రెడ్డి, రాజు, శివరాం, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాన్యశ్రీ కాన్షిరాం 91వ జయంతి వేడుకలు



ఎల్కతుర్తి మార్చి 15(వుదయం ప్రతి నిది) :ఎల్కతుర్తి మండల కేంద్రంలో దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో బహుజన రాజ్య సాధకుడు మాన్యశ్రీ కాన్సీరామ్ 91వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భారతదేశ రాజకీయ వ్యవస్థలో పెను భూకంపాన్ని సృష్టించి సామాజిక రాజకీయ సాంస్కృతిక సమానత్వానికి పునాది వేసిన సామాజిక శాస్త్రవేత్త మాన్యశ్రీ కాన్సిరాం పంజాబ్ రాష్ట్రంలోని రోపార్ జిల్లా కావాస్పూర్ గ్రామంలో 1934 మార్చి 15న కాన్సిరాం జన్మించారు వారి విద్యాభ్యాసం పూర్తి అయిన తర్వాత డి ఆర్ డి ఓ లో జూనియర్ సైంటిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న క్రమంలో అక్కడ జరిగిన పరిణామాలు తన తోటి స్నేహితుల ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉద్యమ ప్రయాణాన్ని తెలుసుకొని ప్రేరణ స్ఫూర్తిని పొందారు కాన్సిరాం అప్పటినుండి తన జీవితాన్ని త్యాగం చేసి బహుజన సమాజమే తన కుటుంబంగా భావించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉద్యమ రథాన్ని ముందుకు తీసుకెళ్లారు సైకిల్ ప్రధాన సాధనంగా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర చేస్తూ అణగారిన ప్రజలను చైతన్యం చేసిన చైతన్య మూర్తి కాన్సిరాం అని కొనియాడారు బామ్ సేఫ్ మరియు డిఎస్ 4 సంస్థలను స్థాపించి విద్యావంతులను సామాజికంగా సాంస్కృతికంగా సంఘటిత పరిచారు తదుపరి బహుజన సమాజ్ పార్టీ స్థాపించి మన ఓటు మన ప్రభుత్వం ఎవరి జనాభా ఎంతో చట్టసభల్లో వారి వాటా అంతా అని నినదిస్తూ బహుజనులను రాజకీయ చైతన్యం చేస్తూ భారత దేశ రాజకీయాలకు గుండెకాయ లాంటి ఉత్తరప్రదేశ్లో బహుజన రాజ్యాధికారాన్ని సాధించి మూడుసార్లు దళిత మహిళ శ్రీమతి మాయావతిని ముఖ్యమంత్రి చేశారు ఉత్తరప్రదేశ్లో బహుజన రాజ్యాధికార ఫలాలను పీడత ప్రజలకు అందించారు అనతి కాలంలోనే బీఎస్పీ పార్టీని జాతీయ పార్టీగా తీర్చిదిద్దారు మండల కమిషన్ అమలయ్యేలా ఢిల్లీలో 46 రోజుల పాటు మహా ధర్నా చేసి నేడు 27 శాతం బీసీలు విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పొందేలా మహత్తరమైన పోరాటాన్ని నిర్వహించారు మాన్యశ్రీ కాన్సీరామ్ అని గుర్తు చేశారు బహుజన ప్రజల సకల సమస్యల విముక్తికి మహాత్మా పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాన్యశ్రీ కాన్సీరాముల మార్గమే శరణ్యము అన్నారు తెలంగాణ రాష్ట్రంలోని బహుజనులందరూ మాన్యశ్రీ కాన్షిరాం నుండి స్ఫూర్తిని పొంది ప్రేరణ పొంది బహుజన రాజ్య సాధనకు సంఘటితం కావాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా ఉపాధ్యక్షులు కామెర లక్ష్మణ్ ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు రేణు కుంట్ల సాంబయ్య బీసీ సంఘం నాయకులు వేముల కృష్ణకర్ అంబేద్కర్ సంఘం గ్రామ అధ్యక్షులు అంబాలసుమన్ ఎర్ర ప్రకాష్ అంబాల సమ్మయ్య పృధ్వి శనిగరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు


# ఏఐతో విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పాలిట వరం

**-అదనపు కలెక్టర్ పి అమరేందర్ ఏఐ బోధన విద్యార్థుల వ్యక్తిగత అభ్యసన శైలిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది**

**- డీఈఓ రమేష్ కుమార్ 13 పాఠశాలల్లో అట్టహాసంగా ప్రారంభమైన ఏఐ తరగతులు నాగర్**







**కర్నూల్ మార్చి** 15(వుదయం ప్రతినిధి): ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) తో విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వరంగా మారనున్నదని నాగర్ కర్నూల్ జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి అమరేందర్ అన్నారు. శనివారం తాడూర్ మండలంలోని ఐతోల్ ఎంపీపీ ఎస్ పాఠశాలల్లో ఏఐతో విద్యా బోధన తరగతులను డిఇఓ రమేష్ కుమార్ తో కలిసి అదనపు కలెక్టర్ పి అమరేందర్ ప్రారంభించారు. విద్యార్థుల అభ్యాసన మరింత ఆకర్షణీయంగా, ఇంట్రాక్టివ్ గా నిర్వహించటానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెరుగ్గా సహకరిస్తుందన్నారు.దీంతో విద్యార్థుల స్థాయిని అంచనా వేస్తూ..అందుకు తగినట్లు అభ్యాస కృత్యాలు జనరేట్ చేయడంతో విద్యాభ్యాసం పట్ల పిల్లల్లో మరింత ఉత్సాహం పెంచేలా బోధన చేయవచ్చు అన్నారు. విద్యార్థుల కంప్యూటర్ ల్యాబ్ లోఅదనపు కలెక్టర్ ముచ్చటిస్తూ చిన్నారులకు ఉత్సాహమే ప్రేరణగా ఆధారిత విద్యాబోధనను ప్రారంభించారు. కనుక జిల్ పిల్లలందరూ నిరంతరంగా ప్రతిరోజు కంప్యూటర్ ల్యాబ్ ను వినియోగించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి అన్నారు. తాడూర్ మండలంలోని ప్రాథమిక పాఠశాల ఐతోలు, ప్రాథమిక పాఠశాల మేడిపూర్ పాఠశాలలో ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఏఐ ఆధారిత బోధన లో భాగంగా మండలం నుంచి ఒక ఉపాధ్యాయుని ఏఐ విద్యా బోధనలో శిక్షణకు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏఐ ఆధారిత విద్య బోధనలో ఉపాధ్యాయుల తీరును సంబంధిత ఎంఈఓ లు పర్యవేక్షిస్తూ కార్యక్రమాన్ని రోజువారీగా సమీక్షించాలని అదనపు కలెక్టర్ పి అమరేందర్ ఆదేశించారు. డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ... ఏఐ బోధన తరగతులు, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం, కృత్రిమ మేధ ద్వారా తరగతులు నిర్వహించడంతో విద్యార్థుల అభ్యసనంలో విద్యార్థుల విద్యా ప్రగతికి దోహదపడుతుందని డీఈఓ రమేష్ కుమార్ అన్నారు. విద్యార్థుల వ్యక్తిగత అభ్యాసన శైలిని మెరుగుపరచడంలో సహాయపడనుందని, విద్యార్థులకు తక్కువ సమయంలో ఎక్కువ నేర్చుకునే అవకాశం లభిస్తుందని డిఇఓ తెలిపారు. విద్యార్థుల బలహీనతలను గుర్తించి, వారి సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు టీచర్లు ప్రత్యేక శిక్షణ అందించాలని సూచించారు. ఏఐ టెక్నాలజీ సహాయంతో విద్యార్థులు నేర్చుకునే విధానాన్ని టీచర్లు విశ్లేషించి, వారికి తగిన మార్గదర్శకత ఇవ్వాలని కోరారు. విద్యార్థుల హాజరుశాతం కూడా పెరిగే అవకాశం ఉంటుందని, 2025-26 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరిక పెరిగే ఆస్కారం ఉంటుందని డిఇఓ ఈ సందర్భంగా తెలిపారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 13 ప్రాథమిక పాఠశాలలో పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఎంపిక చేసి ఏఐ తరగతులను నేడు అటహాసంగా ప్రారంభమైనట్లు డిఇఓ తెలిపారు. అంతకుముందు డిఇఓ రమేష్ కుమార్ మేడి పూర్ ప్రాథమిక పాఠశాలలో ఏఐ తరగతులను ప్రారంభించి విద్యార్థులకు ఏఐ సాంకేతిక పరిజ్ఞానంతో పాఠాలను బోధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్, తాడూరు మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ నర్సంపేట అయ్యప్ప స్వామి కి 25 వసంతాలు.

**జన్మదిన వేడుకలో పడిపూజ మహోత్సవం కరెన్సీ నోట్లతో అలంకరణ.**
**ఆలయ చైర్మన్ సింగర్ కొండ మధు శకర్ గుప్తా.**



నర్సంపేట మార్చి 15.( వుదయం ప్రతినిధి): నర్సంపేట లోని శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్త ఆధ్వర్యంలో నర్సంపేట శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ మూలవిరాట్టు పంచలోహ స్వామి విగ్రహానికి 25వ సంవత్సరపు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఆలయంలో జన్మదిన వేడుక సందర్భంగా ఏర్పాటుచేసిన పడిపూజ మహోత్సవంలో నిత్య అర్చకులు దేవిశ్ మిశ్రా, ఫ్రాన్స్, శివ, అంకిత్ గురుస్వాముల పూజా విధానంలో 18 కలశం లలో కుంకుమ పసుపు పూలు గంగా పూజలతో ఆలయ కమిటీ, స్థల దాతలు, దాతలు, కలశాలను శిరస్సుపై ధరించి స్వామి వారికి అభిషేకాలు చేయగా ఆవుపాలు నెయ్యి చక్కర లతో తయారుచేసిన కేకు కట్ చేయగా నర్సంపేట అయ్యప్ప స్వామి కి భక్తులందరు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. భక్తులకు అనేక వసతి సౌకర్యాలు నిమిత్తం ఆలయ నూతన నిర్మాణం యందు దాతలు పూర్తిస్థాయిలో వేసవి కాలాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, చింతల కమలాకర్ రెడ్డి, దొడ్డ రవీందర్ గుప్తా, శ్రీరామ్ ఈశ్వరయ్య, మాదారపు చంద్రశేఖర్, భూపతి లక్ష్మీనారాయణ గుప్తా, ఇరుకుల్ల వీరలింగం, దోమ కుంట్ల సదానందం స్వామి, పాలకుర్తి శ్రీనివాస్, వజినేపల్లి శ్రీనివాస్, వేంశెట్టి శ్రీనివాస్, డాక్టర్ మోహన్ రావు, విమల, శింగిరి కొండ ఆండాలమ్మ, గురుస్వాములు భక్తులు స్థలదాతలు, మహారాజా పోషకులు, రాజ పోషకులు, పోషకులు, అన్నదాతలు, దాతలు, ఆలయ కమిటీ బృందం, గుమస్తా దేశి రాము భక్తులు పాల్గొన్నారు.

# పేట యాదవ సంఘం నూతన కమిటీ ఎంపిక



నారాయణపేట టౌన్ మార్చ్ 15(వుదయం ప్రతినిధి): అఖిలభారత యాదవ మహాసభ నారాయణపేట పట్టణం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా గుడిసెల చిన్నయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శిగా కొండ చెన్న కేశవులు యాదవ్,ఉపాధ్యక్షులుగా టి మల్లప్ప యాదవ్, బి నర్సింలు యాదవ్, సాయిబన్న యాదవ్, కృష్ణ యాదవ్, కోశాధికారిగా వెంకటప్ప యాదవ్( అభినందన్ గార్డెన్స్),కార్యదర్శులుగా శేఖర్ యాదవ్, ఎర్రగొల్ల అంజి యాదవ్, రాట్నం శ్రీనివాస్ యాదవ్, శ్రీ హరి యాదవ్,మీడియా ఇన్చార్జ్ గా గుని అశోక్ యాదవ్,సహాయ కార్యదర్శులుగా మారెప్ప యాదవ్, టి తిప్పన్న యాదవ్, అంజప్ప యాదవ్, గుని రాములు యాదవ్ ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణపేట జిల్లా అధ్యక్షులు జి బాలప్ప యాదవ్, ప్రధాన కార్యదర్శి చెన్నప్ప యాదవ్, కోశాధికారి గోపాల్ యాదవ్, ఉపాధ్యక్షులు శశికాంత్ యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రఘువీర్ యాదవ్, నియోజకవర్గ ఇన్చార్జ్ ఉషన్న యాదవ్, రాష్ట్ర యువత ఉపాధ్యక్షులు తిరుపతి యాదవ్, యాదవ విద్యావంతుల వేదిక కార్యనిర్వాహక అధ్యక్షుడు నాగులు యాదవ్, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేష్ యాదవ్, నారాయణపేట మండల అధ్యక్షుడు చందు యాదవ్ లను ఎంపిక చేశారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి మార్చి 15(వుదయం ప్రతినిధి): జిల్లాలో ప్రజా సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం నుండి ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాలలో ప్రజావాణి ఈ కార్యక్రమం నిర్వహణ, సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు, మెనూ అమలు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, సిబ్బంది సమయ పాలన, భోజన ఏర్పాట్లు నాణ్యతలు తనిఖీ తదితర అంశాలపై అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసినందున యంత్రాంగం పరిపాలనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. పెండింగ్ ఫైల్స్ పరిష్కరించాలని సూచించారు. వచ్చే సోమవారం నుండి ఉదయం 10.30 గంటల నుండి అన్ని మండలాల్లో ప్రజావాణి నిర్వహించి ప్రజల సమస్యలపై దరకాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి సోమవారం ఎన్ని దరకాస్తులు వచ్చాయి, ఎన్ని పరిష్కారం అయ్యాయో జిల్లా అధికారులు, తహసీల్దార్లు నివేదిక ఇవ్వాలని సూచించారు. జిల్లా కేంద్రంలో అధికారులు, మండల కేంద్రంలో అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని, హాజరు నివేదిక అందచేయాలని ఆయన స్పష్టం చేశారు. సెలవులు కొరకు ముందస్తు తన అనుమతి తీసుకోవాలని, తదుపరి ప్రజావాణికి హాజరయ్యే సిబ్బంది వివరాలు ఇవ్వాలని, ముందస్తు లేకుండా గైర్హాజరు అయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రతి వారంలో కనీసం రెండు రోజులకు తగ్గకుండా మండలాలు, గ్రామాల్లో పర్యటించి సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు, మెనూ అమలు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, ఆసుపత్రుల్లో వైద్య సేవలు, సిబ్బంది సమయ పాలన, భోజన ఏర్పాట్లను తనిఖీ చేయాలని, తనిఖీ నివేదిక అందచేయాలని ఆదేశించారు. అధికారులు గ్రామస్థాయిలో ప్రజల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు వాగ్దానాలు అమలు చేయాలి సిపిఎం డిమాండ్.



సత్తుపల్లి, ఆర్ సి,మార్చి,15, (వుదయం ప్రతినిధి): సిపిఎం సత్తుపల్లి డివిజన్ కమిటీ సమావేశం స్థానిక రావి వీర వెంకయ్య భవన్లో జాజిరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మాదినేని రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని అన్నారు అదేవిధంగా కాంగ్రెస్ వరంగల్ లో రైతు డెకరేషన్ సందర్భంగా రైతులకు రెండు లక్షల్లో రుణమాఫీ రైతులకు పెట్టుబడి సాయం 15000 ఇస్తానని హామీ ఇచ్చారు 8 రకాల పంటలకు బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది ఇప్పటివరకు ఈ జిల్లాలో 50% రైతులకు రుణమాఫీ కాలేదు అలాగే రైతు భరోసా మూడు ఎకరాల్లోపు పూర్తిగా ఇప్పటికీ ఇవ్వని పరిస్థితి కనిపిస్తుంది ప్రభుత్వం తక్షణమే ఈ హామీలను నెరవేర్చాలని సిపిఎం పార్టీకి డిమాండ్ చేస్తుంది ధాన్యం బోనస్ సత్తుపల్లి నియోజకవర్గంలో సుమారు 20 కోట్లు రూపాయలు పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేసి రైతులు అందే విధంగా అధికారులు తన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు అదే విధంగా 6 గ్యారంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డ్స్ ఇవ్వటంలో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన వారి అందరికీ ఇవ్వాలని కోరారు, సాగర్ వారం బడి ఎత్తివేసి పంటలకు నీళ్లు ఇవ్వాలని అన్నారు ఈ నియోజకవర్గంలో మొక్కజొన్న ఎక్కువ సేద్యం చేసి ఉన్నారు ఇప్పటికే రైతులు మొక్కజొన్నను మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు చేసి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు అంతేకాకుండా స్థానిక సంస్థలు ఎన్నికలు జరగకపోవడం వల్ల గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు అధికారులతో గ్రామపంచాయతీలు నడపడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం నత్తనడక నడుస్తుందని వేసవిని దృష్టిలో ఉంచుకొని అధికారులు నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకొని మంచినీళ్ల సౌకర్యాన్ని గ్రామాల్లో కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, మోరంపూడి పాండురంగారావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విత్రలావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి, కొలికపోగు సర్వేశ్వరరావు, తల్లాడ మండల కార్యదర్శి, అయినాల రామలింగేశ్వరరావు, కల్లూరు మండల కార్యదర్శి, మాదాల వెంకటేశ్వరావు, వేంసూరు మండల కార్యదర్శి అర్వపల్లి జగన్మోహన్రావు, సత్తుపల్లి మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, రైతు సంఘం జిల్లా నాయకులు రావుల రాజబాబు, తన్నీరు కృష్ణార్జునరావ్, పాకలపాటి ఝాన్సీ, మిట్టపల్లి నాగమణి, మోహన్ రావు, పుల్లయ్య, మరియు డివిజన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్స్ గ్రేషియా చెక్ లను అందజేసిన జిల్లా ఎస్.పి



మెదక్, మార్చ్ 15 (వుదయం ప్రతినిధి): మెదక్ జిల్లా పోలీసు కార్యలయంలో డి సి ఆర్ బి లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూన్న చేనేశ్వరి కిమ్స్ హాస్పిటల్ లో 04-10-2024 రోజున ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చి మరణించారు. ఆమె భర్తకు 3,78,160/- రూపాయల విలువ గల పోలీసు భద్రత ఎక్స్ గ్రేషియా చెక్కు ను, వారి ఇద్దరు పిల్లలకు 4,00,000 రూపాయల విలువ గల భద్రత ఎక్స్ గ్రేషియా చెక్కు లను శనివారం జిల్లా ఎస్.పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఆమె భర్త కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారి కుటుంబ ప్రస్తుత స్థితిగతులను ఎస్పీ అడిగి తెలుసుకోవడంతో పాటు, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో అనురాధ, జూనియర్ అసిస్టెంట్ రమేశ్ పాల్గొన్నారు.

# అసెంబ్లీలో బాపన్ పల్లి గవినోళ్ళ శ్రీనివాస్ పేరు ప్రస్తావించిన సీఎం రేవంత్ రెడ్డి




నారాయణపేట టౌన్ మార్చ్ 15(వుదయం ప్రతినిధి): తెలంగాణ అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నారాయణ పేట్ నియోజకవర్గం బాప న్ పల్లి గ్రామానికి చెందిన మాజి సర్పంచ్, తెలంగాణ ఉద్యమకారుడు గవి నో ళ్ల శ్రీనివాస్ పేరు ప్రస్తావన చేశారు. గవినో ళ్ల శ్రీనివాస్ తెలంగాణ ప్రయోజనాలు కాపాడటానికి ఎప్పుడు ముందు ఉంటారన్నారు. తెలంగాణ నీటిని అక్రమంగా ఆంధ్ర సర్కార్ దోపిడీ చేస్తుంటే ఆనాడు కెసిఆర్ స్ఫూర్తి తో తెలంగాణ ఉద్యమం లో పాల్గొని మా నీళ్లు మాకు కావాలె మా నిధులు, మా నియామకలు మా ఆత్మ గౌరవం, మా స్వయం పాలన మాకు కావాలి అని గట్టిగ కోరిన వ్యక్తి గవిలోల శ్రీనివాస్ అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీ లో మాట్లాడటం చాలా సంతోషం అని నియోజకవర్గం ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకు పోవడన్ని చూసి ఉద్యమకారుడు గా, వ్యవసాయకుటుంబం కీ చెందిన వ్యక్తి గా అక్రమంగా నీటి తరలింపు ను అడ్డుకోవాలి అని జాతీయ హరిత ట్రిబ్యునల్ లో కేసు వేసి అట్టి అక్రమ ప్రాజెక్ట్ ను అడ్డుకోవడం జరిగిందన్నారు. ఆ ప్రాజెక్ట్ పూర్తి అయితే ప్రస్తుతం పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్ట్ కు నీళ్లు రావు, అదే విధంగా కాల్వకుర్తి, డిండి ప్రాజెక్ట్ లు ఎండి పోతాయి మిషన్ భ గీర థ ద్వారా వచ్చే ఇంటింటికి మంచి నీరు కూడా రావు అనే ఆలోచన తోనే అట్టి ప్రాజెక్ట్ ను స్టే తెచ్చి అడ్డుకోవడం జరిగింది కాబట్టి ఈరోజు అసెంబ్లీ లో తెలంగాణ ముఖ్య మంత్రి నోటి నుండి శ్రీనివాస్ పేరు ప్రస్తావన చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రైతులు, గవి నోళ్ల శ్రీనివాస్ సర్పంచ్ గా సొంత గ్రామం కీ ఎంతో సేవ సేవ చేశారు. గ్రామం లో దాదాపు 30 ట్రాన్స్ఫర్మర్ లు, ఒక సబ్ స్టేషన్ పెట్టించి గ్రామం లోని ప్రతి రైతు పొలానికి విద్యుత్ సదుపాయం కల్పించి గ్రామం లో ఎన్నో అభివృద్ధి పనులు చేసినట్టు శ్రీనివాసులు పేర్కొన్నారు. స్కూల్స్, రోడ్లు మంచి నీటి ట్యాంక్ లు హై మాస్ట్ లైట్ లు ఎన్నో అభివృద్ధి పనులు,గుళ్లు, గోపరాలు, గ్రామ ముఖ ద్వారం, పంచాయతీ కార్యాలయం అంగన్వాడీ బిల్డింగ్ తోపాటు గ్రామ అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. వాస్తవం కీ అసెంబ్లీ నిబంధనలు, రూల్స్ ప్రకారం సభ లో లేని వ్యక్తి గురించి ఏదైనా ప్రస్తవన తీసుకురావాలంటే సభ్యులు ముందస్తు గా స్పీకర్ అనుమతి తీసుకోవాలి. కాని రాష్ట్ర నికి సంబందించిన అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం, అదే విధంగా కృష్ణా జలాలు అంటే గవినోల శ్రీనివాస్ పోరాటం, పేరు లేకుండా నడవదు అనే రితి లో ఆయన పోరాటం ఉంది కాబ్బట్టి ఈరోజు సిఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో మాట్లాడటం జరిగింది అని నియోజకవర్గ ప్రజలు చర్చించుకున్నట్లు గవినోల శ్రీనివాస్ తెలిపారు.

# అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్.!

- టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ
- హనుమకొండలో రెండు జిల్లాల కార్యవర్గ సమావేశం





హనుమకొండ, మార్చి 15(వుదయం జిల్లా ప్రతినిధి) : రాష్ట్రంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కోసం పోరాడుతామని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఉద్ఘాటించారు. శనివారం హనుమకొండ బాల సముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో హనుమకొండ, వరంగల్ జిల్లాల టీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. హనుమకొండ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విరాహత్ అలీ మాట్లాడుతూ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ ల విషయములో కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. డెస్క్ జర్నలిస్టులతో సహా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ అందే విదంగా టీయూడబ్ల్యూజే కృషి చేస్తుందని అన్నారు. నేడు అక్రిడిటేషన్ లు అంగట్లో సరుకుగా మారాయని, గత ప్రభుత్వ హయాంలో ఇష్టానుసారముగా అక్రిడిటేషన్ నిబంధనలు పెట్టి చిన్న పత్రికలను ఏబీసీడీలుగా వర్గీకరించారని, బాషా ప్రాతిపదిక నిబంధనతో ఉర్దూ పత్రికలకు అన్యాయం చేస్తే కోర్టుకు వెళ్లి ఆ నిబంధనలను తొలగించామని అన్నారు. అలాగే జర్నలిస్టులకు ఆరోగ్య పథకం కావాలని, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని టీయూడబ్ల్యూజే పోరాడుతున్న దని, ఇటీవలే ఆర్థిక శాఖ, ఆరోగ్య శాఖ మంత్రులను కలిసి విన్నవించడం జరిగిందని, ప్రభుత్వ ఉద్యోగులతో సంబంధం లేకుండా ప్రత్యేకంగా జేహెచ్ఎస్ ప్రారంభించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించారని అన్నారు. ఇప్పటికే ప్రెస్ అకాడమీ ద్వారా మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు లక్ష రూపాయలతో పాటు జర్నలిస్టు భార్యకు ఐదేళ్ల పాటు నెలకు రూ. 3వేల పెన్షన్ అందించడం జరుగుతున్నదని, జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణ కోసం టీయూడబ్ల్యూజే కృషి చేస్తూనే వాటి కుటుంబాలను ఆదుకునేందుకు టీయూడబ్ల్యూజే కృషి చేస్తున్నదన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా జర్నలిస్టుల సంక్షేమం కోసం పోరాడే సంఘం టీయూడబ్ల్యూజే మాత్రమే నని, ఏ ప్రభుత్వానికి భజన చేయలేదు కనుకనే డెబ్బై ఏండ్లు గా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్రంలో మొనగాడు సంఘంగా జర్నలిస్టుల గుండెల్లో నిలిందని అన్నారు. డెస్క్ జర్నలిస్టులతో సహా జర్నలిస్టుల అక్రిడిటేషన్ లపై ఇతరులు చేస్తున్న గ్లోబెల్ ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంనారాయణ మాట్లాడుతూ జిల్లాల్లో నిర్మాణ పరంగా టీయూడబ్ల్యూజే ను పటిష్ఠం చేయాలని సూచించారు. హైదరాబాద్ తరువాత వరంగల్, హనుమకొండ జిల్లా కేంద్రాలు కీలకమైనవి అని, నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతూ సంఘం ప్రతిష్టను పెంచాలని సూచించారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏదైనా జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ లు అర్హులైన వారందరికీ అందేలా పోరాడాలన్నారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపల్లి మధు,సీనియర్ నాయకులు దాసరి క్రిష్ణా రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎం. రాంచందర్, హనుమకొండ, వరంగల్ జిల్లా కార్యదర్శులు తోట సుధాకర్, మట్టా దుర్గా ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, పి. వేణు మాధవ్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం. రజనీకాంత్,గుంటి విద్యాసాగర్, రెండు జిల్లాల ఆఫీసు బేరర్లు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# వినియోగదారుల హక్కులకు భంగం వాటిల్లకూడదు




జయశంకర్ భూపాలపల్లి మార్చి 15(వుదయం ప్రతినిధి): సమాజంలోని ప్రతి వ్యక్తి వినియోగదారుడే అని, అయినప్పటికీ వినియోగదారుల హక్కుల గురించి, విధుల గురించి చాల మందికి అవగాహన లేదని డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ అన్నారు కొడవటంచ దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన న్యాయసేవాధికార సంస్థ స్టాల్ ను శనివారం ఆమె సందర్శించారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సందేశాన్ని ఇచ్చారు. నిత్య జీవితంలో అందరం చిన్నదో పెద్దదో, ఏదో ఒక వస్తువు కొంటునే ఉంటామని అన్నారు. అవగాహన రాహిత్యం వలన ఇటు వినియోగదారులకు అటు ఆర్థిక వ్యవస్థకి నష్టం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు రమేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# జగదీశ్వర్ రెడ్డి పై సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని డిమాండ్



న్యూస్ కొండపాక న్యూస మార్చ్ 15 (వుదయంప్రతినిధి): మాజీ మంత్రి, బిఆర్ఎస్ ముఖ్య నాయకుడు జగదీశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపినందుకు కక్షపూరిత ధోరణిలో అకారణంగా సస్పెన్షన్ వేటు వేశారని, ప్రజాస్వామ్య రాజ్యంలో వాక్ స్వాతంత్రం అందరికీ ఉంది అనేది కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోయింది అన్నారు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అంబటి బాలచందర్ గౌడ్. శనివారం రోజు కొండపాక లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేయడమే జగదీశ్వర్ రెడ్డి చేసిన తప్పా అంటూ ప్రశ్నించారు, అన్యాయాలను ఎత్తి చూపుతూ, తప్పులను సరిదిద్దుకోమని చెప్పడం కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో నేరం అన్నట్టు చూస్తున్నారన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, కక్షపూరిత రాజకీయాలు ఎప్పుడు పనిచేయవని గమనించాలని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. అనంతరం రైతుబంధు సమితి మాజీ జిల్లా కార్యదర్శి దొమ్మాట మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన పంటలు కళ్ళముందే ఎండిపోతున్న బాధలను ప్రత్యక్షంగా చూసిన జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడబోతుంటే నోరునొక్కినట్లు చేయడం సరైంది కాదన్నారు, సభ నియమాలకు విరుద్ధంగా ఏక పక్ష నిర్ణయాలు తీసుకోవడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు దోమల దుర్గప్రసాద్, కొండపాక పాక్స్ డైరెక్టర్ కశరబోయిన కృష్ణ మూర్తి, తిమ్మారెడ్డిపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కశి రెడ్డి మహిపాల్ రెడ్డి, పసుల కుమార్, ముద్దాపురం బిక్షపతి, చెన్న రమేష్ , బుద్ధి ప్రశాంత్ , ముడిగ రాజు, లింగంపల్లి కిషన్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే : జిల్లా కలెక్టర్



మెదక్ మార్చ్ 15 (వుదయం ప్రతినిధి) : మెదక్ పట్టణంలో గిరిజన మినీ గురుకులాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మినీ గురుకులాన్ని సందర్శించి, వాటిల్లోని పరిశుభ్రతా చర్యలు, పారిశుధ్య నిర్వహణ, విద్యార్థుల శ్రేయస్సు, బోధనా సామర్థ్యాలు, ఆహార భద్రత, తదితరాల వంటి వాటిని పరిశీలించి, మెనూ ప్రకారం ఆహారం అందించాలని తెలిపారు. తరగతి గదులలో విద్యార్థులతో మమేకమై వారి విద్యా ప్రతిభను పరీక్షించి, పలు సూచనలు చేశారు. విద్యార్థులు ఆరోగ్యముపట్ల మానసికంగా దృడంగా ఉన్నప్పుడు విద్య పట్ల ఆసక్తి చూపుతారని ఆ దిశగా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎం పి పి ఎస్ కి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ బోధన



మెదక్, మార్చ్ 15 (వుదయం ప్రతినిధి) : నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్) లో శనివారం రోజున ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బోధన విధానాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాగరిక ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా సాంకేతిక పరిజ్ఞానంతో పోటీపడేలా, సి, గ్రేడ్ విద్యార్థులలో ఉన్న సామర్థ్యాలు బయటపడేలా, విద్యార్థుల హాజరు పెంచేలా, వినూతన విద్య లో భాగంగా నూతన విద్య విధానాన్ని జిల్లాలోని, 17 పాఠశాలలో భాగంగా నిజాంపేట మండలం పరిధిలో నస్కల్ ప్రాథమిక పాఠశాలలు ఎంపిక కావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తామన్నారు. యొక్క ఎంపిక కార్యక్రమానికి కృషిచేసిన జిల్లా విద్యాధికారి రాధా కిషన్, మండల ఎంఈఓ యాదగిరి, ప్రధానోపాధ్యాయులు సత్యం కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిపిసి చైర్మన్ హేమలత ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఎల్లం, మన్మథ, జాకియా, రాజశేఖర్, రాజయ్య, తల్లిదండ్రులు పున్నమ్మ, అపర్ణ, సావిత్రి, సుమలత, నగేష్ యాదవ్, మహేష్ చారి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.





# బిజినెస్






## కలిసొచ్చిన అదృష్టం

### రూ. 10 వేల సిప్‌తో చేతికి రూ.2 కోట్లు!

ఇది లార్జ్, మిడ్-క్యాప్ ఈక్విటీ ఫండ్ల వర్గంలోకి వస్తుంది. ఈ స్కిమ్‌ను మార్చి 11, 2005న ప్రారంభించారు. ఇది బాటమ్-అప్ స్టాక్ పెట్టుబడి వ్యూహాన్ని ఉపయోగిస్తుంది. ఈ ఫండ్ భవిష్యత్తులో సంపన్నులు అయ్యే అవకాశం ఉన్న మిడ్‌క్యాప్ కంపెనీల షేర్లలో పెట్టుబడి పెడుతుంది.. మీరు లక్షాధికారి కావాలనుకుంటున్నారా? అలా అయితే, ఈ వార్త మీ కోసమే. చాలా మంది నేరుగా స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడానికి బదులుగా మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెడుతున్నారు. మ్యూచువల్ ఫండ్లలో SIP ల ద్వారా లక్షాధికారిగా మారడం సాధ్యమే. కానీ దానికి క్రమశిక్షణ, ఓర్పు, సరైన వ్యూహం అవసరం. అలాంటి ఒక నిధి కెనరా రోబెకో ఎమర్జింగ్ ఈక్విటీస్ ఫండ్. ఈ పథకం వల్ల కేవలం రూ.10 వేల SIP పెట్టుబడిదారులు మాత్రమే లక్షాధికారులు అయ్యారు. కెనరా రోబెకో ఎమర్జింగ్ ఈక్విటీ ఫండ్ 20 సంవత్సరాలలో నెలకు కేవలం రూ.10,000 SIP ని రూ.1.9 కోట్లుగా మార్చింది. ఆ పెట్టుబడిదారుడు ఈ పథకంలో నెలకు రూ.10,000 చొప్పున 10 సంవత్సరాలు పెట్టుబడి పెట్టి ఉంటే నేడు డబ్బు విలువ రూ.28.47 లక్షలు అయ్యేది. ఇది లార్జ్, మిడ్-క్యాప్ ఈక్విటీ ఫండ్ల వర్గంలోకి వస్తుంది. ఈ స్కిమ్‌ను మార్చి 11, 2005న ప్రారంభించారు. ఇది బాటమ్-అప్ స్టాక్ పెట్టుబడి వ్యూహాన్ని ఉపయోగిస్తుంది. ఈ ఫండ్ భవిష్యత్తులో సంపన్నులు అయ్యే అవకాశం ఉన్న మిడ్‌క్యాప్ కంపెనీల షేర్లలో పెట్టుబడి పెడుతుంది. ఈ మ్యూచువల్ ఫండ్ పథకంలో ఐసిఐసిఐ బ్యాంక్, ఇండియన్ హోటల్స్, భారత్ ఎలక్ట్రానిక్స్ వంటి ప్రధాన కంపెనీల షేర్లు ఉన్నాయి. ఇదే సమయంలో నెలకు రూ.10 వేల చొప్పున సిప్ చేసిన వారికి ఇన్నేళ్లలో చేతికి రూ. 2 కోట్ల వరకు రావడం విశేషం. చాలా వరకు సిప్ పెట్టుబడుల కోసమే జనం ఆసక్తి చూపిస్తుంటారు. ఇక 2025, జనవరి 31 వరకు ఈ లార్జ్ అండ్ మిడ్ క్యాప్ ఫండ్ ఈక్విటీల్లో 98.30 శాతం పెట్టుబడులు పెట్టగా.. 1.70 శాతం ఇతర ఆస్తుల్లో పెట్టుబడులు పెడుతుంది. మార్కెట్ క్యాపిటలైజేషన్ అలోకేషన్ విషయానికి వస్తే.. ఈ ఫండ్ లార్జ్ క్యాప్ స్టాక్స్‌లో 46.84 శాతం, మిడ్ క్యాప్ స్టాక్స్‌లో 35.32 శాతం, ఇతర అసెట్స్‌లో 1.70 శాతం, స్మాల్ క్యాప్ స్టాక్స్‌లో 16.15 శాతంగా వాటా ఉంది.

## బంగారం ధర ఇంత పెరిగిందా..?



బంగారం ఒక ప్రధాన పెట్టుబడిగా ఉపయోగపడుతుంది. వివాహాలు, పండుగలలో అపారమైన ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. ఆర్థిక పరిస్థితులు, భౌగోళిక రాజకీయ సంఘటనలు, డిమాండ్, సరఫరా వంటి అనేక కారణాల వల్ల ఈ ధరలు మారుతూ ఉంటాయి. బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత బంగారం ధరలు అందనంత ఎత్తుకు చేరుకుంటున్నాయి. మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. పెళ్లిళ్లు ఇతర శుభకార్యాలలో బంగారం షాపులన్నీ మహిళలతో కిటకిటలాడుతాయి. తాజాగా మార్చి 14న బంగారం ధరలు భారీగా పెరిగాయి. వెండి కూడా అదే బాటలో వెళుతోంది. ఈ ధరలు రాత్రి 9 గంటల సమయానికి నమోదైనవి మాత్రమే. దేశీయంగా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై ఏకంగా 11,00 వరకు పెరుగగా, అదే 24 క్యారెట్లపై రూ.1200 వరకు ఎగబాకింది. ప్రస్తుతం 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.82,300 ఉండగా, అదే 24 క్యారెట్ల ధర రూ.89,780 వద్ద కొనసాగుతోంది. అంటే రూ.90 వేల చేరువలో ఉంది. రానున్న రోజుట్లో లక్ష రూపాయలు దాటినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం వెండి ధర కిలోపై ఏకంగా రూ.2000 వరకు పెరిగింది. ప్రస్తుతం కేజీ సిల్వర్ ధర రూ.1,03,000 ఉండగా, చెన్నై, హైదరాబాద్, కేరళ రాష్ట్రాల్లో రూ.1,12,000 వరకు ఉంది. ఆర్థిక అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోళ్లు పెరగడం ఈ ర్యాలీకి కారణమయ్యాయి. అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం, యూరోపియన్ దిగుమతులపై 200% సుంకాలు విధించాలనే ట్రంప్ నిర్ణయం కారణం కావచ్చు. గత సంవత్సరం కాలంగా ప్రపంచ ఆర్థిక అస్థిరత, కేంద్ర బ్యాంకులు డాలర్ ఆధారిత నిల్వల నుండి దూరంగా ఉండటం వలన బంగారం డిమాండ్ పెరిగింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మధ్య పాశ్చాత్య దేశాలు రష్యాపై ఆంక్షలు విధించడంతో కేంద్ర బ్యాంకులు తమ బంగారం నిల్వలను పెంచుకున్నాయి. 2024 లో పోలాండ్, టర్కియే, భారతదేశం అతిపెద్ద కొనుగోలుదారులు. దేశీయంగా, అంతర్జాతీయంగా వివిధ కారణాల వల్ల బంగారం, వెండి ధరలు నిరంతరం హెచ్చుతగ్గులకు లోనవుతాయి. ప్రపంచవ్యాప్త డిమాండ్, కరెన్సీ మార్పిడి రేట్లు, వడ్డీ రేట్లు, ప్రభుత్వ విధానాలు, ప్రపంచ సంఘటనలు వంటి అంశాలు వాటి విలువను గణనీయంగా ప్రభావితం చేస్తాయి. బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి అంతర్జాతీయ ప్రామాణీకరణ సంస్థలు హాల్ మార్కులను ఇస్తాయి. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999 అని, 23 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 958 అని, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 916 అని, 21 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 875 అని, 18 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 750 అని రాసి ఉంటుంది. చాలా వరకు బంగారం 22 క్యారెట్లలో అమ్ముడవుతుండగా, కొంతమంది 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తారు. క్యారెట్ 24 మించకూడదు. అలాగే క్యారెట్ ఎంత ఎక్కువగా ఉంటే బంగారం అంత స్వచ్ఛంగా ఉంటుంది.

## మెట్రో నిర్వహణలోకి రైల్ వికాస్ నిగమ్..!



ప్రభుత్వ రంగంలోని రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌విఎన్‌ఎల్) మెట్రో నిర్వహణ రంగంలోకి ప్రవేశించడానికి కసరత్తు చేస్తోంది. అంతర్జాతీయ భాగస్వాములతో జట్టు కట్టడం ద్వారా మెట్రో కార్యకలాపాలు, నిర్వహణ వ్యాపా రాన్ని చేపట్టాలని యోచిస్తోన్నట్లు ఆర్‌విఎన్‌ఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సిఎండి) ప్రదీప్ గౌర్ తెలిపారు. బెంగుళూరు మెట్రో ఆపరేషన్స్ అండ్ మెయింటనెన్స్ (ఒఅండ్‌ఎం) కాంట్రాక్టులను చేపట్టేందుకు జర్మనీకి చెందిన డ్యుయిష్ బాన్ (డిబి)తో చర్చలు జరుపుతున్నామని గౌర్ ఇటికి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. భారత్‌లో మెట్రో ప్రాజెక్టుల కోసం ఒఅండ్‌ఎం చేపట్టేందుకు డిబి తమ కంపెనీని సంప్రదించిందన్నారు. బెంగళూరు మెట్రో కోసం ఈ భాగస్వామ్యాన్ని అంచనా వేస్తున్నామని చెప్పారు. అదే విధంగా చెన్నరు మెట్రో ప్రాజెక్టు కోసం ఒఅండ్‌ఎం హక్కులను పొందేందుకు ఆసక్తి చూపుతున్నామన్నారు. ఢిల్లీ-మీరట్ ప్రాంతీయ ర్యాపిడ్ రైల్ ప్రాజెక్ట్ కోసం జర్మన్ కంపెనీ ఇప్పటికే 12 సంవత్సరాల ఒఅండ్‌ఎం కాంట్రాక్టును కలిగి ఉందన్నారు. "మేము ఇప్పటికే ఢిల్లీలో నమోభారత్ కారిడార్‌ను నిర్వహిస్తున్నాము. దేశంలో మరిన్ని ఒఅండ్‌ఎం ప్రాజెక్ట్‌లు లేదా భాగస్వామ్యాల కోసం చర్చలు జరుపుతున్నాము. మెట్రో రైలు మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులలో ఆర్‌విఎన్‌ఎల్ పాల్గొంటుంది." అని గౌర్ తెలిపారు. చెన్నరు, ఇండోర్, అహ్మదాబాద్,

సూరత్, నాగ్‌పూర్, పుణెలలో మెట్రో ప్రాజెక్టులను చేపట్టనున్నామన్నారు. బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, యుఎఇ, టర్కీ, పెరూ దేశాల్లోనూ తమ కార్యకలాపాలను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తమ మొత్తం రూ.1 లక్ష కోట్ల ఆర్డర్ బుక్‌లో విదేశీ పోర్టుపోలియో వ్యాపారం 5 శాతం వాటాను కలిగి ఉందన్నారు. వీటిని మొత్తం ఆర్డర్‌లో 50 శాతానికి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తాము రైల్వేయేతర ప్రాజెక్టలలో ట్రాన్స్‌మిషన్ లైన్లు, సోలార్ ప్రాజెక్ట్‌లు, జాతీయ రహదారులను కూడా కలిగి ఉన్నామన్నారు.

## వచ్చే ఆర్థిక సంవత్సరం ఐటీలో

### 1.5 లక్షల ఫ్రెషర్ల నియామకాలు!

ఐటీ రంగంలో మళ్లీ ఉద్యోగావకాశాలం పెరగనున్నాయని, సాఫ్ట్‌వేర్ కంపెనీలు ప్రాంగణ నియామకాల జోరు పెంచే అవకాశాలు కన్పిస్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఫ్రెషర్ల నియామకాలు 1.5 లక్షల స్థాయిని దాటవచ్చని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)తో పోలిస్తే దాదాపు రెట్టింపు కావచ్చన్న అంచనాలున్నాయి. ఈ నెలాఖరుతో ముగియనున్న 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఐటీ కంపెనీల ఫ్రెషర్ల హైరింగ్ 85,000-95,000కు పరిమితం కావచ్చని రిక్రూట్‌మెంట్ సేవల సంస్థ టీమ్‌లీజ్ భావిస్తోంది. నవాళ్ల సంద్రంలో ఐటీ: ప్రస్తుతం




దేశీయ ఐటీ రంగం పలు సవాళ్లు ఎదుర్కోంటోంది. ఒకవైపు సాంకేతిక పరివర్తనం.. మరోవైపు ప్రధాన ఆదాయ వనరైన ఉత్తర అమెరికా మార్కెట్లో ఐటీ వ్యయాలు తగ్గడం. ఈ రెండు కారణాల వల్ల కంపెనీలు గత ఏడాదిలో ముందు జాగ్రత్త ధోరణితో వ్యవహరించాయి. వ్యయ నియంత్రణ సాకుతో ఉద్యోగాల్లో కోతలు పెట్టాయి.

ప్రాంగణ నియామకాలూ పరిమిత స్థాయిలోనే జరిగాయి. ఐటీ రంగంలో ఇప్పుడిప్పుడే హైరింగ్ మళ్లీ పెరుగుతోందని, కంపెనీలు ముఖ్యంగా ఫ్రెషర్లతో పాటు ప్రత్యేక నిపుణుల నియామకాలపై దృష్టిసారించాయని రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలంటున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ పరివర్తన నిపుణులకు డిమాండ్ పెరిగిందని టీమ్‌లీజ్ డిజిటల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నీతి శర్మ తెలిపారు. మళ్లీ మాంద్యం భయాలు: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల వడ్డనతో అంతర్జాతీయంగా వాణిజ్య అనిశ్చితి పెరిగింది. యూఎస్ మళ్లీ మాంద్యంలోకి జారుకోవచ్చన్న ఆందోళనలూ వ్యక్తమవుతున్నాయి. అమెరికాలో ఆర్థిక మాంద్యం మన ఐటీ రంగానికి ప్రతికూల పరిణామమే. కాస్త మెరుగువుతూ వస్తున్న నియమాకాల సెంటిమెంట్‌ను మళ్లీ దెబ్బతీయవచ్చని కొందరు భావిస్తున్నారు. జెనరేటివ్ ఏఐతో వచ్చిన సాంకేతిక పరివర్తన కారణంగా ఐటీ రంగంలో ప్రత్యేక నైపుణ్యం కలిగిన వారికి భారీగా డిమాండ్ నెలకొందని ఇండస్ట్రీ వర్గాలంటున్నాయి. ఏఐ, మెషీన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, క్లౌడ్ సెక్యూరిటీ, క్లౌడ్ ఆర్కిటెక్ట్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా అనలిటిక్స్ నిపుణులకు ఆకర్షణీయ పారితోషికం ఆఫర్ చేసేందుకు కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని రిక్రూటింగ్ ఏజెన్సీలంటున్నాయి. ఫ్రెషర్లు కోడింగ్‌తో పాటు ఆధునిక టెక్నాలజీల్లోనూ ప్రావీణ్యం సాధించగలిగితే భారీ వేతనంతో కూడిన ఉద్యోగం దక్కించుకోవచ్చని వారంటున్నారు.

## బీమా రంగంలోకి పతంజలి

ప్రముఖ కార్పొరేట్, యోగా గురు రామ్‌దేవ్ బాబా తన వ్యా పార సామ్రాజ్యాన్ని మరింత విస్తరించా రు. తాజాగా మాగ్మా జనరల్ ఇన్సూరె న్స్‌లో పతంజలి అయుర్వేద్ మెజారిటీ వాటాను కొనుగోలు చేసింది. దీంతో రామ్‌దేవ్ బాబా బీమా వ్యాపారంలోకి ప్రవేశించినట్లయ్యింది. మగ్మా జనరల్ ఇన్సూరెన్స్ కొనుగోలు తర్వాత ఆ సంస్థలో పతంజలి ప్రధాన ప్రమోటర్‌గా మారనుంది. మాగ్మా జనరల్ ఇన్సూరెన్స్‌లో తమ వాటాను విక్రయించే ప్రధాన విక్రేతలలో సెనోటి ప్రాపర్టీస్, సెలికా డెవలపర్స్, జాగ్వార్ అడ్వైజరీ సర్వీసెస్, కేకి మిస్త్రీ, అతుల్ డిపి ఫ్యామిలీ ట్రస్ట్, షాహి స్టెర్లింగ్ ఎక్స్‌పోర్ట్స్, షాహి స్టెర్లింగ్ ఎక్స్‌పోర్ట్స్ వంటి కంపెనీలు ఉన్నాయి. మాగ్మా జనరల్ ఇన్సూరెన్స్‌లో అధర్ పూనావాలాకు చెందిన సెనోటి ప్రాపర్టీస్ ఏకంగా 74.5 శాతం వాటాను కలిగి ఉంది. అది ఇప్పుడు పతంజలి గ్రూపునకు బదిలీ కానుంది. అయితే ఎంత మొత్తానికి కొనుగోలు ఒప్పందం జరిగిందనే విషయాన్ని ఆయా సంస్థలు వెల్లడించకపోవడం గమనార్హం. నూతన యాజమాన్యం పతంజలి అయుర్వేద్, డిఎస్ గ్రూప్ ఆధ్వర్యంలో ఈ బీమా కంపెనీ మరింత బలోపేతం కావాలని కోరుకుంటున్నానని అదార్ పూనవల్లా పేర్కొన్నారు. తమ సంస్థలో 18,000 మంది ఏజెంట్లు, 2,000 కార్పొరేట్లు, ఫైనాన్సియల్ రంగంలో 80 సంస్థలతో కార్యకలాపాలను కలిగి ఉందన్నారు. గడిచిన ఐదేండ్లలో సగటున 26 శాతం వృద్ధిని సాధించామన్నారు.





## ఎస్‌బిఐ వడ్డీ రేట్లు తగ్గొచ్చు

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తదుపరి ద్రవ్య పరపతి విధాన సమీక్షల్లో వడ్డీ రేట్లను తగ్గించొచ్చని ఎస్‌బిఐ రీసెర్చ్ ఎకోరాప్ తాజా రిపోర్ట్‌లో అంచనా వేసింది. ఈ ఏడాది ఏప్రిల్, జూన్, అక్టోబర్ నెలల్లో జరిగే విధాన సమీక్షల్లో రెపోరేటును 25 బేసిస్ పాయింట్ల చొప్పున మొత్తం 75 బేసిస్ పాయింట్లు తగ్గించే అవకాశాలున్నాయని విశ్లేషించింది. దాదాపు ఐదేళ్ల తర్వాత ఇటీవల ఆర్‌బిఐ నూతన గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన సంజరు మల్హోత్రా ఆర్బీఐ గవర్నర్ ఫిబ్రవరి సమీక్షలో వడ్డీ రేట్లను పావు శాతం తగ్గించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వచ్చే ఏప్రిల్, జూన్ ద్రవ్యసమీక్షల్లోనూ వడ్డీరేట్లు 25 బేసిస్ పాయింట్ల చొప్పున తగ్గవచ్చని, ఆగస్టులో విరామం ఇచ్చి అక్టోబర్ సమీక్షలో మళ్లీ 25 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చని ఎస్‌బిఐ రిసెర్చ్ అంచనా వేసింది.

# జాతీయం – అంతర్జాతీయం

## రాజ్యాంగ సమాఖ్యకు డీలిమిటేషన్ విరుద్ధం



న్యూఢిల్లీ: రాజ్యాంగ సమాఖ్య సూత్రాలకు విరుద్ధంగా డీలిమిటేషన్ ప్రక్రియకు కేంద్ర ప్రభుత్వం పూనుకుందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. తమిళనాడు ఐటీ మంత్రి పళనివేల్ తియాగ రాజన్, డీఎంకే ఎంపీ తమిజాచి తంగపాండియన్‌లు శుక్రవారం కేరళలోని తిరువనంతపురంలో సీఎం విజయన్‌ను, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి ఎమ్వీ గోవిందన్‌లను వేర్వేరుగా కలిశారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం చేసే డీలిమిటేషన్ ప్రక్రియకు వ్యతిరేకంగా ఈ నెల 22న చెన్నైలో నిర్వహించనున్న సమావేశానికి వారిని ఆహ్వానించారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆహ్వానపత్రాన్ని వారికి అందజేశారు. తమిళనాడు ప్రభుత్వం చేస్తున్న ఉద్యమానికి పినరయి విజయన్ సంఘీభావం ప్రకటించారు. ఏకపక్షంగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఏ చర్యనైనా ప్రతిఘటించేందుకు, బీజేపీయేతర పాలిత రాష్ట్రాలను ఉమ్మడి వేదికపై ఏకం చేసేందుకు తమిళనాడు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను పినరయి విజయన్ అభినందించారు. ప్రజాస్వామ్యం, సమాఖ్యవాద విలువలను గాలికి వదిలేసి, లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష ప్రయత్నాన్ని ప్రతిఘటించేందుకు ప్రభావిత రాష్ట్రాలు కలిసి వస్తున్నాయని పినరయి విజయన్ తెలిపారు. ఈ అంశంపై ఏకాభిప్రాయంతో నిర్ణయం తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉండాలన్నారు. ఏ రాష్ట్రంలోనూ ప్రస్తుతం ఉన్న దామాషా సీట్ల వాటాను తగ్గించకుండానే డీలిమిటేషన్ చేయాలని డిమాండ్ చేశారు. జనాభా నియంత్రణ చర్యలను సమర్థవంతంగా అమలు చేసిన రాష్ట్రాలను శిక్షించకూడదన్నారు. స్వాతంత్ర్యం తరువాత కేంద్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన విధానాలకు అనుగుణంగా జనాభాను తగ్గించుకున్న రాష్ట్రాలకు పార్లమెంటులో దామాషా ప్రాతినిధ్యాన్ని తగ్గించడం అన్యాయమన్నారు. ఈ చర్య వీటన్నింటిలోనూ విఫలమైన రాష్ట్రాలకు బహుమతులు ఇచ్చినట్టే అవుతుందని వెల్లడించారు. దక్షిణాది రాష్ట్రాలకు అదనపు నియోజకవర్గాలు లభిస్తాయనే కేంద్ర ప్రభుత్వ వాదనలను పూర్తిగా అంగీకరించలేమన్నారు. దక్షిణ భారత రాష్ట్రాల ఆందోళనలను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉండాలని సూచించారు.

## కేంద్రానికి వ్యతిరేకంగా 21న ఆశావర్కర్ల ఆందోళనలు

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ నెల 21న దేశవ్యాప్త ఆందోళనలకు ఆశావర్కర్స్ అండ్ ఫెసిలిటేటర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఏడబ్ల్యూఎఫ్ఎఫ్ఐ) పిలుపునిచ్చింది.

ఈ మేరకు ఫెడరేషన్ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీపీ ప్రేమ, మధుమిత బందోపాధ్యాయ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఆశా వర్కర్స్‌ను క్రమబద్ధీకరించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేయనున్నట్టు వారు పేర్కొన్నారు. ఎన్‌హెచ్‌ఎంకు బడ్జెట్ కేటాయింపులు పెంచాలని, వివిధ రాష్ట్రాలకు పెండింగ్‌లో ఉన్న కేంద్ర వాటా నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రాష్ట్రాల్లో ఒకేలా పని పరిస్థితులు ఉండేలా చూడాలని కోరారు. పార్లమెంట్‌లో కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా ఆశావర్కర్ల వేతనాల పెంపుపై స్పష్టమైన హామీ ఇవ్వలేదని పేర్కొన్నారు. ఆశా కార్యక్రమం అమల్లోకి వచ్చి 20 ఏండ్లు పూర్తవుతుందని, దాన్ని కూడా ఆయన ప్రస్తావించలేదన్నారు. కార్మికుల పని పరిస్థితులు, కనీస వేతనాలు, పెన్షన్ గురించి మంత్రి ఏమీ మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. 45, 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల మేరకు ఆశా కార్మికులతో సహా వర్కర్లను వాలంటీర్ల స్థానంలో కార్మికులుగా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాట్యుటీ వంటి ఇతర సామాజిక భద్రతా ప్రయోజనాలను అందించాలన్నారు. ఈ నెల 21న దేశవ్యాప్త నిరసనా కార్యక్రమాలతో పాటు కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేయనున్నామని పేర్కొన్నారు. భవిష్యత్ పోరాటాలకు ఏప్రిల్ 12న న్యూఢిల్లీలో జాతీయ కన్వెన్షన్ నిర్వహిస్తామన్నారు.

## రాజకీయ ప్రత్యర్థుల అణచివేతే లక్ష్యం



తిరువనంతపురం: కేరళలో మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా రాజకీయ ప్రత్యర్థుల అణచివేతకు ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను కేంద్ర ప్రభుత్వం వినియోగిస్తుందని సీపీఐ(ఎం) ఎంపీ కె రాధాకృష్ణన్ శుక్రవారం విమర్శించారు. కర్పువన్నూర్ కోపరేటివ్ బ్యాంక్ స్కాం కేసులో తమ ముందు విచారణకు హాజరుకావాలని రాధాకృష్ణన్‌కు ఈడీ నోటీసులు జారీచేయడంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు ఎంపీ పైవిధంగా స్పందించారు. అలాగే తనకు ఇచ్చిన నోటీసులో కర్పువన్నూర్ కోపరేటివ్ బ్యాంక్ స్కాం కేసు అని పేర్కొనలేదని, దానికి బదులుగా తన బ్యాంక్ అకౌంట్లు, భూమి వివరాలతో సహ తన ఆస్తుల వివరాలు సమర్పించాలని అడిగారని ఎంపీ తెలిపారు. 'ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాల కారణంగా సంస్థ ముందు విచారణకు హాజరుకాలేనని నేను ఒక లేఖ పంపాను. సమావేశాల తరువాత విచారణకు హాజరవుతాను' ఎంపీ తెలిపారు. అధికారుల సమాచారం ప్రకారం కర్పువన్నూర్ కోపరేటివ్ బ్యాంక్‌లో అక్రమాలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈ నెల 15న విచారణకు హాజరుకావాలని రాధాకృష్ణన్‌కు ఈడీ నోటీసులు జారీ చేసింది. సీపీఐ(ఎం) నియంత్రణలో ఉన్న ఈ బ్యాంక్‌లో రూ. 150 కోట్ల విలువైన అక్రమాలు జరిగాయని త్రిస్సూర్‌లోని కేరళ పోలీసు క్రైం బ్రాంచ్‌లో నమోదైన 16 ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ ఈ మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది.

## షెడ్యూలు ప్రకారమే 24, 25 తేదీల్లో బ్యాంకుల సమ్మె




కోల్‌కతా : ఈనెల 24, 25 తేదీల్లో జరగాల్సిన దేశవ్యాప్త సమ్మె అనుకున్న ప్రకారమే జరుగుతుందని యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యుఎఫ్‌బియు)గురువారం ప్రకటించింది. కీలకమైన డిమాండ్లపై ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్ (ఐబిఎ) జరిగిన చర్చల్లో ఎలాంటి సానుకూల ఫలితాలు రానందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. వారానికి ఐదు రోజులు పని, అన్ని కేడర్ల రిక్రూట్‌మెంట్‌తో సహా పలు అంశాలను చర్చించారు. అయినా ఇంకా కీలకమైన సమస్యలు పరిష్కారం కాలేదని బ్యాంక్ ఉద్యోగుల జాతీయ సమాఖ్య (ఎన్‌సిబిఇ) ప్రధాన కార్యదర్శి ఎల్.చంద్రశేఖర్ తెలిపారు. వర్క్‌మెన్‌ల ఖాళీలను, ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఆఫీసర్ డైరెక్టర్ పోస్టులను భర్తీ చేయాలని తొమ్మిది బ్యాంక్ ఉద్యోగుల సమాఖ్యలతో కూడిన యుఎఫ్‌బియు కోరుతోంది. ఉద్యోగుల పనితీరు సమీక్షలు, పనితీరుకు సంబంధించి ఇచ్చే రాయితీలు వంటి అంశాలపై ఫైనాన్షియల్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్ (డిఎఫ్ఎస్) ఇటీవల ఇచ్చిన ఆదేశాలను ఉపసంహరించుకోవాలని యూనియన్లు కోరుతున్నాయి. ఇటువంటి చర్యల వల్ల ఉద్యోగుల ఉపాధి భద్రత ప్రమాదంలో పడుతుందని విమర్శించింది. పైగా ఇటువంటి జోక్యందారీ చర్యలు బ్యాంక్‌ల స్వయంప్రతిపత్తిని దెబ్బ తీస్తాయని పేర్కొంది.

## మద్యం మత్తులో కారుతో ఢీ..

వడోదర: గుజరాత్ రాష్ట్రం వడోదరలోని కరేలిబాగ్ ప్రాంతంలో ఓ యువకుడు మద్యం మత్తులో కారు నడిపి ఓ మహిళ ప్రాణాలను బలిగొన్నాడు. ఈ ఘటన ఆమ్రపాలి చార్ రాస్తా వద్ద గురువారం రాత్రి చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మద్యం మత్తులో అతివేగంగా కారు నడిపిన యువకుడు ముందు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీకొట్టాడు. ఈ క్రమంలో అక్కడే ఉన్న కొంతమంది కూడా ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో హేమాలిబెన్ పటేల్ అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. జైని(12), నిషాబెన్(35), మరో గుర్తు తెలియని 40 ఏళ్ల పురుషుడు, 10 సంవత్సరాల పాప గాయపడ్డారు. గాయపడిన వారిని వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించారు. అయితే ప్రమాదానికి కారణమైన యువకుడు రక్షిత్ రవీష్ చౌరాసియాగా గుర్తించారు. అతను ప్రమాదం జరిగిన తర్వాత కారు దిగి మద్యం మత్తులో 'ఇంకో రౌండ్' అంటూ.. 'ఓం నమః శివాయ' అంటూ కేకలు వేశాడు. ఈ దృశ్యాలను అక్కడ ఉన్న వారు రికార్డు చేశారు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా.. సడెన్‌గా ఎయిర్‌బ్యాగ్ తెరుచుకుందని.. అందుకే ఏం కనిపించక ఈ ప్రమాదం జరిగిందని చెప్పాడు. అంతేకాక.. తాను విడుదలైన తర్వాత బాధిత కుటుంబాలను కలిసి పరామర్శిస్తా అని కూడా చెప్పాడట.

## ఐఎస్ఎస్ చీఫ్‌ను హతమార్చిన అమెరికా దళాలు

బాగ్దాద్ : ఐఎస్ఐఎస్ చీఫ్ అబ్దుల్లా మక్కి మస్లిహ్ అల్ – రిఫాయి (అబూ ఖదీజా)ని అమెరికా, ఇరాకీ దళాలు సంయుక్తంగా వైమానిక దాడి జరిపి హతమార్చాయి. మార్చి 13వ తేదీన ఈ ఘటన జరిగింది. ఈ దాడిలో అబూ ఖదీజా మృతి చెందినట్లు అధికారులు నిర్ధారించారు. ఈ విషయాన్ని ఇరాక్ ప్రధానమంత్రి మహమ్మద్ షియా అల్ – సుడానీ శుక్రవారం ప్రకటించారు. ఇరాక్‌లోనే కాదు.. ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన ఉగ్రవాదులలో అబు ఖదీజా ఒకరు. ఆయనను హతమార్చినట్లు ఇరాక్ ప్రధాని తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.కాగా, ఇరాక్ ఇంటెలిజెన్స్ వర్గాలు, భద్రతా దళాలు.. యుఎస్ కంట్రోల్ కమాండ్ (సిఇఎన్‌టిసిఓఎం)లు సంయుక్తంగా ఇరాక్‌లోని అల్ అన్బార్ ప్రావిన్స్‌లో మార్చి 13వ తేదీన వైమానిక దాడి జరిపాయి. ఈ దాడి జరిపిన సమయంలో.. అబు ఖదీజా ఆయుధాలతో ఆత్మాహుతికి ప్రయత్నించినట్లు సిఇన్‌టిసిఓఎం గుర్తించాయి. ఈ దాడిలో చనిపోయిన వ్యక్తి డిఎన్ఎ అబు ఖదీజాదేనని అమెరికా దళాలు నిర్ధారించాయి.ఐఎస్ఐఎస్ చీఫ్ మృతిపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. 'మన ధైర్యవంతులు, యుద్ధయోధులు అవిశ్రాంతంగా వేటాడి ఐఎస్ఐఎస్ నాయకుడిని హతమార్చారు. ఇరాక్ ప్రభుత్వం, కుర్దిస్ ప్రాంతీయ ప్రభుత్వ సమన్వయంతో ఇది జరిగింది' అని ట్రంప్ సామాజిక మాధ్యమం పోస్టులో పేర్కొన్నారు. బలం ద్వారానే శాంతి చేకూరుతుందని ఆయన పోస్టులో సందేశమిచ్చారు.

## కెనడా నూతన ప్రధానిగా మార్క్ కార్నీ ప్రమాణం



కెనడా నూతన ప్రధానిగా మాజీ సెంట్రల్ బ్యాంకర్ మార్క్ కార్నీ(59) శుక్రవారం పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. మార్క్ కార్నీ ఇకపై ప్రధాని జస్టిన్ ట్రూడో స్థానాన్ని భర్తీ చేయనున్నారు. కొన్ని రోజుల్లో లేక వారాల్లో ఆయన సార్వత్రిక ఎన్నికలు చేపట్టనున్నారు. కెనడాను 51వ రాష్ట్రంగా అమెరికాలో కలుపుకుంటానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇదివరకే హెచ్చరికలు చేశారు. పైగా కెనడా మీద వాణిజ్య యుద్ధాన్ని కూడా మొదలెట్టారు. ఈ నేపథ్యంలో కెనడాకు మార్క్ కార్నీ సారథ్యం వహించబోతున్నారు. 'కెనడా సార్వభౌమాధికారానికి గౌరవం ఇచ్చేట్లయితేనే నేను ట్రంప్‌తో సమావేశం అవుతాను' అని కార్నీ స్పష్టం చేశారు. అమెరికా ఇప్పటికే కెనడా స్టీల్, అల్యూమినియంపై 25 శాతం సుంకాలు విధించింది. కార్నీ 2008లో 'బ్యాంక్ ఆఫ్ కెనడా'ను సంక్షోభం నుంచి గట్టెక్కించారు. ఆ తర్వాత 2013లో నాన్‌సిటిజెన్‌గా 'బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్'కు హెడ్‌గా పనిచేశారు. అప్పట్లో ఇంగ్లాండ్‌ను 'బ్రెక్సిట్' సంక్షోభం నుంచి గట్టెక్కించారు. ఇదిలావుండగా కెనడా మాజీ ప్రధాని జీన్ క్రిస్టీన్ 'కార్నీ బాగా పనిచేస్తారు. ఆయనకి అంతర్జాతీయంగా మంచి గౌరవం ఉంది. ఇప్పుడున్నది సాధారణ వాతావరణమేమి కాదు. ఈ నేపథ్యంలో ఎలాంటి మ్యాజిక్ పరిష్కారమూ లేదు.

ప్రతి ఐదు నిమిషాలకు ఆలోచన మార్చుకునే అమెరికా అధ్యక్షుడి వంటి వారిని మేము ఎన్నడూ చూడలేదు. ట్రంప్ కెనడాకే కాక ప్రతిచోట సమస్యలు సృష్టిస్తున్నాడు' అన్నారు.



## త్వరలో భూమ్మీదకు సునీత విలియమ్స్

వాషింగ్టన్: అంతరిక్షంలో చిక్కుకుపోయిన భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీత విలియమ్స్ త్వరలోనే భూమ్మీద అడుగుపెట్టనున్నారు. నాసా–స్పేస్ ఎక్స్‌లు కలిసి చేపట్టిన క్రూ–10 మిషన్‌లో భాగంగా నలుగురు వ్యోమగామిలతో కూడిన ఫాల్కన్–9 రాకెట్ ఈరోజు ఉదయం 4.33 నిమిషాలకు కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి నింగిలోకి దూసుకెళ్లింది. 2024 జూన్‌లో సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్, నిక్ హేగ్, అలెగ్జాండర్ గోర్బునోవ్ మిషన్ క్రూ–9 మిషన్‌లో భాగంగా బోయింగ్ స్టార్‌లైనర్ రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి వెళ్లారు. అయితే వీళ్లు వెళ్లిన రాకెట్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో%ా% నిక్ హేగ్, అలెగ్జాండర్ గోర్బునోవ్‌లు తిరిగి భూమి మీదకు వచ్చారు. కానీ, సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్ అక్కడే ఉండిపోయారు. దాదాపు 9 నెలలుగా అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌లోనే ఉంటున్నారు. అమెరికాలో రెండోసారి అధికారంలోకి రాగానే సునీతా, బచ్‌ని వెన్కక్కి తీసుకురావాలని నాసా–స్పేస్ఎక్స్‌ను ఆదేశించారు. మూడు రోజుల క్రితమే క్రూ–10 మిషన్‌కు ఏర్పాట్లు చేశారు. దీంతో, సునీత, బచ్ మరో వారం రోజుల్లో భేమి మీదకు వచ్చే అవకాశం ఉంది.

## గ్రీన్‌కార్డుతో శాశ్వత నివాసం రాదు



గ్రీన్‌కార్డు ఉన్నంత మాత్రాన అమెరికా లో నిరంతరం ఉండలేరని, ఆ హక్కు గ్రీన్‌కార్డు హోల్డర్లకు ఉండబోదని, అమెరికా ప్రభుత్వం తలచుకుంటే వారిని వారి దేశాలకు డిపోర్ట్ చేయొచ్చని అమెరికా ఉపాధ్యక్షుడు జెడి.వాన్స్ అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'ట్రంప్ గోల్డ్ కార్డ్'ద్వారా విదేశీయులు అమెరికాపౌరసత్వం పొందొచ్చని, అయితే అందుకు ఐదు మిలియన్ డాలర్లను అమెరికాలో పెట్టుబడి పెట్టాల్సి ఉంటుందన్న నేపథ్యంలో వాన్స్ ఈ వ్యాఖ్యలు చేశారు. పాలస్తీనా అనుకూల కార్యకలాపాలు నిర్వహించినందుకుగాను కొలంబియా యూనివర్శిటీ విద్యార్థిని డిపోర్ట్ చేసే విషయం గురించి చెబుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గ్రీన్ కార్డు అనేది ప్రవాస చట్టాన్ని ఉల్లంఘించే చర్యలు చేపట్టనంత వరకు అమెరికాలో ఉండి, పనిచేసుకునే శాశ్వత నివాస హక్కును ఇస్తుంది. అమెరికాలో అత్యధిక గ్రీన్ కార్డులు కలిగిన వారిలో రెండో స్థానం భారతీయుల దే. 'అమెరికా అధ్యక్షుడు లేక విదేశాంగ కార్యదర్శి ఏ ప్రవాసి అయినా తమ దేశంలో ఉండకూడదనుకుంటే అలాంటి వారికి చట్టబద్ధంగా నివసించే హక్కు ఉండదు' అని వాన్స్ వివరించారు.

## డెన్వర్ విమానాశ్రయంలో అమెరికా విమానానికి మంటలు

అమెరికాలోని డెన్వర్ అంతర్జాతీయ విమానాశ్రయం గేట్ వద్ద గురువారం అమెరికా ఎయిర్‌లైన్స్ విమానంకు ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. దాంతో అప్రమత్తం అయిన సిబ్బంది వెంటనే ఎమర్జెన్సీ ఎగ్జిట్ ద్వారా ప్రయాణికులను బయటకు పంపించారు. గురువారం మధ్యాహ్నం గేట్ సి38 వద్ద ఆ విమానం ఉన్నప్పుడు మంటలు చెలరేగాయని అనేక వార్తా సంస్థలకు విమానాశ్రయం ప్రతినిధి వెల్లడించారు. అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదని అధికారులు వెల్లడించారు. కొలరాడో స్ప్రింగ్ ఎయిర్‌పోర్ట్ నుంచి డాలస్ ఫోర్ట్‌వర్త్‌కు బయలుదేరిన అమెరికన్ ఎయిర్‌లైన్స్ విమానంకు సాంకేతిక ఇబ్బందులు తలెత్తాయి. ఇంజిన్‌లో కంపనాలు చోటుచేసుకోవడంతో దానిని వెంటనే డెన్వర్ విమానాశ్రయానికి అత్యవసరంగా మళ్లించి దించేశారు. విమానం ల్యాండ్ అయిన వెంటనే ఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. చూస్తుండగానే విమానం అంతా దగ్ధమయిపోయింది. ఈ ఘటన సమయంలో విమానంలో 172 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఉన్నారు. అగ్నిమాపక సిబ్బంది కొన్ని గంటలపాటు శ్రమించి సాయంత్రానికల్లా మంటలను ఆర్పేశారు. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని సమాచారం. కాగా ఈ ఘటనకు సంబంధించి విమానం రెక్కపై ప్రయాణికులు నిలుచుని ప్రాణాలు దక్కించుకున్న ఫోటోను 'సిబిఎస్ న్యూస్' షేర్ చేసింది. రెక్క వెనుక పొగ ఆవరించి ఉండడం కూడా ఆ ఫోటోలో స్పష్టంగా కనిపించింది. అదృష్టంకొద్దీ అంతా క్షేమంగా బయటపడ్డారు.



## యూఎస్‌లో దక్షిణాఫ్రికా రాయబారిపై ట్రంప్ బహిష్కరణ వేటు

అమెరికా : దేశీయంగా ఉద్యోగాల కోత, విదేశాలపై సుంకాల విధింపుతో దూకుడుగా వ్యవహరిస్తోన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ .. తాజాగా వివిధ దేశాలకు చెందిన రాయబారులపైనా బహిష్కరణ వేటు వేస్తున్నారు. యూఎస్‌లోని దక్షిణాఫ్రికాకు చెందిన రాయబారి ఇబ్రహీం రసూల్ పై వేటు వేశారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. దక్షిణాఫ్రికా రాయబారి ఇబ్రహీం రసూల్ ఈ గొప్ప దేశంలో ఉండేందుకు ఆహ్వానించదగిన వ్యక్తి కాదు అని అన్నారు. అధ్యక్షుడు ట్రంప్‌ను ద్వేషించే వ్యక్తి అని, ఆయన ఒక జాతి విద్వేష రాజకీయ నాయకుడు అని, దీనిపై ఆయనతో చర్చించాల్సింది ఏమీ లేదు అని రూబియో పేర్కొన్నారు. రసూల్ ఇటీవల ఓ కార్యక్రమంలో పాల్గొని ట్రంప్ పరిపాలనకు వ్యతిరేకంగా విమర్శలు చేశారు. దీని కారణంగానే ఆయనపై బహిష్కరణ వేటు వేసినట్లు రూబియో సూత్రప్రాయంగా వెల్లడించారు. ఇక, ఈ బహిష్కరణపై దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇబ్రహీం రసూల్ 2010 నుంచి 2015 వరకు అమెరికాలో దక్షిణాఫ్రికా రాయబారిగా పనిచేశారు. ఆ తర్వాత ఈ యేడాది జనవరిలో తిరిగి ఆ పదవిని చేపట్టారు.

# చక్కని ఆరోగ్యం

## డార్క్ చాకొలేట్స్ హెల్త్ సీక్రెట్స్ తెలిస్తే..



వెయిట్ లాస్ జర్నీలో ఉన్నవారు డార్క్ చాక్లెట్ తినాలి. ఇవి బరువు తగ్గడానికి సహాయపడతాయి. డార్క్ చాక్లెట్ తినడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. అంతేకాదు దీంతో అధిక రక్తపోటు సమస్య తగ్గుతుంది. డార్క్ చాక్లెట్ తినటం వల్ల గర్భిణులు తింటే బిడ్డకు కూడా మేలు చేస్తుందని ఆరోగ్య నిపుణులు సైతం చెబుతున్నారు. అయితే, వైద్యుల సలహా మేరకు ఈ చాక్లెట్స్ తీసుకోవాలి. సాధారణంగానే చాక్లెట్స్ అంటే అందరికీ ఇష్టమే.. చిన్న పిల్లల నుంచి పెద్దలు, ముసలి వాళ్ల వరకు చాక్లెట్స్‌ని ఇష్టంగా తింటూ ఉంటారు. కానీ కొందరు చాక్లెట్స్ తినటం వల్ల ఆరోగ్యం, దంత సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని భయపడుతుంటారు. కానీ, డార్క్ చాక్లెట్స్ తినటం వల్ల కలిగే లాభాలు తెలిస్తే.. అస్సలు విడిచిపెట్టారు. డార్క్ చాక్లెట్స్‌లో ఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉంటాయి. అయితే, ఇక్కడ కోవా శాతం అధికంగా ఉండే డార్క్ చాకొలేట్‌లు మాత్రమే తినండి. ఇది గుండె ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనం. అంతేకాదు రక్తసరఫరాను సైతం మెరుగు చేస్తుంది. డార్క్ చాకొలేట్స్ రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. డార్క్ చాక్లెట్ తీసుకోవడం వల్ల గుండె జబ్బుల ప్రమాదం కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. కోకోలోని యాంటీఆక్సిడెంట్లు మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి. వెయిట్ లాస్ జర్నీలో ఉన్నవారు డార్క్ చాక్లెట్ తినాలి. ఇవి బరువు తగ్గడానికి సహాయపడతాయి. డార్క్ చాక్లెట్ తినడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. అంతేకాదు దీంతో అధిక రక్తపోటు సమస్య తగ్గుతుంది. డార్క్ చాక్లెట్ తినటం వల్ల గర్భిణులు తింటే బిడ్డకు కూడా మేలు చేస్తుందని ఆరోగ్య నిపుణులు సైతం చెబుతున్నారు. అయితే, వైద్యుల సలహా మేరకు ఈ చాక్లెట్స్ తీసుకోవాలి. డార్క్ చాక్లెట్ ఒత్తిడి హార్మోన్లను నియంత్రిస్తుంది. దీన్ని తినడం ద్వారా హ్యాపీ హార్మోన్లు విడుదలవుతాయి. అలసట తగ్గుతుంది. మూడ్‌ను బాగుపరచి ఉల్లాసంగా, ఆహ్లాదంగా ఉంచుతుంది. ఈ చాక్లెట్ తినడం వల్ల శరీరానికి ప్రోటీన్, కొవ్వు, కార్బోహైడ్రేట్లు లభిస్తాయి. డార్క్ చాక్లెట్‌లో లభించే యాంటీఆక్సిడెంట్లు గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. డార్క్ చాక్లెట్ లో కేలరీలు చాలా తక్కువ. చక్కెర పరిమాణం కూడా తక్కువగా ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారు దీన్ని తినడం వల్ల ప్రయోజనం ఉంటుంది.



## వీళ్లు పనసపండును ఎట్టి పరిస్థితుల్లో తినకూడదు..!

వేసవి రాగానే మనకు ముందుగా గుర్తొచ్చే ఫలాల్లో పనసపండు ఒకటి. ఇది రుచికరంగా ఉండటంతో పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఇష్టంగా తింటారు. పనసపండులో అనేక పోషకాలు ఉంటాయి. అయితే కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దీన్ని తినకూడదు. పనసపండులో విటమిన్ ూ, జ, పొటాషియం, మగ్నీషియం, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరానికి పోషకాలను అందించి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. కానీ అందరికీ పనసపండు నప్పదు. కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దీన్ని తినకూడదు అంటున్నారు వైద్య నిపుణులు. పనసపండులో పొటాషియం అధికంగా ఉండటంతో కిడ్నీ సమస్యలు ఉన్నవారికి ఇది మంచిది కాదు. పొటాషియం అధికంగా ఉండటంతో కిడ్నీల పనితీరును దెబ్బతీసే ప్రమాదం ఉంది. కాబట్టి కిడ్నీ సమస్యలున్నవారు దీన్ని తినకుండా ఉండటం మంచిది.

కొంతమందికి పనసపండు తిన్న వెంటనే చర్మం మీద దద్దుర్లు, గజ్జి, శ్వాస సంబంధిత ఇబ్బందులు రావచ్చు. అలాంటి వారిని ఇది ఎక్కువగా ప్రభావితం చేయవచ్చు. అందుకే అలెర్జీ సమస్యలున్న వారు దీనిని తినకూడదు. షుగర్ పేషెంట్లు పనసపండును ఎక్కువగా తినకూడదు. దీనిలో సహజమైన చక్కెర అధికంగా ఉండటంతో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరిగే ప్రమాదం ఉంది. షుగర్ లెవెల్స్ అదుపులో లేకపోతే ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. కొన్ని రకాల శస్త్రచికిత్సలు చేసుకున్న తర్వాత పనసపండును తినకూడదు. ఇది జీర్ణ సమస్యలను పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కడుపు సమస్యలు, గ్యాస్, ఉబ్బరం వంటి ఇబ్బందులు రావచ్చు. కాబట్టి వైద్యుల సూచన మేరకే తీసుకోవడం మంచిది. గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు పనసపండును ఎక్కువగా తినకూడదు. ఇది కొందరిలో జీర్ణ సమస్యలను కలిగించవచ్చు. హార్మోన్ల అసమతుల్యతను కలిగించవచ్చు. కనుక తినాలంటే తప్పకుండా డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది. పనసపండు రుచికరమైనదే కాకుండా శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. అయితే కొందరికి ఇది హానికరం కావచ్చు. పై చెప్పిన ఆరోగ్య సమస్యలున్నవారు పనసపండును తినే ముందు ఒకసారి వైద్యులను సంప్రదించడం ఉత్తమం.

## బెల్లీ ఫ్యాట్ తో ఇబ్బంది పడుతున్నారా..

హెర్బల్ టీ ఆరోగ్యానికి మంచివే.. అయితే రాత్రి సమయంలో హెర్బల్ టీ తాగడం వల్ల జీవక్రియ సక్రియం కావడమే కాదు శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడతాయి. అనేక హెర్బల్ టీలు ఉదర ఉబ్బరాన్ని తగ్గిస్తాయి. శరీరం లోపల పేరుకుపోయిన అదనపు నీటిని బయటకు పంపడంలో సహాయపడతాయి. అంతేకాదు బరువు తగ్గడంలో ముఖ్యపాత్రని పోషిస్తాయి. ప్రస్తుతం ప్రతి ఒక్కరూ బరువు తగ్గడానికి, ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడానికి వ్యాయామంతో పాటు తినే ఆహారం విషయంలో కూడా శ్రద్ధ చూపుతున్నారు. ముఖ్యంగా పొట్ట దగ్గర కొవ్వు పెరిగిన



వారు జిమ్‌లో తీవ్రమైన వ్యాయామాలు చేస్తారు. అయితే ప్రతి రాత్రి హెర్బల్ టీ తాగడం ద్వారా కూడా ఈ సమస్య నుంచి బయటపడవచ్చు. ఇలా రాత్రి నిద్రపోయే ముందు హెర్బల్ టీ తాగడం వల్ల కొవ్వు వేగంగా కరుగుతుంది. హెర్బల్ టీలను వివిధ రకాల మొక్కలు, మూలికలు, సుగంధ ద్రవ్యాల నుండి తయారు చేస్తారు.

వీటిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ, జీర్ణక్రియను మెరుగుపరిచే లక్షణాలు శరీరంలోని కొవ్వును కాల్చే ప్రక్రియను సక్రియం చేస్తాయి. రాత్రి సమయంలో హెర్బల్ టీ తాగడం వల్ల శరీరం విశ్రాంతి పొందుతుంది. నిద్ర మెరుగుపడుతుంది. అంతేకాదు బరువు తగ్గడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అయితే వీటిని సరైన రీతిలో త్రాగడం ముఖ్యం. గ్రీన్ టీలో ఉండే కాటెచిన్స్ అనే అంశాలు జీవక్రియను పెంచడంలో, కొవ్వును కాల్చే ప్రక్రియను వేగవంతం చేయడంలో సహాయపడతాయి. ఈ టీ శరీరం నుంచి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఒక కప్పు గ్రీన్ టీ తయారు చేసి దానికి నిమ్మ రసం లేదా తేనె కలపండి. ఈ గ్రీన్ టీని రాత్రి భోజనం చేసిన అర గంట లేదా ఒక గంట తర్వాత త్రాగాలి. పుదీనా టీ శరీర జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఈ టీ జీవక్రియను పెంచుతుంది. ఇది బొడ్డు దగ్గర ఉన్న కొవ్వును కరిగిస్తుంది. పుదీనా టీ తాగడం వల్ల కడుపులో భారంగా.. ఉబ్బరంగా ఉండదు. తాజా పుదీనా ఆకులను మరిగించి టీ తయారు చేసుకోవాలి. పడుకునే ముందు తాగండి.

హెర్బల్ టీ తాగడంతో పాటు, తప్పని సరిగా సమతుల్య ఆహారం తీసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. క్రమం తప్పకుండా సరైన సమయంలో హెర్బల్ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు వస్తాయి. అయితే రోజుకు ఒకటి లేదా రెండు కప్పుల కంటే ఎక్కువ హెర్బల్ టీ ని తాగవద్దు.


## పుచ్చకాయతో వీటిని కలిపి తినకండి..!

వేసవి వచ్చిందంటే ఎక్కువగా తినే పండ్లలో పుచ్చకాయ ఒకటి. దీనిలో ఎక్కువ శాతం నీరు ఉండటంతో వేడిలో శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. పుచ్చకాయలో విటమిన్-ూ, దీ కాంప్లెక్స్, జ, పొటాషియం లాంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి చర్మానికి, శరీరానికి చాలా మేలు చేస్తాయి. అలాగే ఇందులో లైకోపీన్, బీటా-కెరోటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉండటంతో ఇమ్యూనిటీ బలపడేందుకు సహాయపడతాయి. పుచ్చకాయ ఆరోగ్యానికి మంచిదే కానీ దాన్ని కొన్ని ఆహారాలతో కలిపి తింటే జీర్ణక్రియ సమస్యలు, కడుపు ఉబ్బరం, అజీర్ణం లాంటి ఇబ్బందులు రావచ్చు. అలాగే పుచ్చకాయ తిన్న వెంటనే కొన్ని ఆహారాలను తినడం వల్ల శరీరంపై దుష్ప్రభావం పడే అవకాశం ఉంది. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. పుచ్చకాయ తిన్న తర్వాత పాలను తాగితే అజీర్ణ సమస్యలు వస్తాయి. దీని వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, అసహజమైన కడుపు నొప్పి కలిగే అవకాశం ఉంటుంది. పుచ్చకాయలో విటమిన్ జ ఎక్కువగా ఉండటంతో అది పాలలోని ప్రొటీన్లతో కలిసి శరీరంలో అసమతుల్యతను సృష్టించవచ్చు. పుచ్చకాయ తిన్న వెంటనే ఎక్కువ ప్రోటీన్ ఉన్న ఆహారాలను తినడం ఆరోగ్యానికి మంచిది కాదు. దీనివల్ల జీర్ణక్రియ మందగించి కడుపు సంబంధిత సమస్యలు రావచ్చు. ముఖ్యంగా మాంసం, చేపలు వంటి ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలను పుచ్చకాయతో కలిపి తినొద్దు. గుడ్డు, పుచ్చకాయ కలిపి తినకూడదు. గుడ్లలో ఒమేగా-3, ప్రోటీన్లు ఉంటాయి. అయితే పుచ్చకాయలో ఎక్కువ నీరు ఉండటం వల్ల ఈ రెండు కలిసి శరీరంలో అసమతుల్యతను కలిగించవచ్చు. దీని వల్ల జీర్ణ సమస్యలు, మలబద్ధకం, కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి ఇబ్బందులు తలెత్తవచ్చు. ఉప్పు కలిపి తినకూడదు. కొంతమంది పుచ్చకాయ రుచిని మెరుగుపరిచేందుకు దానికి ఉప్పు చల్లుతారు. కానీ ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. ఉప్పు



కలిపితే పుచ్చకాయలోని పోషకాలు శరీరానికి సరిగ్గా గ్రహించబడవు. అలాగే అధిక రక్తపోటు ఉన్నవారికి ఇది హానికరం. పుచ్చకాయ తినే సమయం కూడా చాలా ముఖ్యమైనది. రాత్రిపూట తింటే జీర్ణక్రియ మందగించి కడుపులో సమస్యలు తలెత్తవచ్చు. దీనివల్ల తరచుగా మూత్ర విసర్జనకు వెళ్లాల్సిన అవసరం రావడం, నిద్ర భంగం అవ్వడం జరుగుతుంది. అందువల్ల ఉదయం లేదా మధ్యాహ్నం పుచ్చకాయ తినడం ఉత్తమం. చాలా మంది పుచ్చకాయను కట్ చేసి కొంత తిని మిగిలిన భాగాన్ని ఫ్రిజ్‌లో పెడతారు. అయితే ఫ్రిజ్‌లో ఉంచిన పుచ్చకాయ పోషకాలను కోల్పోయే అవకాశం ఉంటుంది. అలాగే ఇది తినడం వల్ల జీర్ణక్రియపై ప్రతికూల ప్రభావం చూపించవచ్చు. పుచ్చకాయ మంచి పోషకాలతో నిండిన పండు. అయితే దాన్ని సరైన సమయంలో, సరైన విధంగా తీసుకోవాలి. పై చెప్పిన ఆహారాలతో కలిపి తినకూడదు. ఆరోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే మంచి ఆహారపు అలవాట్లను పాటించడం అవసరం.

## రోజూ గుప్పెడు పుట్నాల పప్పు తింటే..




శనగల్ని వేయించి పుట్నాలపప్పు తయారు చేస్తారు. ఇందులో పోషకాలు పుష్కలంగా నిండి ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలని అందిస్తాయి. కేలరీలు కూడా తక్కువగా ఉంటాయి. వాస్తవానికి శనగలు ఆరోగ్యానికి ఎంత మంచివో.. పుట్నాల పప్పు కూడా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలనిస్తుంది. పుట్నాలపప్పులో పోషకాలు పుష్కలంగా నిండి ఉంటాయి. ఇందులో ఫైబర్, ప్రోటీన్స్ సమృద్ధిగా నిండి ఉంటాయి. ఇవి జీర్ణమవ్వడానికి ఎక్కువ సమయం పడుతుంది. కాబట్టి, చాలా సేపటి వరకు కడుపు నిండిన భావనతో త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. పుట్నాల పప్పు తినటం వల్ల జీర్ణ సమస్యలు తగ్గడం, బరువు తగ్గడం దగ్గర్నుంచి అనేక సమస్యల్ని దూరం చేస్తాయి. పుట్నాలపప్పులో పాస్ఫరస్ ఎక్కువగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల బీపి కంట్రోల్ అవుతుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఎక్కువగా పాస్ఫరస్ తీసుకుంటే మీ బాడీలో రక్తపోటు తగ్గేందుకు హెల్ప్ అవుతుంది. బాడీలో జరిగే జీవ ప్రక్రియలలో పాస్ఫరస్ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ పుట్నాల పప్పులో సెలీనియం ఎక్కువగా ఉంటుంది. ఇది పవర్‌ఫుల్ ఆక్సీకరణ కారకంగా పనిచేస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల %ణచీూ% నష్టం తగ్గుతుంది. ఇమ్యూనిటీ బలంగా మారేందుకు సెలీనియం పాత్ర కూడా కీలకమైనదే. అనేక రకాల క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా దోహదం చేస్తుంది. పుట్నాలపప్పు షుగర్ ఉన్నవారికి కూడా చాలా మంచిది. ఇది గ్లూకోజ్ హెచ్చుతగ్గుల్ని సరిచేస్తుంది. షుగర్ లెవల్స్ ఒక్కసారిగా తగ్గకుండా చూస్తుంది.

ఈ సమస్య నుంచి మనల్ని మనం కాపాడుకునేలా చేస్తుంది. పుట్నాలపప్పులో ఉండే పోషకాలు గుండె జబ్బుల్ని దూరం చేస్తాయి. వీటిని రెగ్యులర్‌గా తింటే గుండె జబ్బుల ప్రమాదం తగ్గేందుకు హెల్ప్ చేస్తుంది. ఇమ్యూనిటీని పెంచేందుకు హెల్ప్ చేస్తుంది. పుట్నాల పప్పులో ఎక్కువగా ఫైబర్ ఉంటుంది. దీంతో ఉబ్బరం, మలబద్ధకం వంటివి తగ్గుతాయి. ప్రేగు కదలికలు ఈజీగా మారతాయి. రెగ్యులర్‌గా కడుపు సంబంధిత సమస్యలతో బాధపడేవారు ఈ పుట్నాలపప్పుని తింటే చాలా వరకూ సమస్య తగ్గుతుంది. మలబద్ధకం తగ్గుతుంది.

## వీటిని సొరకాయతో కలిపి తినకూడదు..!

సొరకాయ ఆరోగ్యకరమైన కూరగాయ అయినప్పటికీ కొన్ని ఆహారాలతో కలిపి తినడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు. ఆయుర్వేద నిపుణుల ప్రకారం కొన్ని ఆహార పదార్థాలు సొరకాయతో కలిస్తే జీర్ణ సమస్యలు, ఆమ్లత పెరుగుదల, విషపరిణామాలు కలగవచ్చు. అందువల్ల ఆరోగ్యంగా ఉండాలంటే సొరకాయను ఈ నాలుగు ఆహారాలతో కలపకూడదని నిపుణులు సూచిస్తున్నారు. సొరకాయ



సంవత్సరం మొత్తం దొరికే కూరగాయ. ఇది కొలెస్ట్రాల్‌ను నియంత్రించే శక్తి కలిగి ఉండటంతో గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. నిత్యం సొరకాయను తీసుకుంటే శరీరంలోని ఒత్తిడి, వాపులను తగ్గించడంలో సహాయపడుతుంది. అంతేకాదు బరువు తగ్గాలనుకునే వారికీ ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రముఖ ఆయుర్వేద నిపుణుడు యోగా గురువు బాబా రామ్‌దేవ్ ప్రకారం సొరకాయ పోషకాల భాండారంగా ఉంది. ఎక్కువ వాత, కఫం ఉన్నవారు సొరకాయను సూప్ రూపంలో తీసుకోవడం మంచిది. శీతలత్వం, దగ్గు, మ్యూకస్, మోకాళ్ళ నొప్పుల సమస్యలు ఉన్నవారు దీనిని జ్యూస్‌గా మాత్రమే తీసుకోవాలి. అదేవిధంగా సొరకాయ అధిక రక్త షుగర్ ఉన్నవారికి కూడా మేలు చేస్తుంది. నియమితంగా సొరకాయ తీసుకుంటే రక్తపోటు, షుగర్ స్థాయిలను మెరుగుపరిచే శక్తి ఉంటుంది. అయితే కొన్ని ఆహారాలను దీనితో కలిపి తినడం మంచిది కాదు. ఆయుర్వేదం ప్రకారం, సొరకాయను దోసకాయతో కలిపి తినకూడదు. ఈ రెండూ శరీరంలో శీతలతను పెంచుతాయి. దీనివల్ల దగ్గు, జలుబు లాంటి సమస్యలు తలెత్తుతాయి. ఇవి రెండూ జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. సొరకాయ, కాకరకాయ రెండూ పోషకపరంగా చాలా మేలైనవే. అయితే ఇవి కలిపి తినడం ఆరోగ్యానికి హానికరం. ఈ కలయిక శరీరంపై విషపూరిత ప్రభావాన్ని చూపవచ్చు. సొరకాయ, బీట్‌రూట్ రెండూ శరీరాన్ని శుద్ధి చేసేందుకు సహాయపడతాయి.

అయితే వీటి జ్యూస్‌ను కలిపి తాగడం వల్ల ఫుడ్ పాయిజనింగ్‌కు అవకాశం ఉంటుంది. అధిక ఆమ్లత, వాంతులు, తలనొప్పి వంటి సమస్యలు తలెత్తవచ్చు. బీట్‌రూట్‌లో అధికంగా ఉండే ఆక్సాలిక్ యాసిడ్ ఆమ్లతను పెంచుతుంది. అయితే సొరకాయ ఆల్కలైన్ స్వభావం కలిగి ఉంటుంది. ఆయుర్వేదం ప్రకారం సొరకాయను పాలతో కలిపి తినకూడదు. ఇది గ్యాస్, అజీర్తి, కడుపు నొప్పి లాంటి సమస్యలకు దారి తీస్తుంది. మరింత తీవ్రమైన జీర్ణ సమస్యలు రావచ్చు.

ఈ కారణాల వల్ల సొరకాయను కొన్ని ప్రత్యేకమైన ఆహారాలతో కలిపి తీసుకోవడం మంచిది కాదు. ఆరోగ్యంగా ఉండాలంటే ఆయుర్వేద నిపుణుల సూచనలను పాటించాలి.

# సినిమా

## అంతులేని ప్రచారాల్లో అల్లు అర్జున్

పుష్ప 2 ది రూల్ తర్వాత ఐకాన్ స్టార్ బన్నీ చేయబోయే కొత్త సినిమా గురించి పరిశ్రమ, మీడియా వర్గాల్లో ఎడతెగని ప్రచారాలు జరుగుతూనే ఉన్నాయి. త్రివిక్రమ్ శ్రీనివాస్ తో చేయాల్సిన ఫాంటసీ మూవీ ఆలస్యమయ్యేలా ఉండటంతో అట్లీతో ఒక ప్యాన్ ఇండియా పూర్తి చేయాలనుకున్నది నిజమే. దానికి అనుగుణంగా స్క్రిప్ట్ పనులు కొలిక్కి వచ్చాయి. అయితే ఆరు వందల కోట్లకు పైగా బడ్జెట్ డిమాండ్ చేస్తున్న ఈ ప్రాజెక్టు మీద అంత పెట్టుబడి వర్కౌట్ అవుతుందానే అనుమానంతో సన్ పిక్చర్స్ వెనక్కు తగ్గినట్టు వచ్చిన పుకారు అభిమానుల్లో కొత్త కన్ఫ్యూజన్ రేపింది. దాని స్థానంలో దిల్ రాజు ప్రవేశించారనేది ఇంకో ట్విస్ట్. నిజానిజాలు కాసేపు పక్కనపెడితే అల్లు అర్జున్ మార్కెట్ మీద ఎవరికి ఎలాంటి అనుమానాలు లేవన్నది వాస్తవం. అన్నీ పుష్ప లాగా అంతే రెవిన్యూ చేస్తాయన్న గ్యారెంటీ లేకపోవచ్చు. కానీ కనీసం అయిదారు వందల కోట్లను థియేటర్, నాన్ థియేటర్ హక్కుల రూపంలో వెనక్కు తేగలిగే స్టామినా బన్నీ సంపాదించుకున్నాడనేది నిజం. కాకపోతే ఏ దర్శకుడితో చేస్తున్నాడనేది మార్కెట్ లెక్కలను నిర్ణయిస్తుంది. జవాన్ బ్లాక్ బస్టరే, అందులో అనుమానం లేదు. అయితే ఆ సినిమా దర్శకుడిగా కలిగిన ప్రయోజనం కన్నా నిర్మాతగా వ్యవహరించిన బేబీ జాన్ వల్ల జరిగిన డ్యామేజే ఇప్పుడు అట్లీ రేంజుని తగ్గించిందనేది ముంబై కథనం.




## బ్లాక్ శారీలో అందాలతో మురిపిస్తున్న నేహా మాలిక్





## ఉప్పొంగుతున్న పరువాలతో అదరహో అనిపిస్తున్న మలైకా అరోరా



## పట్టువదలనంటున్న బిచ్చగాడు హీరో

వన్ మూవీ వండర్ లాగా ఎప్పుడో దశాబ్దం క్రితం బిచ్చగాడుతో బ్లాక్ బస్టర్ సాధించిన విజయ్ ఆంటోనీ పాతిక సినిమాలు పూర్తి చేసుకోబోవడం విశేషమే. తన పాతికవ మూవీ భద్రకాళి (తమిళంలో శక్తి తిరుమగన్) త్వరలోనే విడుదలకు సిద్ధమవుతోంది. నిన్న టీజర్ లాంచ్ చేశారు. మైత్రి సంస్థ పంపిణి బాధ్యతలు తీసుకున్న ఈ యాక్షన్ డ్రామా కాన్సెప్ట్ కొంచెం కొత్తగా, అర్థం కానట్టుగా వెరైటీగా కట్ చేశారు. ఆరు వేల కోట్ల స్కామ్ జరిగితే ప్రభుత్వం తలకిందులయ్యే పరిస్థితి తలెత్తుంది. దానికి కిట్టు అనే యువకుడు కారణమని తెలుసుకున్న పోలీసులు అతని వెంట పడతారు. అతనెవరనేది అసలు స్టోరీ. పాయింట్ కాస్త విభిన్నంగానే అనిపిస్తోంది. విమర్శకులు మెచ్చుకున్న అరువి లాంటి సోషల్ మెసేజ్ సూపర్ హిట్ ఇచ్చిన అరుణ్ ప్రభు దీనికి దర్శకత్వం వహించాడు. విషయమున్న డైరెక్టర్ దొరికాడు కాబట్టి విజయ్ ఆంటోనీ ఈసారి సక్సెస్ సాధిస్తాడేమో చూడాలి. ఎందుకంటే తెలుగులో అతని కొత్త సినిమాలు ఎన్ని వచ్చాయో ఎన్ని పోయాయో గుర్తించే లోపే థియేటర్లలో మాయమైపోతున్నాయి. కనీసం ఓటిటిలోనూ పెద్దగా ఆదరణ దక్కడం లేదు. బిచ్చగాడు 2 ఒకటే డీసెంట్ వసూళ్లు దక్కించుకోగా మిగిలినవి చాలా మటుకు కనీసం బ్రేక్ ఈవెన్ కూడా అందుకోలేకపోయాయి. ఈ నేపథ్యంలో భద్రకాళి హిట్ కావడం విజయ్ ఆంటోనీకి చాలా కీలకం. ఈ టైటిల్ కోసం అతను వివాదం కొని తెచ్చుకున్న సంగతి తెలిసిందే. చివరికి సర్దుబాటు చేసి తెలుగులో ఆ పేరు విజయ్ ఆంటోనీకి ఇచ్చి తమిళంలో భద్రకాళిని శివ కార్తికేయన్ కు ఖరారు చేసారు. ఇది కొంత అయోమయానికి దారి తీసేదే అయినా ఇంతకన్నా పరిష్కారం దొరకలేదు.

# దమ్ముంటే అసెంబ్లీకి రా!

-మొదటిపేజీ తరువాయి

పాలమూరు ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలోనే సాగర్‌కు సీఆర్‌పీఎఫ్ బలగాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. అప్పుడు సైలెంట్‌గా ఉన్న బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుబడుతోందంటూ రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.
కృష్ణా నీటి విషయంలో రాష్ట్రానికి మరణశాసనం రాశారన్నారు. కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచారని గుర్తుచేశారు. కమీషన్ల కోసమే జూరాల నుంచి తీసుకోవాల్సిన నీళ్లను శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా తీసుకుంటామన్నది నిజం కాదా అని నిలదీశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఉమ్మడి రాష్ట్రంలోనే 20 కి.మీ మేర పూర్తి చేశారని తెలిపారు. కేసీఆర్ పాలనలో ప్రాజెక్ట్ పనులే చేపట్టలేదన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై సానుభూతి చూపించాల్సిన బీఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారంటూ మండిపడ్డారు. 'మీ ఫ్యూచర్ గురించి ఉన్న ఆలోచన స్టేట్ ఫ్యూచర్ మీద లేదా. బీఆర్ఎస్ ఇప్పుడు మార్చురీలో ఉందని అన్నా.. తప్పేముంది. నేను కేసీఆర్‌ను కించపరిచినట్టు కేటీఆర్, హరీష్ రావు విమర్శిస్తున్నారు. కేసీఆర్ వందేళ్లు జీవించి ప్రతిపక్షంలోనే ఉండాలని కోరుకుంటున్నా' అంటూ సీఎం వ్యాఖ్యలు చేశారు. అది వారి అజ్ఞానమే...రాజ్యాంగ స్ఫూర్తితోనే వ్యవస్థలు ఏర్పడ్డాయని సీఎం అన్నారు. 2022 బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగం లేకుండానే ప్రారంభించారని గుర్తుచేశారు. గత ప్రభుత్వానికి ప్రజాస్వామ్య విలువలు పాటించలేదని విమర్శించారు. మహిళా గవర్నర్‌ను గత ప్రభుత్వం



అవమానించిందన్నారు. గవర్నర్ ప్రసంగం గాంధీభవన్‌లో కార్యకర్త ప్రసంగంలా ఉందని కొందరు తమ అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారని మండిపడ్డారు. గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా ఉండదని.. తమ కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజాపాలన అని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు వ్యక్తుల ఆస్తి కాదన్నారు. బలహీనవర్గాలకు చెందిన మహిళా గవర్నర్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం అవహేళన చేసిందంటూ వ్యాఖ్యలు చేశారు సీఎం.

**బీఆర్ఎస్ వాకౌట్..**

అయితే సీఎం మాట్లాడుతున్న సమయంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. కేసీఆర్‌పై సీఎం వ్యాఖ్యలకు నిరసనగా వాకౌట్ చేశారు. కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం ప్రసంగాన్ని వినబోమని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు.

**ఇలా చేస్తే మిగిలేది సున్నానే..**

దీనిపై సీఎం స్పందిస్తూ.. బీఆర్ఎస్ నేతలు ఇలాగే వ్యవహరిస్తే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సున్నానే మిగులుతుందంటూ ఎద్దేవా చేశారు. కేబినెట్ ఆమోదం పొందిన అంశాలే గవర్నర్ ప్రసంగంలో ఉంటాయని తెలిపారు. కనీస అవగాహన లేకుండా విపక్ష నేతలు మాట్లాడుతున్నారన్నారు. ప్రజల కోసం విపక్షాలు సూచనలు చేస్తే స్వీకరిస్తామన్నారు. గత ప్రభుత్వం కేబినెట్ ఆమోదం లేకుండానే గవర్నర్ ప్రసంగం ఉందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌కు గవర్నర్ వ్యవస్థపై నమ్మకం లేదన్నారు. అప్పులతోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. మొదటి ఏడాదిలోనే రూ.20 వేల కోట్లకుపైగా రుణమాఫీ చేశామన్నారు. మార్చి 31 నాటికి రైతులందరికీ రైతు భరోసా ఇస్తామని స్పష్టం చేశారు. భూమి లేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామన్నారు. రైతుల నుంచి ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేస్తామని వెల్లడించారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇచ్చామన్నారు. గతంలో ఎక్కడ పంట పండినా కాళేశ్వరం వల్లే అన్నారని.. కానీ కాళేశ్వరం నీళ్లు లేకున్నా రికార్డ్ స్థాయిలో ధాన్యం పండిందని తెలిపారు. గత ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు అన్యాయం చేసిందన్నారు. వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్టే అని కేసీఆర్ అనలేదా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

# ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్?

-మొదటిపేజీ తరువాయి

లేదనే విషయాన్ని కాంగ్రెస్ గుర్తుంచుకోవాలన్నారు. ఈరోజు కరీంనగర్ లో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే పార్టీల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఏమన్నారంటే.... రాజాసింగ్ వ్యాఖ్యలను మీడియా ప్రస్తావించగా స్పందిస్తూ.... రాజాసింగ్ వ్యాఖ్యలను నేను వినలేదు...బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే రహస్య భేటీలు జరుగుతున్నాయి. రెండు పార్టీలు ఒక్కటే. ఆ రెండు కలిసి బీజేపీని బదనాం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి.

**కేంద్రం తెలంగాణకు నిధులివ్వలేదనే ప్రశ్నకు బదులిస్తూ...**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఏమిచ్చిందో ముందు సమాధానం చెప్పమనండి. రైతులకు భరోసా నిధులివ్వడం లేదు. రుణమాఫీని పూర్తిగా అమలు చేయరైతిరి. ఉద్యోగులకు డీఏలియ్యలేదు. రిటైర్డ్ మెంట్ బెన్ పిట్స్, మెడికల్ బిల్స్ ఇవ్వడం లేదు. నిరుద్యోగులకు భ్రుతి ఇవ్వడం లేదు. వృద్దులకు రూ.4 వేల పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదు. మహిళలకు తులం బంగారం, నెలకు రూ.2500ల ఊసే లేదు. చేసిన పనులకు సంబందించి కాంట్రాక్టర్లకు బిల్స్ ఇవ్వడం లేదు. మాజీ సర్పంచులకు పెండింగ్ బిల్స్ ఊసే లేదు. కాలేజీలకు ఫీజు రీయంబర్స్ మెంట్ ఇవ్వడం లేదు... అసలు మీరు ప్రజలకు చేస్తోందేమిటి? పదేపదే కేంద్రంపై ఏడవడం తప్ప కాంగ్రెస్ సాధించిందేమిటి? స్మార్ట్ సిటీ నిధులను కేంద్రం మంజూరు చేస్తే రాష్ట్ర వాటా ఇవ్వడం లేదు. కేంద్రం వివిధ పథకాలకు నిధులిస్తే మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వడం లేదు... అయినా కేంద్రాన్ని బదనాం చేయడమంటే సూర్యుడిపై ఉమ్మేసినట్లే. గతంలో కేసీఆర్ కూడా ఇట్లనే బదనాం చేయాలనుకున్నరు. ఏమైంది? ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని దించేశారు. మళ్లీ కాంగ్రెస్ అదే పాట పాడుతోంది.

**జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడంపై అడిగిన ప్రశ్నకు బదులిస్తూ....**

6 గ్యారంటీలపై చర్చను దారి మళ్లించడానికి, పాలనపై దారి మళ్లించడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. కాంగ్రెస్ కు దమ్ముంటే 6 గ్యారంటీలపై అఖిలపక్షం నిర్వహించాలి. అసెంబ్లీలో ఆ హామీలపై చర్చించాలి. పంటలకు నీళ్లందక 10 లక్షల ఎకరాల పంట ఎండిపోతుంటే పట్టించుకోవడం లేదు. నీళ్లుండి కూడా సరైన ప్రణాళిక లేక రైతులు అల్లాడుతుంటే ప్రభుత్వం వద్ద ప్రణాళిక ఏమిటి? ఇది కూడా కేంద్రానిదే తప్పని బదనాం చేయాలనుకుంటుందా? ఈ విషయాలపై చర్చించకుండా కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలాడుతున్నయ్. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో తట్టుకోలేక దెబ్బతీయడానికి ఈ రెండు పార్టీలు కలిసి ఎత్తుగడలు వేస్తున్నాయి. బీఆర్ఎస్ ను ఎంత లేపినా పుంజుకోవడం లేదు. ఆ పార్టీ పరిస్థితి అటుఇటు కానోడి మాదిరిగా తయారైంది. ఇగ లాభం లేదనుకుని బీఆర్ఎస్ ను పెంచి పోషించి బీజేపీని దెబ్బతీయడానికి కాంగ్రెస్ కొత్త ఎత్తుగడ వేసింది. అందులో భాగంగానే అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యుడు జగదీష్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేసి కొత్త ఆయుధాన్ని ఇచ్చింది.

**డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారనే ప్రశ్నకు స్పందిస్తూ....**

జనం సమస్యలతో తల్లడిల్లుతున్నరు. ప్రభుత్వంపై కసితో ఉన్నారు. వాళ్లను డైవర్ట్ చేసేందుకు ఈ డ్రామాలాడుతున్నరు. అందులో భాగంగానే డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. అసలు డీలిమిటేషన్ పై నిర్ణయమే జరగనేలేదు. గైడ్ లైన్స్ రూపొందించనేలేదు. ఏదీ లేకుండా ఏదో జరిగిపోతుందని ఆరోపిస్తున్నాయి. ఎందుకంటే తమిళనాడులో స్టాలిన్ ప్రభుత్వంపట్ల తీవ్రమైన వ్యతిరేక వ్యక్తమవుతోంది. కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి దారుణంగా ఉంది. కేరళలో పరిస్థితి తెలుసు. అందుకే ఆయా పార్టీలన్నీ కలిసి బీజేపీని దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నాయి. ఆ పార్టీలకు ప్రజా సమస్యలపై చర్చించడానికి, ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై చర్చించడానికి దమ్ము లేదు. లేనిపోని సమస్యలను సృష్టించి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నాయి. ప్రజలు వీటిని హర్షించరనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

**హైదరాబాద్ లో మిస్ వరల్డ్ పోటీల నిర్వహణపై మీడియా ప్రశ్నకు స్పందిస్తూ.....**

హైదరాబాద్ సహా తెలంగాణ డ్రగ్స్ కు అడ్డాగా మారాయి. వీటిపై చర్యల్లేవు. కానీ మిస్ వరల్డ్, తబ్లిగీ జమాతే సంస్థల సమావేశాల పేరుతో వందల కోట్లు ఖర్చు పెడుతున్నారు. ఇవి చేస్తే హైదరాబాద్ బ్రాండ్ పెరుగుతుందా? డ్రగ్స్ తో పిల్లలు అల్లాడుతున్నారు. చిన్న పిల్లలతో డ్రగ్స్ దందా చేయిస్తుంటే ఏం చేస్తున్నారు. డ్రగ్స్ కేసుపై కనీసం విచారణ లేదు. ఫోన్ ట్యాపింగ్ లో కేసీఆర్ పాత్ర ఉందని తెలిసినా ఎందుకు అరెస్ట్ చేయలేదు. ఫోన్ ట్యాపింగ్ ప్రధాన నిందితుడు రేవంత్ రెడ్డి హయాంలోనే దర్జాగా విదేశాలకు వెళ్లిపోతే..ఎందుకు అడ్డుకోలేదు. కాంగ్రెస్ పారిపోయేలా చేస్తుంటే... మమ్ముల్ని పట్టుకుని రమ్మంటే ఎట్లా? మీకు దమ్ముంటే డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ కేసులను సీబీఐకి అప్పగించండి. లిక్కర్ కేసులో కేసీఆర్ బిడ్డను ఎట్లా అరెస్ట్ చేశామో లోకమంతా చూసింది. ఈ కేసుల్లో కూడా ఎవరి పాత్ర ఉంటే వాళ్లపై ఏ విధంగా చర్యలు తీసుకుంటామో మీరే చూస్తారు. అదేమీ చేయకుండా అన్ని కేసుల్లో కేసీఆర్ కుటుంబానికి ప్రమేయం ఉందని తెలిసినా కనీసం ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా కాంప్రమైజ్ పాలిటిక్స్ చేస్తున్నరు. నిరంతరం అబద్దాలతో ఒకవైపు కేంద్రాన్ని బదనాం చేస్తూ... ఇంకోవైపు హైదరాబాద్ సెంట్రల్ వర్శిటీ వద్దనున్న వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను అమ్ముతూ దోచుకోవాలని చూస్తున్నారు. ప్రజలంతా గమనిస్తున్నారు. తగిన గుణ పాఠం చెప్పే రోజులు త్వరలోనే రాబోతున్నయి.

# నా ఫొటోలు మార్ఫింగ్ చేశారు.. ఇక వదిలేది లేదంటూ మంత్రి మాస్ వార్నింగ్

**హైదరాబాద్:** సోషల్ మీడియాలో తన ఫొటోలు మార్ఫింగ్ చేసి మానసిక క్షోభకు గురి చేశారంటూ మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. అన్నాచెల్లెళ్ల అనుబంధాన్నీ కొంత మంది దుర్మార్గులు తప్పుగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. సోషల్ మీడియా వల్ల తాను కుమిలిపోయానని, దాన్ని కట్టడించడం చాలా అవసరమని అన్నారు. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తున్నారని, దాంతో తాను డీ మోరల్ అయినట్లు సీతక్క వెల్లడించారు. సోషల్ మీడియాను బీఆర్ఎస్ అబద్ధాల ప్రచారానికి వాడుతోందని, అది కుటుంబాలను బజారుకీడుస్తోందని మండిపడ్డారు. సోషల్ మీడియా దుష్ప్రచారం గురించి తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం తామందరికీ రిలీఫ్ అనిపించిందని మంత్రి సీతక్క తెలిపారు. మహిళలు రాజకీయాల్లో ఎదగడమే చాలా కష్టమని, అలాంటిది తాము ఈస్థాయికి వస్తే మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారంటూ ఆగ్రహించారు. సోషల్ మీడియాను సోషల్ సర్వీస్‌కు వాడుకున్న తానూ అందరిలాగానే ఇబ్బందులకు గురైనట్లు చెప్పుకొచ్చారు. కరోనా సమయంలో ఎంతో సర్వీస్ చేశానని, దానిపైనా సోషల్ మీడియాలో పెద్దఎత్తున విమర్శించారంటూ సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. బాడీ షేమింగ్, ఫొటోలు మార్ఫింగ్, అనని మాటలు అన్నట్లుగా చూపిస్తున్నారని మంత్రి సీతక్క ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారం చేపటిన నాటి నుంచి మాపై ఈ దాడులు మరీ ఎక్కువైపోయాయంటూ



ఆరోపించారు. అన్నాచెల్లెళ్లు చేతిలో చెయ్యి వేసుకున్నా మరోరకంగా చూపుతున్నారని మంత్రి మండిపడ్డారు. సోషల్ మీడియాను మంచికి వాడాలే తప్ప చెడుకు కాదంటూ హితవు పలికారు. అబద్ధాలపైనే బీఆర్ఎస్ నడుస్తోందని, ఏ రోజుకైనా నిజమే గెలుస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ద్వారా బురద చల్లుతున్నారని, కడుక్కోవడం తమ వంతు అవుతోందంటూ మంత్రి సీతక్క చెప్పారు.

**రేవంత్ రెడ్డి మాస్ వార్నింగ్..**

కాగా, సోషల్ మీడియా వేదికగా జర్నలిస్టుల ముసుగులో అసాంఘిక భాష వాడితే ఊరుకునేది లేదంటూ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. ఇలాంటి భాషా ప్రయోగాన్ని తెలంగాణలో ఎప్పుడూ చూడలేదంటూ ఆయన చెప్పుకొచ్చారు. నోటికి వచ్చింది మాట్లాడి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహించారు రేవంత్ రెడ్డి. జర్నలిస్టులకు సైతం విధివిధానాలు రూపొందిస్తామని, అవసరమైతే ప్రత్యేక చట్టాలు తయారు చేస్తామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ నేతలు ఆత్మగౌరవం చంపుకుని దిగజారుడు రాజకీయాలు చేయరంటూ ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఇలాంటి సంప్రదాయం ఎప్పుడూ లేదని, భవిష్యత్‌లో ఇలాగే తప్పుగా మాట్లాడితే ఎవరినీ వదిలిపెట్టేది లేదని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

## మా ముఖ్యమంత్రి స్పీచ్ అద్భుతం

-మొదటిపేజీ తరువాయి

పేరుతో అడ్డు అదుపు లేకుండా పోయింది. శ్రీశైలంలో చిన్న మాట దొర్లితే సోషల్ మీడియాలో ఉద్దేశపూర్వకంగా నన్ను ట్రోల్ చేశారు' అని కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు.

**తప్పులు, అప్పులు చేసి మీరే ముంచేశారు..**

ఈరోజు సీఎం రేవంత్ ప్రసంగంలో బీఆర్ఎస్ పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తప్పులు.. అప్పులు చేసి మీరు ముంచేశారని, ఆ శిక్ష ప్రజలు అనుభవించాలా? అని రేవంత్ బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి అన్నారు. "తెలంగాణలో ఎవరు చనిపోయినా ఆ మామా, అల్లుళ్లు డ్యాన్సులు చేస్తున్నారు. తెలంగాణలో ఎక్కడ ప్రమాదం జరిగినా వాళ్ల కళ్లలోనే మెరుపు కనిపిస్తోంది. పైశాచికత్వంలో వాళ్లు ఉగాండా అధ్యక్షుడితో పోటీ పడుతున్నారు' అని రేవంత్ విమర్శించారు. కేసీఆర్ రూ. 8. 19 లక్షల కోట్లు అప్పులు చేశారని, తాము వచ్చాక రూ. రూ. 1.53 లక్షల కోట్లు వడ్డీ చెల్లించామన్నారు సీఎం రేవంత్,. ప్రస్తుత తెలంగాణ అప్పు రూ. రూ. 7. 38 లక్షల కోట్లు అని చెప్పారు.

## మంత్రి ఉత్తమ్‌వి పచ్చి అబద్ధాలు

-మొదటిపేజీ తరువాయి

నీటి పంపకాలు చేశారని చెప్పారు. 299 టీఎంసీల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవని తెలిపారు. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ చావును సీఎం రేవంత్ రెడ్డి కోరుకున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీష్‌రావు చిట్‌చాట్ చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టిన కేసీఆర్ చావు కోరుకోవడం తప్పు.. అందుకే అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి స్పీచ్‌ను బహిష్కరించామని హరీష్‌రావు అన్నారు. తెలంగాణలో ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి..299 టీఎంసీల నీరు తాత్కాలికంగా కేటాయించారని హరీష్‌రావు గుర్తుచేశారు. ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెస్‌దేనని విమర్శించారు. ఢిల్లీకి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ వెళ్లారని.. నీటి కేటాయింపులపై చర్చించారని చెప్పారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా ఎందుకు ఒప్పుకుని వచ్చారని హరీష్‌రావు ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు కోసం పీజేఆర్ కొట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పదవుల కోసం పెదవులు మూసుకున్నారని ఆరోపణలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఒక్క రోజు కూడా వ్యతిరేకించలేదని.. 40 రోజులు అసెంబ్లీని స్థంభింపజేశామని గుర్తుచేశారు. తెలంగాణ కోసం తాము ఆ రోజు ఆరు మంత్రి పదవులు వదులుకున్నామని చెప్పారు. మంత్రి ఉత్తమ్ ఏపీ సీఎం చంద్రబాబు దగ్గరకు వెళ్లి భోజనం చేసి వచ్చారు.. కృష్ణ నీటిలో తెలంగాణకు అన్యాయం చేశారని హరీష్‌రావు మండిపడ్డారు. ఆ తర్వాత ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రీశైలం ఖాళీ చేసే లాగా ద్రోహం చేశారని హరీష్‌రావు విమర్శించారు. సెక్షన్ 3ను సాధించింది కేసీఆర్ అని గుర్తుచేశారు. 573 టీఎంసీల నీళ్లు సెక్షన్ 3 ద్వారా తెచ్చింది తామేనని చెప్పారు. ద్రోహ చరిత్ర ఉత్తమ్‌ది.. త్యాగ చరిత్ర బీఆర్ఎస్‌ది అని ఉద్ఘాటించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై స్టే తెచ్చింది బీఆర్ఎస్ అని తెలిపారు. నల్గొండలో పంటలు ఎండిపోవడానికి కాంగ్రెస్ కారణం.. కృష్ణ నీళ్లను సముద్రంలో కలిపారని ధ్వజమెత్తారు. కేసీఆర్ సీతారామ ప్రాజెక్టు కట్టడం వల్ల ఖమ్మం జిల్లాకు నీళ్లు ఇవ్వగలిగామని గుర్తుచేశారు. హుజూర్ నగర్‌ను ముంపునకు గురి చేసి ఆంధ్రాలో మూడో పంటకు నీళ్లు ఇచ్చారని ఆరోపించారు. పులిచింతల నిర్వాసితులకు వందల కోట్ల రూపాయలు ఇచ్చి కాపాడుకున్నామని హరీష్‌రావు పేర్కొన్నారు.

**కేసీఆర్ ఎప్పుడూ చెప్తుండేవారు.. మీపై గౌరవం ఉంది: హరీష్‌రావు**

**హైదరాబాద్ :** సభలో ఎప్పుడూ హుందాగా ప్రవర్తించాలని తమ పార్టీ అధినేత కేసీఆర్ చెబుతుండేవారని, ఆ మాటను తాము తూచా తప్పకుండా పాటిస్తున్నామని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు అంటున్నారు. శనివారం తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే.. తమ పార్టీ నేత జగదీష్‌రెడ్డిపై సస్పెన్షన్‌ను ఎ?త్తివేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కోరారాయన. "స్పీకర్ అంటే జగదీష్‌రెడ్డికి, మాకు ఎంతో గౌరవం ఉంది. సభలో హుందాగా ఉండాలని మా అధినేత చెబుతుండేవారు. మేం అలాగే ఉంటున్నాం. స్పీకర్ పట్ల ఆయన అమర్యాదగా ప్రవర్తించలేదు. జగదీష్‌రెడ్డికి మైక్ ఇచ్చి మాట్లాడేందుకు అవకాశం ఇచ్చి ఉంటే బాగుండేది. అయినా ఆయన స్పీకర్‌ను ఏకవచనంతో పిలవలేదు. కాబట్టి జగదీష్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటు ఎత్తేయాలి" అని హరీష్ రావు స్పీకర్‌ను కోరారు. అంతకు ముందు.. సభ ప్రారంభానికి ముందు స్పీకర్‌ను ఆయన ఛాంబర్‌లో బీఆర్ఎస్ శాసనసభా పక్షం కలిసింది. జగదీష్‌రెడ్డి సస్పెన్షన్ అక్రమం, అన్యాయన్న బీఆర్ఎస్ సభ్యులు.. సస్పెన్షన్‌పై ఫ్లోర్ లీడర్ల అభిప్రాయం కానీ, బీఆర్ఎస్ పార్టీ తరపున వివరణ కానీ, చివరకు సస్పెన్షన్‌కు గురైన సభ్యుడు జగదీశ్ రెడ్డి నుంచి వివరణ కూడా తీసుకోలేదని, ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. కాబట్టి.. నిర్ణయాన్ని పునఃపరిశీలించి సస్పెన్షన్ ఎత్తివేయాలని కోరారు.

## తెలంగాణ ప్రజలకు గమనిక.. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్



**హైదరాబాద్:** తెలంగాణలో మార్చిలోనే ఎండలు దంచికొడుతున్నాయి. మార్చి నెలలోనే సాధారణం కంటే ఎక్కువగా రికార్డు స్థాయిలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరోవైపు.. రానున్న రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ ?క్రమంలోనే పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. తెలంగాణ వ్యాప్తంగా మార్చి నెలలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయని హైదరాబాద్? వాతావరణ కేంద్రం తెలిపింది. సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని అధికారులు చెబుతున్నారు. రానున్న రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదయ్యే అవకాశం ఉందన్నారు. ఇదే సమయంలో మంచిర్యాల, ఆదిలాబాద్, కొమురంభీమ్, జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల్లో ఎండ తీవ్రతతో పాటు వడగాలుల ప్రభావం అధికంగా ఉంటుందని ఐఎండీ తెలిపింది. ఈ జిల్లాల్లో ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. అలాగే, శనివారం గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉన్నందున మరో 7 జిల్లాల్లోనూ శనివారం నుంచి ఎల్లో హెచ్చరికలు అమల్లోకి వస్తాయని పేర్కొంది. హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో 39 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. అయితే.. మార్చి 20 నుంచి 24 తేదీల్లో మాత్రం రాష్ట్రంలో అకాల వర్షాలు కురిస్తాయని వాతావరణశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. అవి కూడా బలమైన ఉరుములతో కూడిన అకాల వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ వాతావరణం ఎప్పటికప్పుడు మారుతుందని కూడా పేర్కొన్నారు. అయితే.. ప్రస్తుతానికి మాత్రం వేడికి బాధపడాల్సిందేనని.. మార్చి 20 తర్వాత మాత్రం రైతులు కాస్త జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.